
ఆంధ్ర
సచిత్ర వా
పత్రిక
17-10-69
40 పై
VENKATARAO

ఆ స్వచ్ఛమైన మనోహరమైన తెల్ల తనానికి





లయన్ బ్రాండ్

విక్టోరియా బ్లూ ఒ ఒ బి (OOB)

(ప్రశస్తమైన ముదురు నీలం)

అవును, కొంచం విక్టోరియా బ్లూ ఒఒబి మీ తెల్ల బట్టలకు అద్భుతమైన ప్రత్యేకత నిస్తుంది! వాటికి మిఱుమిట్లు కొలిపే తెల్ల తనాన్ని చేకూర్చుతుంది. మీ చొక్కాలకు, చీరెలకు, దుప్పట్లకు ఆటివచ్చే విధంగా అదనపు తెలుపునిచ్చే పద్ధతి!



VAPI:UP:6/69 TEL

తయారుచేయువారు: అల్ట్రామరైన్ అండ్ పిగ్మెంట్స్ లిమిటెడ్ అంబత్తూర్, మద్రాస్-53.
సోల్ సెల్లింగ్ ఏజంట్సు: కెంమ్ డైస్ ట్రేడింగ్ కంపెనీ, 318, లింగి చెట్టి స్ట్రీట్, మద్రాసు-1.

సోల్ సెల్లింగ్ ఏజెంటు: కెమ్‌డైస్ ట్రేడింగ్ కంపెని, 318, లింగిచెట్టి వీధి, జి. టి. మద్రాసు
డిస్ట్రిబ్యూటర్లు: మెసర్స్ ఎన్. రామన్‌లాల్ (బ్రదర్స్)., 416, మింట్ వీధి. మదరాసు—1.

వ్యాసాలు

శ్రీ అకుల రామేశ్వర్ (ఇథకా—న్యూయార్క్) గారు వ్రాసిన లేఖ చదివిన నాకు చాలా విచారం కలిగింది. స్త్రీలు భర్త పేరు తగిలించుకుంటున్నారని దుయ్యబట్టారు. న్యూయార్క్‌లో వుండి మన సంస్కృతి మరచిపోయారేమో, సీతారాములు, పార్వతీపరమేశ్వర్, ఉమామహేశ్వర్, రాధాకృష్ణ అనివాడేవారు అయితే అప్పుడు జంటలకే అలా వాడబడ్డాయి. దాని సూచన సీత రాముని భార్య అని తెలుపుటకే గదా, అలాగే ఇపుడు రోడ్ల విటపురుషుల నుండి రక్షించుకొనుటకే భర్త పేరు తగిలించుకొంటున్నారు.

శ్రీమతి లలితారంగారావు అని—ఉదాహరణకు తీసుకుందాం. లలిత వివాహిత అనగానే ఆగిపోదు. ఆమె ఎంత గొప్పవాని భార్యో తెలియాలి మొగోళ్లకు. (ఆడోళ్ళు వారు వాళ్ళు కబట్టి సినిమా ఆడోళ్ళు) ఇద్దరు రెండోళ్ళు అని అన్నారు. కాస్త మర్యాదగా రాస్తే బాగుండేదేమో? కథలు వారు వ్యక్తిమణులు కూడా గౌరవం చెందిన వ్యందర?

వల్లకోట సరోజిని (హైదరాబాద్)

ముఖచిత్రం

"చంద్రలోకాన్ని జయించి అంగారకుణ్ణి చేరుకుంటున్న కాలంలో ఇంక గాంధీగారి బాబాబాబాలు పట్టు వ్యాపారం అవివేకమని మీ అట్టమీద బొమ్మ ఒక్క మెడక బొమ్మ చూపిస్తున్నాయి. నలభై పైసంకి ముప్పై పైసలు గాంధి బొమ్మలతో విలపిస్తారనుకుని పాడలి చప్పేవా. రంప్స్.

ఉత్తరాలు

ఒక్క పేజీతో ఒదిలి పెట్టారు."

అరణి అప్పారావు (విశాఖపట్నం)

* * *

ముఖచిత్రం 'చంద్రుడిమీద మనిషి' చాల ఆకర్షణీయంగా వుంది.

కుంకర రామారావు, (యలమంచిలి)

ప్రత్యేక సంచిక

వినాయక చవితి ప్రత్యేక సంచికలో 'తెలంగాణా' పుత్తరాలు ప్రచురించక, ఆ సంచికని హాస్య సంచిక, అని ఎలా అన్నారో అనూహ్యము. 19.9.69 సంచికలో భువనగిరి మోహనరావుగారి పుత్తరం వారం రోజులు ఆలస్యంగా ప్రచురించినా, ప్రచురించిన మిమ్మల్ని మెచ్చుకుని తీరాలి.

జై తెలంగాణాంధ్ర!
జై సర్కారాంధ్ర!!
జై రాయలసీమాంధ్ర!

పాకనాటిబాబు (విశాఖ)

* * *

సంపాదక మహాశయా! యీ సంవత్సరము సంక్రాంతి పండుగ నుండి మద్రాసు గవర్నమెంటు 'మద్రాసు'ను 'తమిళనాడు'గా పేరు మార్చింది గదా! మరి మీరింకా మీ పత్రికలో 'మద్రాసు' నె ఎందుకు వాడుతున్నారు.

సిమ్మన అప్పారావు (జంషెడ్‌పూర్)

జ. ఊరుపేరు ఇంకా మార్చినట్లులేదు.

ఆంధ్రపత్రిక వారపత్రిక

స్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం : 17—10—'69
శ్రీ సౌమ్యనామ సం|| ఆశ్వయుజ మా. శుద్ధ సప్తమి
సంపుటము : 62 సంచిక : 6

స్థాపితము :
1908

ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

ఆంధ్రపత్రిక కార్యాలయము
4, తంబుచెట్టి వీధి, మద్రాసు-1

పోస్టుద్వారా

సంవత్సర చందా	26.00
6 మాసముల చందా	13.00
3 మాసముల చందా	6.50

విషయానుక్రమణిక

ముఖచిత్రం : 'నాటకాలరాయుడు'లో కాంచన.



చిత్రంలో ప్రధానమంత్రి శ్రీమతి గాంధీకి స్ఫటికలింగం ప్రసాదిస్తున్నవారు శ్రీ పిలికంత బాబాజీ. ఆదోని చిక్కతుంబళి గ్రామానికి చెందిన వీరికి 35 సంవత్సరాల వయస్సు. వీరి మహిమలని గుర్తించి సందర్శించుకున్న వారిలో కొందరు ప్రముఖులు శ్రీయుతులు జట్టి, పార్వతీశమ్, శ్రీ నగేష్, సర్వేపల్లి రాధాకృష్ణన్, జయచామరాజ వొడయార్ (మైసూరు మహారాజా)... వీరి పుట్టినరోజు ఆగస్టు 7.


కుర్చీ దిగండి
వద్దు కూర్చోండి
చవాన్‌కే సమస్యా!
కేరళ మార్క్సిస్టు మంత్రి మత్తాయ్ మంజూరన్ దౌర్జన్యం
ముస్లింలీగ్
జాతిపితని అనుసరించండి
ఇందిరా పథకాలు
మణిపూర్, అస్సామ్, అహ్మదాబాదుల లాటి సంఘటనలు
OOMMEN

'మహాత్ముడితో నా పరిచయం'

పెద్ద ఎత్తున 'వందన—వారం' ఒకటి ఇక్కడ మొదలయింది. ఫ్రాంటియర్ గాంధీ బాద్‌షాఖాన్ ఇక్కడికి వచ్చారు. భారత దేశంలోని కాంగ్రెసు నాయకుల ద్విముఖ విధానాలు ఎటువంటివో ఆయనకి అర్థం కావటానికి కొన్ని రోజులు పట్టవచ్చు. ఇక్కడ గాంధి జపం చేసేవారికి మహాత్ముడు అసలు జ్ఞాపకం ఉన్నాడా అనేది సందేహం.

ఈ విలేఖరికి 1915 నుంచి మహాత్ముడు తెలుసు. ఆయన అప్పుడే దక్షిణ ఆఫ్రికా నుంచి వచ్చాడు. మా కాలేజి ప్రిన్సిపాల్ కే. కే. ఎస్. కె. రుద్ర ఇంట్లోనే దిగేవాడు. నేనూ అక్కడే ఉండేవాడిని.

మహాత్ముడు వాడిన దూతీలో మా విలేఖరి మొదటివాడు! ఆయన ఉత్తరాలని తీసుకుని వెళ్లినవాడు ఈ వ్యక్తే. ఆయన అప్పటి కాలంలో కధియవార్ తలపాగ పెట్టుకునేవాడు . . .

మహదేవ్ దేశాయి ఆయన కార్యదర్శి అయినది చాలా తర్వాత. సుశీలా నయ్యర్‌గారు ఆయన శిష్యురాలు కావటం కూడా చాలా తర్వాతనే.

హిందూస్థాన్ టైమ్స్ ప్రెస్ అనే వార్తా సంస్థ అప్పుడప్పుడే స్థాపించబడింది. ఆ సంస్థ కోసం మహాత్మా గాంధి దండయాత్ర వార్తని పంపించిన విలేఖరి మా విలేఖరే.

బాద్‌షాఖాన్ నా అతిథి

పెషావర్ బాద్‌షాఖాన్ వచ్చినప్పుడు నా ఇంట్లో అతిథిగా ఉన్నారు.

ఇదంతా గొప్పలు చెప్పుకోవటానికి కాదు — మహాత్మాగాంధితో నా పరిచయం ఆయన పేరుతో వ్యాపారం చేసుకున్న వారందరి పరిచయాలకన్నా పాతది అని పాఠకులకి చెప్పటానికి.

బ్రిటిషు పద్ధతులు

ఈ సందర్భంలో బ్రిటిషువారు మన గాంధీ గారిని ఎలా గౌరవపరుస్తారో చెప్పటం అవసరం. విక్టోరియా రాణి పేరిట ఉన్న చిహ్నంగా పాత ఢిల్లీలో ఒక ఆసుపత్రి కట్టారు. అది అక్కడి మొదటి ఆసుపత్రి. నేటికీ సక్రమంగా పని చేస్తోంది.

అయితే భార్య వివాహం జరిగి 25 సంవత్సరాలు పూర్తి అయిన జ్ఞాపకార్థం ఆసుపత్రి నిర్మించారు. ఈ ఆసుపత్రిలో ఎందరు స్త్రీ పురుషులు స్వస్థత కోరుకున్నారో చెప్పలేము. నిర్మించినప్పటి నుంచి వృద్ధి పొందుతూ వచ్చింది.

హార్డింజ్ ప్రభువుకి తన భార్య అంటే చాలా ఇష్టం. ఆమె పేర ఢిల్లీలోని మొదటి మహిళా కళాశాల— లేడీ ఇర్విన్ కాలేజి— స్థాపించారు. అది క్రమంగా అభివృద్ధి చెందుతూ వచ్చింది. లేడీ ఇర్విన్ గృహశాస్త్రానికొక మహిళా కళాశాల స్థాపించారు. అందులో ఎందరో వేల యువతులు తర్ఫీదు పొందారు.

ఈ కళాశాలలన్నిటికీ డబ్బు ఇచ్చినది ప్రభుత్వం కాదు. ఇతర దాతలు.

గాంధీ-గుర్తు

కాని, నేడు జరుగుతున్నదేమిటి? ప్రభుత్వం వారు మాడుకోట్ల రూపాయల ప్రజల డబ్బుతో వారికి గాంధి అనే వ్యక్తి ఉన్నాడని గుర్తు చెయ్యటానికి ఏవేవో సంబరాలు జరుపుతున్నారు. ఈ దేశానికి స్వాతంత్ర్యం ఇప్పించి ప్రపంచంలో తల ఎత్తుకుని తిరిగేట్టుగా చేసిన వ్యక్తి పేరు గాంధి అని అందరికీ చెప్తున్నారు.

ఈ డబ్బంతా కర్చుపెట్టి భారత పౌరులు ఏవిధంగా బాగు పడ్తారు? ఈ ప్రశ్న గాంధి మత ప్రచారం మీద వ్యాపారం చేసేవారి మనస్సులో ఎప్పుడయినా ఉదయించిందా? ఈ మతం యొక్క ప్రధాన పూజారి శ్రీ శంకర్‌గారేమో కేటాయించిన మొత్తానికి చాలవన్నారని వినికిడి. మన దుబారా కర్చు పెట్టి అలా ఉంది.

దేశంలో పేదరికాన్ని గురించి ప్రధానమంత్రి గారు చెప్తూ ఉంటారు. దీనిని పోగొట్టడానికి ఎన్నో పథకాలు ఆలోచిస్తూ ఉంటారు. వాటిలో ఒకటి— మహాత్ముడు ప్రయాణం చేసిన పడవని రంగుల బండిలో ఊరేగించటం.

అక్టోబర్ 2 వ తేదిన సామూహిక ప్రతిజ్ఞ ఊరేగింపు ఒకటి జరుగుతుంది.

బాబూ-ప్రతిజ్ఞ

ఈ ప్రతిజ్ఞ తీసుకొన్న వారిలో బాబూ జగజీవన్‌రామ్‌గారు ఒకరయి ఉంటారేమో? వారు తమ ఆదాయం పన్నులు ఎగగొట్టటమే కాక అసలు వివరాలే ఇవ్వలేదుట. పదిమంది కేంద్ర మంత్రులు పేర్లు. ఇద్దరు తప్ప తక్కిన వారెవరూ తమ ఆస్తి వివరాలు దాఖలు చెయ్యనే లేదు. వీరంతా కూడా సామూహిక ప్రతిజ్ఞ తీసుకుంటారు.

చట్టం ప్రకారం ప్రతి కేంద్రమంత్రి ఉద్యోగంలో చేరినప్పుడు ప్రభుత్వ రహస్యాలని బయట పెట్టనని ప్రమాణం చెయ్యాలి. అయితే శ్రీ గిరి ఎన్నిక సమయంలో అంతరాత్మ బలం అధికం అయిపోయి ఇప్పుడు మంత్రివర్గ రహస్యాలు చంద్రికే పుస్తకాలలో బహిరంగంగా అమ్మబడుతున్నాయి. అంతరాత్మ పుణ్యమా అంటూ ఇకమీద అన్ని ప్రమాణాలనీ సునాయాసంగా వదులుకోవచ్చు.

రెండు స్తంభాలు

సిలోన్ రాజు కట్టించిన రెండు స్తంభాలమీద నిలచి ఉండేదంటారు. ఒక స్తంభం 'బలం' అయితే, రెండవ స్తంభం 'నిలకడ'ట. నేడు గాంధీ ప్రభుత్వానికి రెండు స్తంభాలున్నాయి. ఒకదాని పేరు "బాబూ జగజీవన్‌రామ్" రెండవదాని పేరు 'మియాన్ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్' బాబూ జగజీవన్‌రామ్ గారు కుటుంబ సమయంలో పైకి వచ్చారు. వారు షెడ్యూల్డ్ తరగతివారి బలాన్ని ఆధారం చేసుకుని పైకి వచ్చారు.

రిజర్వేషన్ పద్ధతిని ప్రవేశపెట్టినవారు బ్రిటిషువారు. ఈ విధంగా అర్హత లేని వారెందరో ఉద్యోగాలు సంపాదించుకున్నారు. బాబూ జగజీవన్‌రామ్ గారు ఈ పద్ధతిని ప్రమోషన్‌లకి కూడా వర్తింప చేశారు. షెడ్యూల్డ్ తరగతి వారి రిజర్వేషన్ మరొక పదేళ్లు ఉంటుందట. ఇక బాబూ జగజీవన్‌రామ్ గారు నేడు గాంధి పక్షం వహించినందుకు ఆమె బాబూ గారిని పైకి తేసుకువచ్చి పాట్లు పడుతున్నారు.

బిర్లా...

వ్యాపారం పెంచుకున్నందుకు బిర్లా సంస్థలని పరిశోధిస్తున్నారు.

...బాబూ

పన్నులు కట్టకపోవటం శ్రీ బాబూ జగజీవన్‌రామ్ గారి తప్పు కాదని ప్రభుత్వం వారి ప్రధాన మంత్రి అంటున్నారు.

ఈ సందర్భంలో యువతురుష్కులు ఏమంటున్నారు? మౌనం దాల్చారు!

మియ్యాన్

శ్రీ జగజీవన్‌రామ్‌గారి సంగతి ఇలా ఉంది. ఇక మియాన్ ఫక్రుద్దీన్‌గారి సంగతేమిటి? కొన్ని సంవత్సరాల క్రితం అస్సాంలో పాకిస్తాన్ వారు రహస్యంగా వచ్చి ఉంటున్నారన్న వార్తలు వదులుతూ ఉండేవి. అంతేకాదు, పాకిస్తానీలు కొందరు కాంగ్రెసులో చేరి ఉండాలని అంటుండేవారు. ఏవేవో వదంతులు కూడా వార్తలు వచ్చాయి. మియాన్ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ అస్సాంని వదిలిపెట్టినప్పటి నుంచీ ఈ వార్తలు ఆగిపోయాయి.

సీరు లాటిక వాదన బలపరిచే మహమ్మదీయులు. కొంతకాలం క్రితం మొరాకో వెళ్లి కొరాన్ పఠించారు. రబాత్ మహాసభలో భారత దేశానికి ఒక మహాసభ ఘనత లభించకపోవటం అందరికీ తెలిసిన విషయమే.

...మొరాకో

రబాత్ మహాసభ ముస్లిం దేశాల అధిపతుల కోసం ఏర్పడింది. భారతదేశం లౌకిక దేశం. ఇంకా చెప్పాలంటే హిందువులే అధికంగా ఉన్న దేశం. ప్రపంచంలో రెండవ అధిక హిందువుల జనాభా గల దేశం.

తామొక ముస్లిం అజాద్ కావాలని మియాన్

ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ ఆశ. మౌలానా ఆజాద్ వలె మియాన్ సాహెబ్ గారికి భారతదేశం మహమ్మదీయులలో పెద్ద పలుకుబడి లేదు. భారతదేశంలో మహమ్మదీయుల స్థావరాలు అస్సామ్, పశ్చిమ బెంగాల్, బీహార్, ఉత్తరప్రదేశం, మలబార్‌లలో ఉన్నాయి. అదీకాక మియాన్ సాహెబ్ గారు సున్నీ తెగకి చెందినవారు, భారతదేశంలో షియాలు వీరి నంతగా గౌరవించరు. కేరళలో వారికి ముస్లిమ్ లీగ్ ఉంది. వారికి ఢిల్లీలో వారి పోషణ అనవసరం. మియాన్‌గారి అనుచరులంతా అస్సామ్‌వారనే తోస్తుంది. అయితే ఆయన మాత్రం తన ప్రయత్నం వదులుకోకుండా 'వక్ఫ్' సంస్థల ద్వారా మహమ్మదీయులలో అధిక బలవంతుడు కావాలని చూస్తున్నారు. ప్రస్తుతం వీటికి ఆయనే అధ్యక్షులు.

ఆహ్వానం, అవమానం

రబత్ సమావేశంలో భారతదేశానికి స్థానం లేకుండా పోతోందని అలజడి చేసినది మియ్యాన్ సాహెబ్‌గారేనని అందరికీ తెలుసు. చివరికెలాగో ఒక ఆహ్వానం సంపాదించుకుని తన పరివారంతో రబాత్ వెళ్ళారు ఆయన.

భారతదేశానికి జరిగిన అవమానం ఎటువంటిదో అందులో వారి పాత్ర ఎటువంటిదో అందరికీ తెలుసు. ఈ నాటకంలో మేడమ్‌గాంధి, దినేష్‌సింగ్‌ల పాత్రలు ఎటువంటివి అనే ప్రశ్నకి సమాధానం మాత్రం చాలా మందికి తెలీదు.

బాబూ జగజీవన్‌రామ్ గారిని వెనకవేసుకు వచ్చినట్లు మేడమ్‌గాంధి మియ్యాన్ ఫక్రుద్దీన్‌సాహెబ్ గారిని వెనకవేసుకు రాలేదు. (అసలు రబాత్ వెళ్ళవలసిన మియ్యాన్ సాహెబ్‌గారు లండన్, పారిస్ మీదుగా ఎందుకు వెళ్ళి వచ్చినట్లు?)

* * *

మహారాజా కరణ్ సింగ్‌గారు ఇటీవలే ప్రపంచ యాత్ర ఒకదానిని ముగించుకుని క్యాంప్ ఆఫీసుగా వాడుకుంటున్న రాజధానికి వచ్చేశారు. ఈ ఏడు 2 లక్షలమంది విదేశీ విలాసయాత్రికులు భారతదేశానికి వచ్చి రు 30 కోట్లు ఖర్చుచేస్తారనే ఆశని ఆయన వెలిబుచ్చారు.

వారు ఆస్ట్రేలియా నుంచి తిరిగి వచ్చారు కనుక ఆ దేశంలో నుంచివచ్చే వారి సంఖ్య బాగా పెరగవచ్చునన్నారు. యూరప్ దిక్కుగా వెళ్ళిన 2 లక్షలమందిలో 8000 మంది మాత్రమే భారతదేశంలో ఆగివెళ్ళారుట. ఇంకా అధిక సంఖ్యకలవారు ఇక్కడికి వచ్చివెళితే మన ఆదాయం ఇంకా పెరుగుతుంది అన్నారు. ఫిజీనుంచి కూడా ఎందరో రావచ్చునన్నారు.

పాలమ్ విమానాశ్రయానికి రు 77 లక్షలూ, మదరాసు విమానాశ్రయానికి రు 12 లక్షలూ మంజూరు అయ్యాయన్నారు మంత్రిగారు. కలకత్తాలో విమానాశ్రయాన్ని పూర్తిగా మార్చేస్తారుట. ఇది జనవరికి అవుతుందియ.

విలాస యాత్రలు

మేడమ్‌గాంధి గారి మంత్రివర్గంలో చేరినప్పటి నుంచి డా. కరణ్ సింగ్ భారతదేశం ఖర్చుమీద బాగా యాత్రలు చేసుకు వచ్చారు. ఒకసారి వెళ్ళి వచ్చినంత మాత్రాన ఇంత విలాసయాత్రాదాయం వస్తుందని అన్నవారు ఇన్ని 'టూరిస్టు' ఆఫీసులని ఎందుకు ఉంచుతున్నారు? అవన్నీ దండగే కదా?

అసలు టూరిసమ్ లేక విలాస యాత్రాభివృద్ధిని గురించి వీరికి ఇంత ఎలా తెలుసు? కాశ్మీరు సదర్—ఇ—రియాసత్‌గా ఉన్నప్పుడా? భారతదేశ ప్రజలకి ఆయన చెప్పినదంతా మెత్తటి దూషణకాదా?


డా. సింగ్‌కి మునుపు జయసుఖలాల్ హాతీ ఫిజీ వెళ్ళి వచ్చారు. ఇదంతా శలకిందు అయిన విలాస యాత్రాభివృద్ధి అనవచ్చునా? డా. సింగ్ ఆఫ్రికా తప్ప తక్కిన ప్రపంచాన్నంతటినీ చూసినట్లున్నారు.

అశోకా హోటల్ కోటిరూపాయల సంస్థ. అక్కడ దిగేవారికి తగిన పరిచర్య లభించదు. మంచి ఆహారం సంగతి సరేసరి. న్యూఢిల్లీలోనే ఉన్న ఒబెరాయి ఇంటర్ కాంటినెంటల్ ప్రయివేటు రంగంలో ఉంది. యాత్రికులు అక్కడికే అధికంగా వెడుతున్నారు. అశోకా హోటల్లో గదులు ఎందుకు నిండటం లేదు? ఆహారం, పరిచర్య బాగా లేవు కనుక. ఈ సంగతి డా. సింగ్‌కీ, ఆయన సభాసదులకే తెలియదు. ఆయన ఎప్పుడూ ప్రపంచ యాత్రలో మునిగి ఉంటారు.

ముగ్గురు మూర్ఖులు

గాడిద కథలు

'మహేష్'



'సింహాన్ని మన జాతీయ జంతువుగా నిర్ణయించారు. అది చాలా బాగుంది. సింహం మన జాతియొక్క శౌర్యాన్ని తెలియజేస్తుంది' అన్నాడు చంద్రరావు.

'మనం అహింసావాదులం' అని గదా మననాయకులు రాత్రింబగళ్లు ఉద్ఘాటనలు చేస్తున్నారు సింహం క్రూరమృగం. అందు చేత అది మన అహింసావిధానానికి వ్యతిరేకం కదా?' అని ప్రశ్నించాడు చిదంబరం.

'జాతీయ జంతువు' అంటే జాతి అంతటికీ సంబంధించినది. అదీ కాకుండా సింహానికి మన ప్రభుత్వానికీ యేవిధమైన పోలికా లేదు. అందుచేత మన ప్రభుత్వపు విధానాలకు ప్రాతినిధ్యాన్ని వహించేటందుకు మరొక జంతువును ప్రభుత్వపు జంతువుగా గుర్తిస్తే బాగా ఉంటుంది' అన్నాడు చూడామణి.

'ఏ జంతువును ప్రభుత్వపు జంతువుగా గుర్తిస్తే బాగా ఉంటుందో నువ్వే చెప్పకూడదా?'

'గాడిదను ప్రభుత్వపు జంతువుగా గుర్తిస్తే బాగా ఉంటుంది' అన్నాడు చూడామణి.

'నువ్వు చెప్పింది సరిగ్గాలేదు. కష్టపడి పనిచేయడానికి గాడిద ప్రసిద్ధి. అందుచేతనే 'గాడిదలా పనిచేస్తున్నాడు. గాడిద బరువు మోస్తున్నాడు' అనే సామెతలు వచ్చాయి. గాడిదను ప్రభుత్వపు జంతువుగా గుర్తించడం అంటే మన ప్రభుత్వం కూడా గాడిదలాగ కష్టపడి పనిచేస్తుందనా నీ అభిప్రాయం?' అని తిరిగి ప్రశ్నించాడు చిదంబరం.

'నా అభిప్రాయం అది యెంతమాత్రం కాదు. కష్టపడి పనిచేసే గుణం గాడిదలోనే ఉంది. ఆ గుణంతో మన ప్రభుత్వానికి యేవిధమైన సంబంధం లేదు. కష్టపడి పనిచేసే గుణం లేకపోతే మాత్రం గాడిద పూర్తిగా మన ప్రభుత్వపు విధానాలకు ప్రాతినిధ్యాన్ని వహిస్తుందనడంలో నాకు యెంతమాత్రం సందేహం లేదు' అన్నాడు చూడామణి.

'కష్టపడి పనిచేసే గుణాన్ని మినహాయిస్తే గాడిద అవివేకానికి, అవమానాలను పొందడానికే గదా ప్రసిద్ధి. గాడిద అవివేకాన్ని గురించి గాడిద పొందిన అవమానాలను గురించి యెన్నో కథలు కూడా ఉన్నాయి. అటువంటప్పుడు గాడిద మన ప్రభుత్వపు విధానాలకు ప్రాతినిధ్యాన్ని వహిస్తుందని యెలాగ చెప్పగలవు?' అని ప్రశ్నించాడు చంద్రరావు.

'గాడిదను గురించి కథలు ఉన్నాయి' అని అంటున్నావు కదా! నువ్వు ఆ కథలను చెబితే ఆ కథల్లోని గాడిదకు మన ప్రభుత్వపు విధానాలకు యెంతటి దగ్గర పోలికలు

ఉన్నాయో నేను వివరించగలను' అని చూడామణి అనగా చంచ్రలావు చెప్పడం ప్రారంభించాడు:

'ఒక ఊళ్లో ఒక చాకలి ఉండేవాడు. అతనికి ఒక గాడిదా, ఒక కుక్కా ఉండేయి. గాడిద బట్టలను మోసేది. కుక్క చాకలి యింటిని కాపలాకాసేది. ఒకనాటి రాత్రి ఒక దొంగ చాకలి యింటిలో ప్రవేశించడానికి గోడ యెక్కాడు. కుక్కా గాడిదా కూడా దొంగను చూశాయి. కాని కుక్క మొరగలేదు. దొంగ గోడదిగిన తరువాత కరవవచ్చునని కుక్క అనుకొంది.

కుక్క ఉద్దేశాన్ని గాడిద గ్రహించలేకపోయింది. అప్పుడు గాడిద కుక్కతో యిలాగ అంది. 'దొంగ మన యజమాని యింట్లో ప్రవేశిస్తున్నాడు. అందుచేత నువ్వుయిప్పుడు మొరిగినట్లయితే మన యజమాని మేల్కొని దొంగను పట్టుకొంటాడు. కాబట్టి నువ్వు యిప్పుడు మొరగాలి.'

'దొంగలమగురించి యజమానిని హెచ్చరించవలసిన బాధ్యత నాదే కాని నీకు యెంతమాత్రం సంబంధం లేదు. నా పనిని యెలాగచేయాలో నాకు తెల్సును. ఇందులో నీ సలహా యేమీ నాకు అక్కరలేదు' అని కుక్క జవాబు యిచ్చింది.

'కుక్క తన విధి నిర్వహణలో శ్రద్ధ చూపించడంలేదు' అని గాడిద తనలో అనుకొని, యజమానిని మేల్కొల్పడానికి ఓండ్రపెట్టింది.

ఆ ఓండ్రింపువిని చాకలి లేచాడు. అంతట్లోనే దొంగ పారిపోయాడు. 'తనకు గాడిద అనవసరంగా నిద్రాభంగం కలిగించింది' అని అనుకొని చాకలి దుడ్డుకర్రలో గాడిదను చావగొట్టాడు.

ఈ కథలో గాడిద తనకు అనవసరమైన పనిలో జోక్యం చేసికొని అవమానాన్ని పొందింది. ఈ గాడిదకు మన ప్రభుత్వపు విధానాలకు పోలిక యెక్కడ ఉంది?' చంచ్రలావు ప్రశ్నించగా చూడామణి చెప్పడం ప్రారంభించాడు.

'రాబట్‌లో జరిగిన ముస్లింరాజ్యాల సమావేశం విషయంలో మన ప్రభుత్వం యెలాగ ప్రవర్తించిందో ఆలోచించు. జెరూసలెంలోని అల్‌ఆక్సా మసీదును తగలబెట్టడానికి యెవరో ప్రయత్నించేశారు. దాని వలన ఆ మసీదుకు కొంత నష్టం జరిగింది! ఈ విషయాన్ని చర్చించడానికి కొన్ని ముస్లింరాజ్యాలు రాబట్‌లో సమావేశం కావడానికి నిశ్చయించుకొన్నాయి. భారతదేశం ముస్లింరాజ్యం కాదు కాబట్టి ఆ సమావేశ నిర్వాహకులు భారతదేశాన్ని ఆహ్వానించలేదు.

'భారతదేశం సెక్యులర్‌రాజ్యం అని మా ప్రభుత్వపు పెద్దలే సమయం, సందర్భంలేకుండా ప్రకటనలు చేస్తున్నారు. సెక్యులర్‌రాజ్యం అంటే మతంతో ప్రభుత్వానికి యేమీ సంబంధం ఉండకూడదు. అందుచేత ముస్లింరాజ్యాల సమావేశంతో భారతదేశానికి యేవిధమైన సంబంధమూ లేదు. కాబట్టి భారతదేశం ఆ సమావేశానికి వెళ్లవలసిన అవసరం యెంత మాత్రమూలేదు.

'అయినా భారతప్రభుత్వం ముస్లింరాజ్యాల సమావేశానికి వెళ్లడానికి చాలా తాపత్రయపడి ప్రయత్నాలు చేసింది. ఎలాగైతేనేం ఆహ్వానం వచ్చింది. తీరా భారతదేశప్రభుత్వపు ప్రతినిధివర్గం రబాత్‌లో జరుగుతున్న ముస్లింరాజ్యాల సమావేశానికి వెళ్లింది. కాని పాకిస్తాన్ ప్రతినిధివర్గం పట్టుదలమీద ఆసమావేశం భారతదేశాన్ని బహిష్కరించింది. ఇది భారతదేశానికి అవమానంకాదా?

ఇప్పుడు నువ్వే ఆలోచించు. నువ్వు చెప్పిన కథలో గాడిద తనకు అనవసరమైన పనిలో జోక్యంచేసికొని చావు దెబ్బలు తిన్నది. ఇక్కడ భారతప్రభుత్వం తనకు అనవసరమైన ముస్లింరాజ్యాల సమావేశానికివెళ్లి, అవమానాన్ని పొందింది. అయినప్పుడు నువ్వు చెప్పిన కథలో గాడిద భారతప్రభుత్వపు విధానాలకు సరిగ్గా ప్రాతినిధ్యం వహించడంలేదా?' అని చూడామణి చంచ్రలావుకు సమాధానం యిచ్చి తిరిగి చెప్పడం ప్రారంభించాడు.

'1969వ సంవత్సరం జూన్‌నెలలో మన విదేశాంగశాఖ కార్యదర్శి టి. యన్. కౌల్ హానోయ్ వెళ్లబోయారు. అప్పుడు ఉత్తరవియత్నాం ప్రభుత్వం కౌల్‌ను కొన్నాళ్లపాటు తన రాకను వాయిదావేసికొమ్మనికోరింది. కౌల్‌ను రావద్దని కోరడానికిగల కారణాన్నికూడా ఉత్తరవియత్నాం ప్రభుత్వం ప్రకటించలేదు. ఇది మన ప్రభుత్వానికి అవమానంకాదా?

'అయినా ఉత్తరవియత్నాం ప్రభుత్వం కౌల్ రాకను వాయిదా వేసికొమ్మంది కాని అసలు రావద్దు అని అనలేదుకదా!' అందుచేత ఉత్తరవియత్నాం ప్రభుత్వపు చర్య మనదేశానికి అవమానంకాదని మన విదేశాంగశాఖ ఉత్తరవియత్నాం ప్రభుత్వపు చర్యను సమర్థించింది. ఒకదేశంతో మరొకదేశం వ్యవహరించేటప్పుడు మర్యాదతో కూడిన భాషను వాడుతుంటారు. ప్రయాణాన్ని వాయిదావేసికొమ్మంటే ప్రస్తుతం రావద్దనేకదా దానికి అర్థం. నిజంగా కౌల్ రాకను వాయిదావేసికొనమని మాత్రమే ఉత్తరవియత్నాం ప్రభుత్వపు కోరిక అయినట్లయితే, సదరు కోరికకు తగిన కారణాన్ని చెప్పాలిగదా! ఏకారణమూ చెప్పకుండా ప్రస్తుతం రావద్దని చెప్పడం, అసలు రానేవద్దని చెప్పడంకాదా? ఇది మన ప్రభుత్వానికి అవమానంకాదా?

ఇటువంటి విషయాల్లోనే కాళిదాసు 'అభ్యర్థనా భంగ భయాద్ధి ప్రాజ్ఞో మాధ్యస్థ్య మిష్టే ఒప్యవలంబతే ర్థే' అని చెప్పాడు. తనకు యిష్టమైన విషయాల్లో కూడా ప్రాజ్ఞుడు అనగా వివేకవంతుడు తనకోరిక నెరవేరక పోవచ్చుననే భయంలో తటస్థంగానే ఉంటాడు కాని తనకోరికను వెలిబుచ్చడు. ఉదాహరణకు రామయ్య అనే వివేకవంతుడు ఉన్నాడు. అతనికి భీమయ్యవద్ద ఉన్న వస్తువు కావాలి. రామయ్య భీమయ్యకు తనకోరికను తెలుపుతాడనుకొందాం. భీమయ్య రామయ్య కోరికను మన్నించితే ఫరవాలేదు కాని రామయ్య కోరికను భీమయ్య తిరస్కరించినట్లయితే అది రామయ్యకు అవమానం కాగలదు కాబట్టి భీమయ్యవద్దనున్న వస్తువు విషయంలో రామయ్య తటస్థంగానే ఉంటాడు కాని తనకోరికను వెలిబుచ్చడు. ఇది వివేకవంతుల లక్షణం.

'అయితే నువ్వు యిక్కడ ఒక ప్రశ్న వేయవచ్చు. కాళిదాసు చెప్పినమాట అభిమానవంతులకు వర్తిస్తుంది కాని ప్రస్తుతం మన ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తున్న ఆత్మాభిమాన హీనులకు కాళిదాసు మాట వర్తిస్తుందా? అని నువ్వు ప్రశ్నించవచ్చును'

'మన ప్రభుత్వానికి నిజంగా ఆత్మాభి

(63వ పేజీ చూడండి)

సమయానికి వెళ్లిన పోలీసులు

మిర్జాపూర్‌పూర్‌కి చెందిన నాగ్లా ముబారక్ పూర్ అనే గ్రామంలో చెరకు పంట యూనియన్‌కు ఎన్నికలు జరుగుతుండగా, హర్షిజాత్ అనే ఒక హరిజనుడు అత్తార్‌సింగ్ అనే అతనికి పోటీగా నిలబడ్డాడట. మాతో నీకు పోటీ ఏమిటి? మాతో నిలబడడం ఏమిటి? తొలగు, తప్పుకో, అని ఎంత చెప్పినా, భయపెట్టినా హర్షిజాత్ వినకపోవడంతో 19 వ తేదీన సింగ్ పక్షంవారు తుపాకులతోనూ, బరిశలతోనూ హరిజనులను ఎదుర్కొన్నారట. నాటు పిస్తోళ్ళతో కాల్చారట. ఇద్దరు హరిజనులు అక్కడికక్కడే చనిపోవడం మరో ముగ్గురు ఆసుపత్రిలో చనిపోవడమే గాక, ఇంకో ముగ్గురు మృత్యుముఖంలో వున్నారట. హర్షిజాత్ భార్య కంట్లో పిస్తోలు గుండు దూసుకుపోవడం వల్ల ఆమె కన్ను పోయిందట. అతని కోడలుకు ఒక చెయ్యి తెగిపోయిందట. 'మేమా ప్రదేశానికి వెళ్లేసరికి సింగు తరపు వారు హర్షిజాత్ దాక్కున్న యింటిని నిర్మూలిస్తున్నారు. సమయానికి వెళ్లి మేమతన్ని కాపాడాం.' అన్నారు పోలీసులు.

* * *

జాల్పైగురి జిల్లాకు చెందిన చామూర్చిటీ ఎస్టేట్ అసిస్టెంటు మేనేజరును పనివారు కొట్టి చంపేశారట. మార్క్సిస్టు యూనియన్‌కి చెందిన పనివారు కొందరు మేనేజరు బంగళా ముందు రాద్ధాంతం చేస్తుంటే యస్. యస్. పి. యూనియన్ పనివారు వారిని నివారించబోయారట. దాంతో కర్రా కంపల మీదుగా తుపాకులు, కొడవళ్ళ వరకూ వెళ్ళిందట రభస. తత్ఫలితంగా ఒకవ్యక్తి చనిపోవడం పదముగ్గురు తీవ్రంగా గాయపడడం జరిగిందట. ఈ వార్త విని కాథాల్ లేగురి టీ ఎస్టేటుకు చెందిన మార్క్సిస్టు పనివారు గుంపులు గుంపులుగ వచ్చి తమ యూనియన్ పనివారిని సమర్థిస్తూ మేనేజరు బంగళా ధ్వంసం చేసి, బంగళా లోపల దొరికిన అసిస్టెంటు మేనేజరును కొట్టి చంపేశారట. మేనేజరు మరి కొంత మంది వుద్యోగులు ప్రాణాలు చేతో పుచ్చుకుని అంతకు క్రితమే పారిపోయారట.

* * *

ఫ్రాన్సుకు చెందిన లీహార్విలో 23 ఏళ్ళ జీన్‌మారీ అనే యువకుడు ఒక కుక్కను వో తుపాకిను కార వెనుకసీటులో పెట్టుకుని వేటకు బయలుదేరి, గమ్యస్థానం చేరక, కారాపి, దిగి, వెనుక తలుపు తెరచి, కమాన్ మై డియర్.... అనేలోగా అతని కుక్క ఎగిరి తుపాకి ట్రిగర్‌మీద కాలువేసిందట. దాంతో ఆ తుపాకి డామ్మని పేలి ఆ యువకునికి తగలడం వల్ల అతనక్కడికక్కడే చనిపోయాడట. కనుకనోయితా మానవుడా ఇకనుంచి కుక్కను విశ్వాసంతో పోల్చకుమీ!

* * *

ఒక వారం విపరీతం!



పొట్టోడు

రోగిగా మారిన యంత్రం

మెల్‌బోర్న్‌లో రాయల్ మెల్‌బోర్న్ ఆసుపత్రికి చెందిన ఒక కిడ్నీ మిషనుకు కామెర్లకు సంబంధించిన ఒక జబ్బు పట్టుకుందట. ఈ వ్యాధి ఆ మిషనుకు ఒక రోగి ద్వారా అంటిందట. ఇప్పుడీ మిషను తన కంటిన యీ రోగాన్ని తన వద్దకు ట్రీట్‌మెంట్ (చికిత్స)కు వచ్చిన రోగులకు టకటకా అంటిస్తోందట. వైద్యులంతా చేరి మొట్టమొదటే మిషనురోగాన్ని కుదర్చడానికి విశ్వ ప్రయత్నం చేశారట. ఆ మిషను మీద 'గామారేసే' ఛడామడా కురిపించారట. కానీ ఏమీ ప్రయోజనం కనబడలేదట. వున్న రోగులు చాలక, రోగిగా మారిన యీ మిషను ఆ డాక్టర్లకు ఒక సమస్య అయి కూర్చుంది.

ఆవేశం

ఆగస్టు 15వ తేదిన (స్వాతంత్ర్యదినం) హరవిందర్‌సింగ్ అనే ఒక స్కూటరు డ్రయివరు ముల్క్‌రాజా అనే ఒక టెంపో (బడుగ మోటారు బళ్ళు అనుకోవచ్చు) డ్రయివరుతో పోట్లాడి, ఆవేశంతో అతన్ని తిన్నాడట. తిన్నలు తిన్న ముల్క్‌రాజా తన హితుల సహాయంతో హరవిందర్‌సింగుని లాటీతో ఎదుర్కొని వానబాగి, అంతతో ఆగక, కత్తితో పొడిచి చంపేశాడట. ఇది ఢిల్లీలో జరిగింది.

* * *

పేపర్ వెయిట్ విసుర్లు

బెంగుళూరు యూనివర్సిటీ సెనేట్ మీటింగులో వైస్ చాన్సలర్ డాక్టర్ గోకక్ మీదికి ఆవేశపరులైన మోహన్‌రంగం అనే ఒక అడ్వొకేటు గాజు పేపరువెయిట్ విసిరాడట. వాదోపవాదాలలో మోహన్‌రంగం ఆవేశపరుడై చెవులతో వినలేని పరుషపదాలను వాడుతూ ఆయన మీదికి వురికాడట. వైస్ చాన్సలర్ ఇంకోటి టేబుల్‌వైపు వెళ్లేసరికి గాజు ఆయి మీదికి విసిరాడట. కొంచెంలో గురితప్పి. అది వెళ్ళి నేలమీదపడి, గెంతి పక్కకి వున్న ఒక విద్యార్థిని కాలుకు తగిలిందట. అంజప్ప అనే యమ్మెల్యే విసిరిన గాజు ఆయి కూడా గురితప్పి గోడకు తగిలిందట. అది ఆయనకు తగిలివుంటే!!

* * *

గిడ్డి అనిపిలవబడే బలరాం కృష్ణపూరి అనే ఆయన శవం సెప్టెంబరు రెండో తేదిన బుద్ధ జయంతి పార్కుపక్కనున్న ఓ గుట్టవద్ద కనుగొనబడిందట. పోలీసు కథనం ప్రకారం గిడ్డికు ఒక గూండాకు ఘర్షణ జరిగిందని, శ్రేయోభిలాషి ఒకతను రాజీ కుదర్చాలని జోషి రోడ్డులో వున్న గిడ్డియింటికి వెళ్ళి, అతన్ని సర్దార్ ఏరియా (ప్రదేశం)లో వున్న ఒక వర్క్‌షాప్‌లోకి తీసుకు వెళ్ళాడని, అక్కడ అనుకున్నట్టుగాక, ఘర్షణ పెరిగేటగడంవల్ల అవతలివారు గిడ్డిని హాకీబ్యాటులతోనూ, యితర ఆయుధాలతోనూ చితకతన్ని, చంపేసి, అతని శవాన్ని డి. యల్. డి. 7039 అనే కారులో వేసి, ఆ పార్కు ప్రాంతంలో పడేశారనీ తెలుస్తోంది. అతని దహన క్రియల్లో కొన్నివేలమంది పాల్గొన్నారట. గిడ్డి అత్యంత సన్నిహితులు వో పదిమంది ఆ స్మశానంలోనే, 'నిన్ను చంపినవారిని వారం తిరిగేలోగా చంపి తీరుతాం'అని శపథం చేశారట. గిడ్డిని చంపారు అని అనుమానించబడుతున్న వో నలుగురు వ్యక్తులు ఢిల్లీ వదలి పారిపోయారట. వీరిలో ఒకవ్యక్తి బరేలీ జైలులో తలదాచుకున్నాడట కానీ, ఎవరో ఒక వ్యక్తి నేరుగా బరేలి జైలులోకివచ్చి ఆ తలదాచుకున్న వ్యక్తిని కాల్చి, పరారై పోయాడట— వాటే వండర్!

* * *

ఒక కులానికి చెందిన (ఏ కులమో తెలీదు) వో విద్యార్థిని సెక్రటరీగా కాలేజీ అధికారవర్గం నియమించేసరికి మరియొక కులానికి చెందిన వారంతా చేరి యిది అన్యాయమన్నారట. అనడమే గాకుండా తుపాకులు తెచ్చి కాలేజి జువాలజి లాబరేటరీలో పేల్చారట, దాంతో ఆ డిపార్టుమెంటు హెడ్ ఇంస్పెక్షన్‌కు ప్రొఫెసర్ ఇ. రాజన్ అనే ఆయనకూ గాయాలయాయట. చాలామంది క్షతగాత్రులయ్యారట. కాలేజి ఆవరణ రణరణ రంగంగా మారిపోయిందట. ఆలోగా స్థానిక జిల్లా మేజిస్ట్రేటు పోలీసు బలగంతో వచ్చి పరిస్థితిని అదుపులోకి తెచ్చారట. ఈ కొట్లాటలో కాలేజీకి సమీపంలో వున్న బ్రహ్మయోనిహిల్ అనే చోట ఒక విద్యార్థి శవం రక్తపు మడుగులో దొరికిందట.

* * *

మాటలు నేర్పిన చింపాంజీ

యునైటెడ్ స్టేట్స్‌కి చెందిన ఇద్దరు శాస్త్రవేత్తలు ఒక చింపాంజీకి మాటలు నేర్పారట. డాక్టర్ ఎలన్ గార్డనర్ అనే ఆయన, ఆయన సతీమణి బియాట్రిస్ సుమారు ఏడాది వయస్సు కల ఒక ఆడ చింపాంజీని అడవిలో నుంచి తెచ్చారట. మొదట దానికి అన్ని సౌంజ్ఞలూ నేర్పారట. ప్రతిదీ సౌంజ్ఞతో తెలియజేయడం, అర్థం చేసుకోడం దానికి బాగా అలవాటయ్యాక చిన్నచిన్న మాటలు నేర్పనారంభించారట. 22 నెలల నిరంతర కృషి మూలంగా ఆ చింపాంజీ మార్చి 1968 నాటికి "కమ్, గో, సిట్" వంటి చిన్నచిన్న మాటలు నోరు మూసుకుని మాట్లాడడం నేర్చుకుందట. ఈ జంతువు మనిషి మాట్లాడినంత స్పష్టంగానూ మాట్లాడుతోందట. డిశంబరు నాటికి మరో 30 మాటలు వచ్చాయట. ఆ చింపాంజీకి తను ఒక జంతువునన్న విషయం తెలియకుండా పెంచుతున్నారట. తమతో షికారుకు తీసుకువెళ్ళడం, కారు డ్రయివింగ్ నేర్పడం, ఆటలు ఆడించడం వంటివి అతి శ్రమకోర్చి వారు చేశారట. ఇంకా యీ చింపాంజీ కేవలం మనిషిలా మాట్లాడే వరకూ వారు చేస్తారట. పేరు వాషో అని పెట్టారట. ప్రపంచ చరిత్రలో మనిషివలె ఒక జంతువు మాట్లాడడం యిదే మొట్టమొదటిసారి అని ఆ సంబంధమైన అధికారవర్గాలు తెలియజేశాయి. బాబోయ్ చింపాంజీలు కోతుల్లా మాట్లాడడం మొదలెడితే— మనిషిలో వున్న నైజాన్ని ముక్కున గుద్దినట్టు వెల్లడి చేయవూ!!





ఏడాకులకి కాలం

తన 13 సంవత్సరాల సాంసారిక జీవితంలోను తనను ఎప్పుడూ గృహిణి చేసే పనులు చేయనివ్వలేదని, వంట చేయటం, బజారు చేయడం, గదులు సావాను లు వంటివి శుభ్రం చేయడం వంటివి తనభర్త ఎప్పుడూ తనను చేయనివ్వలేదని, కనుక తనకు తన 58 ఏళ్ళ భర్త మిస్టర్ ఫ్రెడరిక్ బేకర్ నుంచి విడాకులు కావాలని లండన్‌లో 41 ఏళ్ళ మిస్సెస్ బేకర్ పట్టాన్ని కోరిందట. తన 13 జీవిత సంసారలోనూ ఒకేఒక్కసారి బజారు వెళ్ళి తెచ్చిన సరకులో తన భర్త పొరపాటు చూపించాడట. జడ్జి గారు ముక్కున వేలేసుకుని న్నోన్నో న్నో.... మిస్టర్ ఫ్రెడరిక్ ఆ పనులు చేయనివ్వనందువల్ల విడాకులు పొందే హక్కు లేదని అనలేము...... నన్ను క్షమించవలసిందమ్మా.... ఇకనుంచి నీకు యింటి పనులను నెమ్మదిగా నేర్పిన.... అని మిస్టర్ ఫ్రెడరిక్ పుత్రం కూడా రాశారు. కనుక యీ డయివోర్సు కోరడం ఏమీ బాగులేదు..... నోనో యువెస్" అన్నారట.

*　　　*　　　*

ఓసూరు తాలుకా మావత్తూరు అనే గ్రామంలో వ్యవసాయం చేసుకుంటున్న గురుదేవన్ అనే 30 ఏళ్ళ వ్యక్తికి, ఆ గ్రామాధికారికి మధ్య వచ్చిన పనేదో భగ్గుమనేదట. ఇది ఆ గ్రామాధికారి రావస్వామి నాయుడు సహించలేక, ఒకనాటి రాత్రి తన కొడుకును గురుదేవన్ యింటికి పంపించి, అతన్ని పిల్చుకురమ్మన్నాడట. గురుదేవన్ రాగానే రావ స్వామి నాయుడు, ఆయన కొడుకు, మరో యిద్దరు స్నేహితులు కలిసి అతన్ని కర్రలతో బాది చంపివేశారట.

*　　　*　　　*

విషాహారం

త్రివేణి అనే జిల్లాకు చెందిన సంగుడి గ్రామంలో జొన్న అన్నం వండుకు తిన్న ఒక కుటుంబం ఆరుగురు వ్యక్తులలో నలుగురు చనిపోయారట. ఇద్దరు ఆడపిల్లలు మృత్యుముఖంలో వున్నారట. తల్లీ తండ్రీ యిద్దరు పిల్లలూ అన్నం తిన్న కొన్ని ఘంటలకే చనిపోయారట. మిగిలిన యిద్దరు పిల్లలూ ఆసుపత్రిలో వున్నారు.


*　　　*　　　*

చిలికి చిలికి గాలివాన

ధర్మపురికి చెందిన మాలాతల్లి అనే గ్రామంలో వ్యవసాయం చేసుకుంటున్న సెట్టి అనే వ్యక్తికి డార్ అయిదుగురికి భూమి విషయంలో చిన్నతగాదా వచ్చి రానురానూ పెద్దదై పోయిందట. దాంతో గడ్డపారవంటి ఆయుధాలతో సెట్టిని కొట్టి చంపేశారట. చావు బ్రతుకులమధ్య ధర్మపురి ఆసుపత్రిలో చేరుస్తే సెట్టి అక్కడ చనిపోయాడట.


జేబు భక్తి

జయపూర్‌లో ఒక పుణ్యయాత్రాస్థలంలో (లేక ఉత్సవం) వచ్చిన భక్తులను పరిశీలించి చూస్తే అందులో 200 వందల మంది కేవలం యితరుల జేబులు కొట్టడం కోసం మాత్రమే భక్తి కలవారని తేలిందట. ఈ రెండు వందలమందిలో 70 మంది ఆడవారు



కూడా వున్నారట (వాళ్ళు లేనిదెందునా!) భక్తికి భక్తి వస్తుంది, ముక్తికి ముక్తీ వుంటుంది అని వీరు అక్కడికి చేరారుట—పాపం....


మానవుడిలా ఏదో చెప్పలేనటువంటి అసం తృప్తి ప్రపంచంలో ఎక్కడ చూసినా కన్పడు తుంది. సంతృప్తిగా ఊపిరి పీల్చే మహానుభావుడు కంటికి కన్పిస్తాడా అని కలలో కూడా అనుకోవడం సాధ్యపడటం లేదు. ధనవంతుడి సమస్యలు డబ్బు దాచుకోడానికి ప్రయత్నిస్తుంటే బీదవాడి మనస్సు డబ్బు రాబట్టడానికి ఆరాట పడుతుంది. ఇద్దరికీ ఒక విధమైన మానసిక సమస్యలే. వీటికి అంతూ పంతూ అనేది ఉండదు. అందరూ సుఖంగా ఉండి, కష్టాలు లేకుండా, పాపాలు చేయకుండా అబద్ధాలు ఆడకుండా ఉంటే ఆ భగవంతునికి మరేమీ పని లేకుండా పోయి డిస్ట్రిక్ట్ బోర్డ్ లిస్టులో చేరి మరేమి అఘాయిత్యాలు చేస్తాడో ఏమో కాబోలు! కొందరు ఇలా సతమతమవుతూ ఉంటేనే మంచిదనిపిస్తుంది. అలజడులు లేకపోతే అఘాయిత్యాలుండవు. కుళ్ళు లేకపోతే కుట్రలు ఉండవు. ఈ రెండూ ఉంటే ఆ రెండూ తప్పక, మనకు కన్పిస్తుంటాయి. ధనవంతుడు బీదవాణ్ణి దోచుకుంటాడు అని అంటారు చాలామంది. కానీ ధనవంతుణ్ణి ఆ ప్రశ్న వేస్తే 'బాగుంది నా దగ్గర దొంగిలించుకొని వస్తే ఊరుకుని తినమంటావా' అంటాడు అతను. దీనికి సమాధానం దొరకని పరిస్థితుల్లోనే పనులు పని చేయడం ఆపేస్తాయి. అయినా మానవుని మెదడు చాలా చాలా ప్రమాద కరమైన ఆలోచనలు చేస్తూనే ఉంది. ఇందులో ఆ [illegible] బాంబులు, హైడ్రోజన్ బాంబులు, ఇంకా ఇంకా కనిపెట్టబోయే మారణాయుధాలకన్నా ప్రమాదకరమైన ఆలోచనాయుధాలు తయారవు తుంటాయి. అందుకే కాబోలు మానవుని మెద డును ఖాళీగా ఉంచితే లాభం లేదని ఏదో వ్యాప కంలో ఉంచడానికి ఉద్యోగాలు, వ్యాపారాలు అని రకరకాలుగా పనులు కల్పించి మానవుడి మస్తి ష్కానికి కొంత మేత వేస్తారు. అందుకేనేమో



అనుభవం మీద ఐడిల్ మాన్స్ బ్రెయిన్ ఈజ్ డెవిల్స్ వర్క్‌షాపు అని ఇంగ్లీషులో అన్నారు.

ఈనాడు యువజనులు మహా తీవ్రంగా యుద్ధ ప్రకటనలు చేస్తున్నారు ప్రతిదేశంలోను. ఉద్యో గావకాశాలు సన్నగిల్లి పోతున్నాయి. దేశంలో పెచ్చు పెరిగిపోతున్న అలజడి, దౌర్జన్యకాండ, దారుణా లకు ఈ యువకులే కారకులా అనికూడ ఒకప్పుడు సందేహం రాక మానదు. తప్పటడుగులు వేసే పిల్లాడు ఇవీ అవీ లాగకుండా ఉంటాడా అని ఒక రంటారు. పండ్లు వచ్చిన కుర్రాడు ఏమైనా కొరకకుండా ఉండగలడా అనికూడా అంటారు. నిజమే. ఇది విశ్వమంతా వ్యాపించిన ఒక పెద్ద అంటువ్యాధి. దీనికి మందు లేదు. మందు లేకనే మాయమయ్యే రోగం ఇది. ఇది ఒక దశ అనవచ్చు

మామూలుగా క్రిమికీటకాల్లో లాగ. ఈ యువ జనులు కల్పించే ఈ అశాంతి అన్ని దేశాల్లోనూ ఉందనుకొందాము. కానీ మన భారతదేశంలో ఈ అశాంతి కేవలం యువజనులు ఉద్యోగావకాశాలు లేక కల్గిస్తున్నవా? లేక యువజనుల కన్నా అతీత మైన శక్తి ఏదైనా ఈ అశాంతికి కారణమా? అని రెండు ప్రశ్నలు. ఈ రెండు ప్రశ్నలకు ఒక ప్రయివేటు ఆడియన్స్‌లో సమాధానం ఇస్తూ ఒక ప్రఖ్యాత చారిత్రాత్మకుడు చెప్పిన సమా ధానం నూటికి నూరు పాళ్ళు న్యాయమని రూఢిగా తెలుస్తుంది. ఆ సమాధానం ఆయన చాల చమ త్కారంగా, చాలా చురుగ్గా ఉండేట్టు అనేశారు. అదేమంటే ఈ కాలంలో ప్రత్యేకంగా మనదేశంలో నేడు జరుగుతున్న అశాంతికి యువకులు, నిరు ద్యోగులు అని మనం దూషించాల్సిన పనిలేదు. వారు సృష్టించే అశాంతి కన్నా 'రాజకీయ నిరుద్యోగ సమస్య దేశానికి ఒక పెద్ద బెడద' అన్నారు. ఇది ముమ్మాటికీ నిజం అనిపిస్తుంది. ఎక్కడ చూపినా తెలంగాణా, విదర్భ, ఓల్డ్ మైసూర్, అస్సామ్ హిల్స్ ఇంకా ఇంకా మనకు ఎన్నో ప్రత్యక్ష ఉదా హరణలుగా ఉన్నాయి. మనం, మన నాయకులు దేశంలోని ఆర్థిక పరిస్థితి చక్కబెట్టే కన్నా, రాజకీయ పరిస్థితిని సర్దడానికే సతమతమవుతు పోతున్నారు. స్వాతంత్ర్యం వచ్చి రెండు దశాబ్దా లయ్యాయి. కానీ మన రాజకీయ పరిజ్ఞానం కొన్ని శతాబ్దాలు గడిచినట్టుంది. కేవలం ఈ యాంత్రిక యుగంలో మెదడుకు రెస్టు లేదని మన భారతీ యులు ఏదో ఆ అనబడే 'రెస్టు' మనమేదో ఆధ్యాత్మికంగా అనుభవిస్తున్నామని, విదేశీయులు బీటిల్స్ మున్నగు వారు మన దేశంలోని స్వాముల వార్ల చుట్టూ, యోగుల చుట్టూ తిరుగుతుంటే ఈ అశాంతికి తట్టుకోలేక ఆధ్యాత్మిక చింతనకు తావులేక, ఈ అలజడులు, అవాంతరాలు అయ:



పోయ్యాకనే ఈదేశానికి వద్దామని ఇటీవల ఒక ఉస్మానియాలోని ఆచార్యుడు మూటా ముల్లె సర్ది పెట్టాడట. పిలిపించే వరకు ఆగుతూ.

మా అమ్మ మంచినీళ్ళు అడిగితే ఇచ్చేదికాదు. మొన్న నేను కుండ దభీమని బద్దలు కొట్టేక అసలుకు నన్ను చూస్తేనే నీళ్ళు కావాలిరా నాయనా! అంటోంది మా అమ్మ అన్నాడట ఒక మిడి మిడి జ్ఞానం కల కుర్రాడు. అలాగే మనం ప్రతిదానికి రెండు బస్సులు తగులబెడ్తేనో, లేక నాల్గు రైళ్ళను బోల్తా కొట్టిస్తేనో కాని మనకేదీ రాదనే దృఢమైన విశ్వాసము ఈనాటి యువలోకంలో ప్రవేశించింది. ఇది ఒకందుకు కొన్ని న్యాయమైన కోర్కెలు తీర్చేదయినా ఎంత ప్రమాదకరమైనదో ఆలోచిస్తే గుండె జలదరిస్తుంది. నాన్నా! నాకవి కొని పెడ్తావా లేక అక్కడ పని చేస్తావాఅంటే ఏ తండ్రైనా ఉప్పుకారం తినేవాడైతే నాలుగు చావబాది ఇంకో సారి అలా అడక్కుండా చేస్తాడు. న్యాయమైన కోర్కెలనేవి కొన్ని ఉంటాయి. కాని 'నేను కోరవి తోనే తల కొట్టుకుంటాను' అంటే మనం చెప్పేదేమీ ఉండదు. ఈలాంటి పరిస్థితే ఇపుడు మన రాజధానీ నగరంలోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో కన్పడుతుంది. మాకు ప్రత్యేకత వచ్చే వరకు చదువక్కరలేదు. మేము విద్యాలయాలకు రాము. మరొకరిని వెళ్ళనీయము. అంటారు ఒక వర్గస్తులు సుమారు రెండు వందల సంఖ్యైరోజుల అనంతరం కళాశాలలు తెరిస్తే ఇప్పటికీ అడ్డంకులు కల్గిస్తున్న వారున్నారంటే వీరు చదువు కోసం కళాశాలలో చేరారో, లేక కొన్ని రాజకీయ పక్షాలు వారి స్వప్రయోజనాలకు వీరిని విద్యాలయాల్లో చేర్పించారో అర్థం కావడంలేదు. సెప్టెంబరు ఐదవ తారీఖు నాడు ఉస్మానియా విద్యాలయాలు



తెరువబడ్డాయి. ఆరోజు విద్యార్థుల రాక చాల పలుచగా ఉంది. అని అన్ని పత్రికలు ఆల్ ఇండియా న్యూస్‌తో సహా ప్రకటించాయి. 'నీరు పల్లమెరుగు నిజము దేవుడెరుగు' అన్నట్టుగానే నిజంగా కళాశాలలకు ఎంతమంది ఆత్రుతగా వచ్చి వెళ్ళారో కళాశాలల్లో తొమ్మిది గంటల నుంచి పదకొండు గంటల దాకా ఉన్నవారికి తెలుస్తుంది. అసలు కళాశాల రూములు తాళాలు కూడ తీయలేదని, కొందరు వాపోయారు. పిల్లలొచ్చి పిలిస్తే కవి, క్లాసుకు రాపుని కూర్చున్నారు ఉపాధ్యాయులు. ఈలాంటి పరిస్థితుల్లో ఎవరొచ్చి పిలుస్తారని వారి ఊహనో. కాలేజి లోపల, బయట నిక్కర్లు వేసుకొని మీసాలు మెలిత్రిప్పుతూ అపర సంస్కృతము మాట్లాడుతూ సైకిల్ చెయిన్లు చాకులు పుస్తకాల్లా ధరించిన పెద్దమనుషుల నుంచి ఆత్మ సంరక్షణార్థము చదువు దేవుడెరుగు, మాకు గృహ మెరుగు అని వెళ్ళిన వారిసంఖ్య ఎంత? కళాశాలలకు వచ్చిన విద్యార్థులకు ఎలాంటి సంరక్షణ ఇచ్చారు? ఉస్మానియా ఇంజినీరింగు కళాశాలలో ఒక విద్యార్థిపై అఘాయిత్యము చేసిన పెద్దమనుషు లెవరు? న్యాయసైన్సు కాలేజిలో వివాదాలు లేవదీసిన ప్రముఖు లెవ్వరు? వారికి మద్దతు ఇచ్చిన కళాశాల ప్రముఖు లెవ్వరు? నిజాం కళాశాల అధ్యాపకునిపై చేయి చేసుకున్న దుండగులు ఎవరు? భగవాన్ దాస్ కళాశాల విద్యార్థిని బలవంతంగా పట్టుకొని బుర్ర సగం గొరిగి చార్మినార్ చుట్టూ త్రిప్పిన దుండగులు, మెడికల్ కాలేజి అమ్మాయిల, అబ్బాయిల పుస్తకాలు, స్టెతస్కోపులు లాక్కు వెళ్ళిన ఆగడాలు: ఇవన్నీ ఆరాకీ తీస్తే బాగానే ఉంటుంది.

కళాశాలలకు రావడానికి మగపిల్లలే కంగారు పడిపోతుంటె ఇక అమ్మాయిల సంగతి వేరే చెప్పనక్కరలేదు. తెగించి చదువుకోసం ఆమాత్రం ధైర్యం లేకపోతే ఎలా అని వెళ్ళిన కొంతమంది అమ్మాయిలు జడలు కత్తిరించుకొనో. వోణీలు చింపుకొనో ఉస్సురుమని మాన ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఇల్లు చేరడం ఒక సమస్య అయింది. సుమారు ఆరడజను మంది అమ్మాయిల పొడవాటి జడలు నగరంలోని రెడ్డి కళాశాల, ఉమెన్స్ కళాశాల ప్రాంతాల్లో కత్తిరింపబడ్డాయనడంలో సందేహం లేకపోవచ్చు.

మనం 'రిసెర్చి' అనే పదాన్ని అపుడపుడూ వింటూనే ఉన్నాము. అది మనకు తెలుసుకూడా. కానీ ఈ మధ్య నగరంలో ఆంధ్ర రిసెర్చి స్క్వాడ్ ఒకటి బయలు దేరింది. కళాశాలకుపోయే ఆంధ్రయువతీ యువకులు ఎవరు అని పరిశోధించడమే వీరి పని. శుభ్రంగా తల దువ్వుకొని, నీటయిన బట్టలేసుకుని పోతున్న వాళ్ళుఆంధ్రులని



వారి దౌర్భాగ్యం. అప్పటికి అనుమానమొస్తే 'మీ గ్రామం ఎక్కడుంది?' అని అడగటం ఒకవేళ సమాధానం 'ఆంధ్ర' అని వస్తే 'ఏ ఆంధ్ర నూల్' (ఇది ఆంధ్రులకు.) అని వారికార్యక్రమం కొనసాగడం జరుగుతూ ఉంది. (ఒకసారి నాకె ఇటువంటి అనుభవం జరిగింది. కనుక ఈ మాట అంటున్నాను). అయినా ఆంధ్ర రాజధాని నగరంలో ఆంధ్రులు 'సెకండ్‌క్లాస్ సిటిజన్స్' అయిపోయారనడంలో అతిశయోక్తి కనిపించదు.

అన్ని దేశాల్లోనూ ఏదో ఒకవిధమైన విప్లవం జరుగుతూ ఉంది. ఆ విప్లవాలు సాంస్కృతికంగానో శాస్త్రీయంగానో, ఇతర దేశాల్లో ఉంటే, మన

రాజకీయ నిరుద్యోగ...

దేశంలో విప్లవాలు అపరిమితమైన నాటకీయ విప్లవాలు. ఈ నాటికలలో ఒకరిని ఒకరు దూషించుకొనే విప్లవం అగ్ర తాంబూలాన్ని అందుకుంది.

ఇది ఇలా ఉండగా న్యాయస్థానం, ప్రభుత్వం కూడా అరెస్టయిన తెలంగాణా నాయకులనబడే వారందరిని విడుదల చేసింది. పాపం! ఈ నాయకులు ఎనిమిది నెలలు నుంచి సతమతమయి విసిగి పోయిన ప్రజానీకాన్ని మళ్ళీ ఉసిగొల్పడానికి తీవ్రప్రయత్నాలు ఒకవైపు చేస్తూ



ఈ పెట్టెలో నోట్లని దొంగలించ ప్రయత్నిస్తే ఒక యంత్రంవల్ల నోట్లన్నీ రంగు అయిపోయి పెళ్లవుతాయి: ఇది ఒక బ్రిటిష్ యంత్రం. (బి. ఐ. ఎస్.)

ఆంధ్ర అసెంబ్లీని బెంగాల్ అసెంబ్లీ కన్నా హీనం చేస్తాను అన్నట్లుగానే చేస్తున్నారు. ఇప్పటికే ఆంధ్ర అసెంబ్లీలోని సభ్యులు సగం చెప్పుకోదగిన పిచ్చిగా ఉన్నారు. ఉస్మానియా కార్డు ఆలోచనా బలమో, ప్రభుత్వ పక్షాన సంకల్పమో కొంతమంది విద్యార్థులు మరణించిన తరువాత హాస్యమయిపోయి ఉద్యమానికి, దీనిపై అర్థం లేని [illegible] అసెంబ్లీ పత్రికలో ఒక న్యూసెన్సు మామూలుగా తయారవుతోంది. జై తెలంగాణా అనడంలో తప్పు లేదు. సామాన్యంగా మనం ఎవరైనా మిత్రుని కలుస్తే హలో అనడం రివాజు. కానీ ఇప్పుడు రాజధాని నగరంలో ఇద్దరు కలిస్తే జై తెలంగాణా అనుకుంటారు నమ్మలేనట్టుగా. మొన్న నేనొక షాపు నుంచి వస్తుంటే ఒక పిల్లవాడు జై తెలంగాణా ఒకసారి చెప్పండి బాబూ అని అంటూ ఉండటం వానికి గిరాకీ పెంచింది. అసెంబ్లీలో కూడా ఈ అరుపులు వినవస్తూనే ఉంటాయి. ఒక సభ్యుడు ఇదే కాదు అసెంబ్లీ గేటు దగ్గర వస్తూ అసెంబ్లీ సెషను కొన్ని కరక్టుగా గానీ గుండాయిజంతో కానీ జరిగితే బాగుంటుంది అంటున్నారు నిజమే. అన్నట్లు జై జై అని ఎలా అంటారో మరి. ఒక నాయకులు ఈ మధ్య కొత్తగా సోషలిస్టులుగా తయారవుతున్నారని నగరంలో వినికిడి, అయినా పత్రికలు గుంభనంగా పెరుగుతాయట. ఎప్పుడు ఏమి జరుగుతుందోనని, ఏమైనా ఒకనాటి అందమైన శృంగార నగరం నేడు శ్మశానమయం అయిపోయింది. జీవకళ ఉట్టిపడే నగరంలో చావు కళ కన్పిస్తోంది. హైదరాబాదులోని చిక్కడపల్లిలో శ్రీ వెంకటేశ్వరుని ఆలయం ఒకటుంది. ఈ గుడి సాయంత్రం ఉత్సవం మొదలు రెండు మూడు గంటల పాటు పూజలతో కళకళలాడేది. కానీ ఇప్పుడు ఎప్పుడు చూసినా వెలవెలబోతూ ఉంటుంది ఇదే కాదు నగరంలోని అన్ని ముఖ్య ప్రాంతాలు అంతే. అయినా నగరంలోను, ఇతర ప్రాంతాల్లోను ఉద్యమం అణగిపోతుంది దీనికి తార్కాణం నగరంలోని ఆంధ్రకాలనీలో దాడులను ఉపసంహరించడమే. ఇప్పుడు పోలీసు గస్తీ లేదు. మామూలుగా ప్రజలు తిరుగుతున్నారు

ముసురు వానలు ప్రారంభమయిన రాజధాని నగరం మసక మసగ్గా ఉంది. దీనికి తోడు మొన్నైన చెప్పిన నాయకులు అవునే అన్నారు. తెలంగాణా భూమిని దగ్ధం చేస్తానని దగ్ధం అయి బూడిద కూడా అయిపోయింది. ఇక చేయాల్సింది ఏమీలేదు. ఈ బూడిదను గంగలో కలపడం. గిరాకీ లేదనే రిక్షావాళ్ళ కడుపుమంట, పనిలేక కాళ్ళకు బలపాలు కట్టుకు తిరుగుతున్న బేదారి పనివాళ్ళ నిట్టూర్పులతో నగరంలోని గాలిలో ఆక్సిజన్ అయిపోయి కార్బన్ డయాక్సైడ్ నిండి పోయింది.

ఎదురు చూచి జీవించు!

జీవితమంటేనే ఎదురుచూచుట! పెద్ద పెద్ద ఘనకార్యాలు సాధించటానికి కాకపోవచ్చు మనము జీవించేది, జీవించాలనుకుండేది. చిన్న చిన్నవి 'ఆలోచిస్తే' 'ఇది నిజమా?' అనుకుండేవి చాల వున్నవి. మనము వాటికై ఎదురుచూస్తూ జీవిస్తుంటాము. కొత్తబట్టలు దర్జీవాడు కుట్టేదాకా జీవించి, వాటిని ధరించాలని వుంటుంది. సాయంత్రము వంట కమ్మగా వండుకుని తినాలని వుంటుంది రేపు మంచి సినిమా చూడాలని ఎల్లుండి వినోద యాత్రకు వెళ్లాలని అనుకుంటూ జీవిస్తాము. తెల్లవారేసరికి వార్తా పత్రిక చదవడానికి, రేడియో వినడానికి జీవిస్తాము. కొత్తగాకొన్న సైకిలో, స్కూటరో, కారో నాల్గు రోజులపాటు వాడుకోవాలని వుంటుంది. కొత్త ఫర్నిచర్, కొత్త ఇల్లు వినియోగించి, జీవితము గడపాలనుకుంటాము. ప్రొద్దున్నే బెడ్‌కాఫీ కమ్మగా త్రాగడానికి ఎదురు చూస్తుంటాము!

ఇంకా ఎన్నిటికో ఎదురుచూచి మనము జీవించాలనుకుంటాము. గేదె రెండు రోజుల్లో ఈనుతుంది. జున్నుతినాలి, తర్వాత దూడ పెరగాలి, పాలు, పెరుగు, నెయ్యి అమ్ముకోవాలి అని ఎదురు చూస్తాము. కావాలంటే ఎన్నైనా ఉదాహరణ లివ్వవచ్చును. ఎంతైనా వ్రాయవచ్చును, మనము జీవించడానికై ఎదురు చూసే వాటినిగూర్చి.

మొన్నపెట్టిన మాగాయ రేపటికి తినడానికి తయారుగా వుంటుంది, నిన్నటి ఆవకాయ, నేటి గోంగూర, ఇంకా ఎన్నెన్నిటికొఱకో ఎదురుచూస్తాము. ప్రతి రోజు తపాలా జవానుకొఱకై ఎంతోమంది ఎదురు చూస్తారు—ఉత్తరాలు, వార్తలు, విశేషాలు వస్తాయని రాకపోతే దీనంగా చూస్తారు. పోస్టుమాన్ కొలి చప్పుడైతే పరుగెత్తుకొస్తారు గడప దగ్గఱకు; ఇంట్లో అందరు పోటీపడతారు. ఉత్తరాల కొఱకు ఎదురుచూస్తూ అందులో ఏదో వున్నట్లు ఎదురుచూస్తారు.

ఈ దినదిన వాంఛలలో జీవిత మాధుర్యము ప్రక్కిక్కిరిసి వున్నది. ఘనకార్యాలు సాధించుటకు ఎదురుచూచేవారికి ఈ నిముష నిముషానికి జీవితముమీదవున్న రుచి అంతగా తెలియదు కాబట్టి దైనందిక జీవితములో చిన్నచిన్నకోర్కెలు ఫలింపుకై ఎదురుచూచుటను పెంపొందించుకొనువారు తమ జీవితాలను ఆనందమయము చేసికోగలరు. ఎదురు చూచి జీవించుటెంత మధురం! అసలు ఎదురు చూడకుండా జీవించడం సాధ్యమా?

—ఎల్. మాలకొండయ్య.

శ్రీ ఎ. ఎస్. రావు



భాభా అణుపరిశోధనా కేంద్రం (బొంబాయి)లో ఎలక్ట్రానిక్స్ విభాగం డైరెక్టర్ శ్రీ ఎ. ఎస్. రావుగారు మనదేశంలో ఎలక్ట్రానిక్స్‌లో అపారమైన కృషి చేశారు. వీరి కృషి ఫలితంగానే అణుశక్తి ఉత్పత్తికి కావలసిన ఎలక్ట్రానిక్ పరికరాల విషయంలో మన దేశం ఇప్పుడు చాలా మటుకు స్వయం సమృద్ధిని సాధించగలిగింది. వీరికి 1965లో ఇంజనీరింగ్‌లో శాంతి స్వరూప్ భట్నాగర్ బహుమతి, అంతకుముందే 'పద్మశ్రీ' బిరుదు లభించాయి.

రావుగారు 1914 లో పుట్టారు.. 1937 లో బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో ఫిజిక్స్‌లో ఎం. ఎస్.సి. డిగ్రీ తీసుకున్నారు. తర్వాత ఆ యూనివర్సిటీలోనే కొన్ని సంవత్సరాలపాటు పని చేసారు. 1947లో స్టాన్‌ఫర్డ్ యూనివర్శిటీ (అమెరికాలో) ఇంజనీరింగ్‌లో డిగ్రీ తీసుకున్నారు. తర్వాత బొంబాయిలో టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసర్చిలో కాస్మిక్ కిరణాలని గురించి ముఖ్యమైన పరిశోధనలు జరిపారు.

మనదేశంలో అణుశక్తి కార్యక్రమం ప్రారంభం అయినప్పటి నుంచీ దాంట్లో ముఖ్యపాత్ర వహించిన వారిలో రావుగారు ఒకరు. భాభా అణు పరిశోధనా కేంద్రంలో ఆరోగ్య భౌతికశాస్త్ర విభాగం, ఎలక్ట్రానిక్స్ విభాగం, అణు ప్రసరణల నుంచి రక్షణ కల్పించే విభాగం— ఇవన్నీ నెలకొల్పడానికీ, వాటి అభివృద్ధికీ రావుగారి ముందుచూపు, ఉత్సాహం కారణభూతాలయ్యాయి. ప్రస్తుతం ఆయా విభాగాల్లో వందలాది శాస్త్రజ్ఞులు, టెక్నీషియన్లు పని చేస్తున్నారు, హైదరాబాదులో ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అనే సంస్థను నెలకొల్పడానికి కూడా రావుగారే బాధ్యులు. వీరి దర్శకత్వంలో జరిగిన పరిశోధనల ఫలితంగా లభించిన పరిజ్ఞానంలో ఈ సంస్థ నెలకొల్పడం సాధ్యమయింది. ట్రాంబేలో 'అప్సర' 'జెర్లినా' అనే రెండు రియాక్టర్లకి కావలసిన కంట్రోలు వ్యవస్థని రావుగారే రూపొందించారు. వైద్యం, పరిశ్రమలు, వ్యవసాయం మొదలైన రంగాల్లో అణుశక్తిని ఉపయోగించడం, ఆ పనులు చేసే వారికి రక్షణ కల్పించడం వంటి విషయాల్ని గురించి రావుగారు అనేకమందికి శిక్షణ ఇచ్చారు.

అణుశక్తి శాంతియుత ప్రయోజనాల్ని గురించి 1955, 1958, 1964 లో జెనీవాలో జరిగిన అంతర్జాతీయ సమావేశాల్లో రావుగారు పాల్గొన్నారు. వీరు అనేక సంస్థలు, సంఘాల్లో సభ్యులు.

—డా॥ ఆర్. ఎల్. ఎన్. శాస్త్రి

ప్రశ్నావళి ?

కె. రామలక్ష్మి

కె వి. ఆర్, బరంపురం

పెండ్లి చేసుకుంటే సుఖం కంటే కష్టాలే ఎక్కువ అని నా వాదన. నిజమే నంటారా? అఫ్‌కోర్సు. నేనింకా బ్రహ్మచారిని.

పెళ్లి చేసుకుని భరించే కష్టాలకి సుఖాలకి భాగస్వామి ఉంటుంది ప్లీజ్ ఇంకా బ్రహ్మచారి గారూ—త్వరలో పెళ్లిచేసుకోండి

ఎస్. హెచ్. పి, రెంటచింతల

అక్కయ్యా నాకు కూడా కవిత్వం వస్తోంది...వ్రాసేయమంటావా ?

డియర్ బ్రదర్— నిరుపహతి స్థలంబు..... ఇత్యాదులు అక్కర లేకపోతే ఇలా మధ్య నన్ను చూసి కవితా ధోరణి పుట్టి కవిత్వం రాసింది వారెడ్డి సీతాదేవి. గో— ఎహెడ్.

వాటర్ కలర్సులో ఏఏ రంగులు కలిపితే నలుపురంగు వస్తుంది?

వాటర్ కలర్సులో నలుపురంగు ఉండదా ఏం? .....ఎరుపు, పసుపు నీలాలు ప్రయిమరీ కలర్సు. ఆరెంజి, గ్రీన్, పర్‌పుల్ సెకండరీ కలర్సు— వీటిని ఏ రెండు ప్రయిమరీ రంగులేనా కలిపి రాబట్ట వచ్చును. అలాగే ప్రయిమరీ రంగులకి రెండో సెకండరీ కూడా సృష్టించవచ్చు— ఎరుపు ఆకుపచ్చ. పసుపు పర్‌పుల్ నీలం— ఆరంజి. వీటిని ల నాన్ని బట్టి కావలసిన షేడ్‌ని పట్టి తగిన మోతగా కలుపుతూ ఎన్ని రంగులనేనా సృష్టించవచ్చు. అసలు నలుపు కాకుండా తమరు కోరినట్టు రెండు రంగులు కలిపి నలుపు సృష్టించాలంటే బ్రవున్‌కి బ్లూ కలిపి చూడండి. ఎప్పుడో నా చిన్నతనంలో భగీరథిగారు నేర్పించారు వాటర్ కలర్సు కలపడం.....

పి ఎస్, కర్నూలు

దేవుడు లేడని వాదించేవారి నేమనాలి?

ఉన్నాడని అనుమానించేటే అంత వాదిస్తున్నారేమో లేడని!

ఎ. ఆర్. ఎమ్, నిర్మల్

...పుణ్యకార్యాలు చేసినవాడూ గొప్ప భక్తుడు అయినవాడు చచ్చి స్వర్గంలో చేరియో భగవంతునిలో లీనం పొందియో సుఖిస్తున్నాడని, పాపాలు చేసినవాడూ దుర్మార్గుడయినవాడూ భగవంతుని చేరక యమలోకంలో చేరి బాధపడుతున్నాడని మీరు నిరూపించకలరా?

నిరూపించడం ఎందుకు? అంతరాత్మకి ఎవరికి వారికి తోచదా?... పుణ్యపాపాల ఫలితాలని అనుభవించడానికి చావక్కర లేదు— ఈ లోకంలోనే అనుభవించడం కలి కాలపు లక్షణం అని కళ్లకు కడుతోంది కదా?

ఎ. ఎల్, విజయవాడ

ఏమండీ, మా ప్రశ్నలకి మీరే స్వయంగా జవాబులిస్తారా? లేక ఆరుద్రగారిస్తారా?

ఆరుద్రగారికి వారి పనులుంటాయి. ఇది పూర్తిగా నా పని. అంచేత నేనే యిస్తాను.

పి. ఆర్. ఆర్, ఉండ్రాజవరం

అబ్బో మేడమ్ గాంధీగారూ సామాన్యులను పెట్టుకొని మా మీద సవాళ్లు విసురుతున్నావు మేం 'సిండికేట్లం.' మీలాంటి వాళ్లు పిచ్చుకలు. స్త్రీవై ఉండి మాలాంటి పెద్ద మనుష్యులను అవమానాలపాలు చేస్తున్నావ్. అధికారాలు ఊడ బెరుకుతున్నావు, జాగ్రత్త. మేం తలచుకుంటే...హుఁ.

ఓకేట్ యిరాజీ మాన్! మీ సిండికేట్ల కేకలే పులి కేకలు. చేతలు మేకపోతులు!!... యింకేవా పిచ్చుకు మీద గట్టిగా అరిచి పరువు తీసుకోకండి!

బి. వి కె చిత్తూరు

పెళ్లికి అర్థం ఏమిటండి కెరాగారూ?

అపరిచితులని ప్రేమికులు గానూ ప్రేమికులని స్నేహితులుగానూ చేసే ఒక నైతిక బంధం కృష్ణమూర్తిగారూ!

ఉద్యోగిని అయిన భార్య?

దివి నుండి దిగివచ్చిన బహుమానమే!

భార్య దగ్గిర అంతా నిజమే చెప్పాలా?

మూర్ఖుడైతే తప్పించి నేర్పు లేకుండా అన్నీ చెప్పడు.

అందమైన ఆడదాన్ని మెచ్చుకుంటే తప్పా?

ఉట్టినే మెచ్చుకుంటే దోషం కాదు.

ఆడదెప్పుడు అందంగా ఉంటుంది?

అభిరుచి కల ఆడదెప్పుడూ అందంగానే ఉంటుంది.

ఆడవారికి ఇంగిత జ్ఞానం ఎక్కువంటారా? తక్కువంటారా?

ఎక్కువే. అయినా తూచి మాట్లాడే ఆడదంటే కొంచెం దూరంగా ఉండడం మంచిది!

బట్టతలెందు కొస్తుంది?

సైంటిఫిక్ రీజన్ తెలియదు గాని, అలిగా వ్యంగ్యం పోతే వస్తుందని స్వంత అభిప్రాయం.

ఆడదాని జీవితంలో ప్రేమస్థానం ఏమిటి?

అదే సర్వస్వం.

భవిష్యత్తుకి పునాదు లెలావెయ్యాలి?

వర్తమానంలోని జ్ఞాపకాలే భవిష్యత్తుకి పునాదులు అవుతాయి.

ఇంటికంటె?

ఇంటితో పోల్చదగిన దింకొకటి లేదు.

ఇద్దరు భార్యలపై మీ అభిప్రాయం ఏమిటి?

వివేకమైన మగవాడికి వాస్తవాని కొక భార్య చాలును!

మనం ఎవరినేనా అనుకరిస్తే?

ఎందుకు? కష్టమే అయినా స్వంత వ్యక్తిత్వం గొప్పది.

ఆడవాళ్లు ఆలోచించేటప్పుడు నిశ్శబ్దంగా ఉంటారా?

నిశ్శబ్దంగా ఉన్నంత మాత్రాన ఆలోచిస్తున్నారని నిర్ధారణ చేస్తే ఎలా?

ఆడవారు సర్వజ్ఞులా?

ఎవరూ అన్నిటా నేర్పరులు కాజాలరు!

ఆడదాని అభిమానం పొందాలంటే ఏం చేయాలి?

భోజనానంతరం థాంక్సు చెప్పండి. అంతే చాలు. ఆడవారిపై ఇన్ని ఆలోచనలున్న మీరు పేరు మార్చుకోకూడదా 'కృష్ణ'మూర్తిగారూ!

కె వి ఆర్. బరంపురం

కొందరు ఆధునిక అమ్మాయిలు పెండ్లి అయిన వెంటనే వేరే వెళ్లిపోదాము అంటున్నారు...

పొరపాటు. కుటుంబ సౌకర్యం కోసం ఇతరత్రా అనేక కారణాల వల్ల వేరే ఉండాలని అనుకుంటారే గాని, అందరితో కలిసిమెలిసి ఉండలేక కాదు. అయినా కొన్ని ఉమ్మడి కుటుంబాలలో శ్రమంతా ఒకరిది ఆధిక్యతంతా వేరొకరిది, గానో. శ్రమించి సుఖం లేకుండాటే ఉంటూండడం చూస్తూనే ఉన్నాం కదా? భార్య వచ్చాక కూడా 'నానిగాడు నన్ను వదల్లేడు.' అంటూ ప్రతి పనికీ తల్లో మేనత్తో తయారవుతే కొత్త పెళ్లికూతురి కెలా ఉంటుందని ఓసారి ఊహించండి!





శ్రేష్ఠమైన రుచియు
మంచి సువాసనతో నిండిన
పానీయము
ధరయో అతి సరసము
లిప్టన్స్ హిమాలయన్
గోల్డెన్ డస్ట్ టీ


ఏవరయినా కానియండి, ఒక్కసారి త్రాగితే చాలు—మళ్లీ మళ్లీ అడుగుతారు. నిస్సందేహంగా, మీకు మహదానందకరమైన తృప్తినిచ్చే చిక్కని, కమ్మని పానీయం యిది. కప్పు తర్వాత మళ్లీ కప్పు. త్రాగటం సరికొత్త మధురానుభూతిని ప్రసాదిస్తుంది, పైగా, యిది ఎంతో లాభదాయకము.

LIPTON లిప్టన్స్
అంటే మంచి టీ

సౌభాగ్యం

మూలం: కె. సాహు

అనువాదం: ఎస్. ఎస్. లాల్



'చిత్త విశ్రామ్ హోటలు ముందు. ఠీవిగా తల పైకెత్తి ఆమె దిగటం చూడగానే నా గుండె గతుక్కుమంది.......' అంటూ కరుణాకేతన్ కథ మొదలెట్టాడో లేదో హరిసత్య ఇంటి కాలింగ్‌బెల్ మోగింది.

హరిసత్య మా కాలేజీ దోస్తు. ప్రస్తుతం మంచి పేరున్న హైకోర్టు వకీలు. ప్రతి ఆదివారం ఆతని సంట్లో మేం మకాం వేస్తుంటాం.

అలా అవాంతరం రాగానే కరుణాకేతన్ కాస్త విసుక్కున్నాడు. 'ఒరేయ్ వకీలూ, నీ బతుకంతా ఇలాగే వెళ్ళమారేట్టుంది. కథ వినాలని ఇంతమంది ఆవురావురు మంటుంటే పానకంలో పుడకలా నీ క్లయింట్ ఎవడో దాపురించాడు. వారానికి ఆరున్నర రోజులూ వీళ్ళతో అఘోరించి, కనీసం ఒక్కపూటయినా కులాసాగా మాతో గడపకపోతే ఎలారా హరీ!'

'క్లయింట్ కాదు బ్రదర్.... వచ్చింది ఒక అమ్మాయి. అందులో అమెరికన్ అమ్మాయి! పేరు రూత్! ప్రస్తుతం ఇండియాలో పర్యటిస్తుంది.' అంటూ హరిసత్య తలుపు తెరిచాడు.

అందరి కళ్ళూ లోపలికి వస్తున్న రూత్‌మీద పడ్డాయి. ఆమెకు ఇరవై లేదా ఇరవై రెండేళ్లుంటాయి. భారీ విగ్రహం. బంగారపు రంగులో ఒత్తైన వెంట్రుకలు నిగనిగలాడుతున్నాయి. భుజం మీద ఒక సంచీ వేలాడుతుంది. హరిసత్య ఆమెను అందరికీ పరిచయం చేశాడు.

'వీరు మిస్ రూత్ రాబిన్‌సన్. ఒక స్నేహితుని స్నేహితురాలు. వీరికి భారతదేశం అంటే ఎంతో గౌరవం.'

భారతీయ పద్ధతిలో చేతులు జోడించి నమస్కారం చేసింది రూత్.

'స్వదేశం వెళ్ళి మన సంస్కృతి గురించి చక్కని పుస్తకాలు రాయాలని అభిప్రాయపడుతున్నారు, మిస్ రూత్.'

'టాగూరు, గాంధి, నెహ్రూ జన్మించిన దేశ మాకు యాత్రాస్థలమే అవుతుంది.' అంది రూత్.

ఆమె బెంగాలీ నేర్చుకొని టాగూరు రచనలు చదువుతుందని, వాటిని ఇంగ్లీషులో తర్జుమా చేస్తుందనీ, చెప్పాడు హరి.

'ఒక స్ట్రేంజ్ టర్మ్ కొన్నిరోజుల్నుంచి వింటున్నాను. సరిగ్గా అర్థం కావటం లేదు. అందుకే ఇటు వచ్చాను' తనిక్కడికి వచ్చిన కారణం చెప్పింది రూత్.

'ఏమిటో అది.....?' అన్నాడు కె. కె. పాల్

'బినామీ......' అంది రూత్.

పాల్ పెద్దగా నవ్వాడు. 'యుగయుగాలుగా ప్రపంచానికి విజ్ఞానభిక్ష ప్రసాదించిన భారతదేశం ఈ యుగంలో సృష్టించిన పదం బినామీ....'

రూత్ ఆశ్చర్యంగా హరిసత్యవైపు చూసింది.

'ఇండియన్స్ సాధారణంగా తమ పేరుతో సొంతంగా ఏమీ చెయ్యకుండా ఎవరో ఒక శిఖండిని అడ్డం పెట్టుకుంటారు. తమ పేరు బయటికి రానియ్యకుండా బినామీ దార్ల పేరిట పొలాలు కొంటారు, ఇళ్ళు కడతారు, షేర్ మార్కెట్‌లో డబ్బు తిప్పుతుంటారు. బినామీల ద్వారా పెద్ద పెద్ద పరిశ్రమలు నడుస్తున్నాయి.' అన్నాడు హరిసత్య.

ఇంత చెప్పినా అసలు విషయం రూత్ బుర్రకెక్కినట్టు లేదు. హరిసత్య ఇంకా ఉత్సాహంతో చెప్పుకుపోసాగాడు. 'కలకత్తా సంగతే తీసుకోండి, కర్మకాలక ఎప్పుడో భూకంపం వచ్చి నగరమంతా మట్టిలో కలిసిపోయి చాలా రోజుల తరువాత శాస్త్రజ్ఞులు భూగర్భాన్ని తవ్వించారనుకోండి. అప్పుడు బయటపడే కాగితాలవల్ల ఇక్కడి సంపద సర్వస్వం ఆడవాళ్ల పేరిటనే ఉందని తెలుస్తుంది.'

రూత్ పకపకా నవ్వింది. 'ఇదీ స్ట్రేంజ్ పాయింటే. ఇండియాలో స్త్రీకి స్వాతంత్ర్యం లేదనే వాళ్లకిది చక్కని నిదర్శనం. మా దేశ సంపదలో ఎక్కువ భాగం ఆడవాళ్ల చేతుల్లోనే ఉంది'

'కాని ఇక్కడిదంతా బినామీ వ్యవహారం. సీతారామ్, సుదర్శన్, రవి, యశోవంత మొదలైన పేర్లకు వరదసుందరి, రమామణి, సుజాత, నందిత మొదలైన పేర్లు తోకల్లా తగిలించబడ్తాయి.' అన్నాడు హరిసత్య.

ఆది చట్ట విరుద్ధం కాదా?' అడిగింది రూత్.

'కాదు. బినామీదారు ట్రాన్సాక్షన్ కోర్టు వాళ్ళు ఒప్పుకుంటారు. పదండి లైబ్రరీరూమ్‌లో మీకు బినామీ సంబంధమయిన చట్టం చూపిస్తాను.'

రూత్‌తో లోపలికి వెళ్తున్న హరిసత్య ఒకసారి వెనక్కి తిరిగి 'మీరిక కథ మొదలు పెట్టవచ్చు' అంటూ స్నేహితుల దగ్గర సెలవు తీసుకున్నాడు.

కరుణ మళ్ళీ కథ మొదలెట్టాడు—

'రాను రాను ఆడజాతిమీద నమ్మకం పోతోంది బ్రదర్! రోజురోజుకీ వాతావరణం ఎలా మారిపోతుందో మీకు తెలియదు. ఇండియా ఇప్పటికీ లాండ్ ఆఫ్ సీత, సావిత్రి అనుకుంటున్నారు.'

'ఆకాశవాణి కథా సమీక్ష ఆరంభించావా స్వామీ! సమీక్ష ఆపి కథచెప్పరా. . . . .' అన్నాడు జనార్దన్.

కరుణ ఒకసారి పొడిదగ్గు దగ్గి కథ మొదలెట్టాడు.

'చిత్తవిశ్రాప్ హోటల్లో జరిగిన సంఘటన గురించి చెబుతున్నాను గదూ. . . . .ఆ హోటల్లో మేం చాలా రోజుల్నుంచి ఉంటున్నాం. మాలో చాలా వరకు ఏదో ఒక కంపెనీలో సేల్స్ రిప్రజెంటేటివ్స్‌గా పని చేస్తున్న వాళ్ళమే. డిస్ట్రిక్ట్ టూర్ మీద బయల్దేరినప్పుడల్లా మాకిది హెడ్‌క్వార్టర్స్‌గా ఉండేది. అసలు ఆ మహానగరంలో వుండేట్టైన హోటల్ అదొక్కటే.

'ఆ రోజుకూడా చిత్తవిశ్రాప్‌లోనే దిగాను. మధ్యాహ్నం రెండు గంటలవేళ్ళ పని పూర్తి కావడం వల్ల మేనేజర్ గదిలో టైంపాస్ చేస్తూ లోకాభిరామాయణం చర్చిస్తున్నాం. సరిగ్గా అదే సమయానికి ఆమె దిగింది. కలకత్తా ఫాస్ట్ పాసింజర్ ఆరోజు ఓ రెండు గంటలు ఆలస్యంగా వచ్చి వుంటుందనుకున్నాను. ఆమె చాలా చిన్న అమ్మాయి.'

'అంటే పన్నెండు, పదమూడు ఉండొచ్చా?' అన్నాడు రాధకృష్ణ.

'ఆ మాత్రం తెలివితేటలుంటే నువ్వెప్పుడో డి. ఎస్. పి. అయ్యుండేవాడివి. అమ్మాయి అంటే ఎనీథింగ్ బిట్వీన్ సెవెంటీన్ అండ్ ట్వెంటీఫైవ్ అని మీదీ.' ఒకసారి ఇకిలించి మళ్ళీ కథ సాగించాడు కరుణాకేతన్. 'రిక్షా దిగి ఇంకొంచెం ముందుకొచ్చింది. అప్పుడామె ముఖం పరీక్షగా చూశాను. విచ్చీ విరియని మొగ్గలాంటి ఆమె అందమయిన ముఖంలో ఏదో ఆవేదన తొంగి చూస్తోంది. మేలిమి బంగారుఛాయ, సున్నితమైన శరీరం, మోడర్న్ హెయిర్‌స్టయిల్. . . . .'

'వర్ణన చాలించి కథకానియ్యి' అన్నాడు కె. కె. షేర్

'ఆమె వెంటనే ఓ చిన్నబాగూ, చిన్న సూట్‌కేసూ దిగాయి. ఓ స్త్రీ ఒంటరిగా చిత్తవిశ్రాప్ హోటలుకు రావటం ఇంతకు ముందెప్పుడూ నేను నా కళ్ళతో చూడలేదు. మా మేనేజర్ కూడా కాస్త తబ్బిబ్బయ్యాడు. గబగబా చొక్కా తొడుక్కొని, తల సర్దుకొన్నాడు.

'ఈలోగా ఆమె మా దగ్గరకు వచ్చేసింది. పాపటా, నుదురూ ఇన్‌స్పెక్షన్ చేశాను. ఎక్కడా కుంకుమ పోకుపే లేదు. ఇంకా లోతుగా చూశాను. ఎందుకంటే ఈ రోజుల్లో ఆడాళ్ళు జుట్టుకింద ఎక్కడో ఓ ఫుల్‌స్టాప్‌లాగ ఎర్రగుర్తు పెడుతున్నారు. కాని దానిజాడకూడా కనిపించలేదు. . . . .

'రూమ్ ఉందా?' ఆమె అడిగిన ప్రశ్న.

మేనేజర్ ఇరుకున పడ్డాడు. 'గదైతే ఉంది గాని, దాంట్లో ఆడవాళ్ళు ఉండగలరా అని ఆలోచిస్తున్నాను.'

'గపంటూ ఉంటే సరి. నాకెటువంటి అభ్యంతరం లేదు.' ఆమె సమాధానం.

'ఎన్నాళ్ళుంటారు?'

'ఇంకా నిర్ణయించుకోలేదు. పనిని బట్టి నిర్ణయించుకుంటాను.' ఖచ్చితంగా చెప్పేసింది.

హోటల్ బాయ్ లగేజి మేడ మీదికి తీసుకుపోయాడు.

'అబ్బ కలికాలం... కలికాలం...' అన్నాడు కళ్ళు మూసుకొని హోటల్ మేనేజర్.

చీకటి పడగానే హోటల్ పాతకాపులంతా ఒక్కొక్కరే వచ్చి చేరుకున్నారు. గుస గుసలతో చిన్న కోలాహలం ఆరంభమైంది. వాళ్ళ చర్చ అంతా గదిలో ఏకాంతంగా ఉన్న అమ్మాయి గురించే అని చెప్పనక్కర్లేదు. దాదాపు యాత్రికులంతా మాలైన్లో వాళ్ళే! ఒకడు మందుల కంపెనీ రిప్రజెంటేటివ్ అయితే మరొకడు సబ్బులు, స్నోలు, సెంట్ల కంపెనీకి, ఇంకొకడు రేడియోలకి, వేరొకడు ఎలక్ట్రిక్ కంపెనీకి చెందినవాళ్ళు. ఆమె ఎవరై వుంటుంది అన్న విషయం మీద గొప్ప కాన్ఫరెన్సు జరిగింది. వాదోపవాదాలు దుమారంలా లేచాయి.

ఇక మన నోళ్లల్లో దుమ్ముపడినట్లే. అమ్మాయిలు రిప్రజెంటేటివ్ లయితే డాక్టర్లిక మా ముఖం ఎందుకు చూస్తారు.' వాపోయాడు ఎథికల్ మెడిసిన్ వారి దాసరి.

'మీకింకా కొన వూపిరి ఉంది. లేడీ డాక్టర్లున్నంత వరకూ మేల్ రిప్రజెంటేటివ్‌ల కేం ఫరవా లేదు. కాని మాలైన్లో అమ్మాయిలు జొరపడితే మాధణుతెగిరి పోతుంది అందులో మా శోరూంకార్డు చీర కనిపిస్తే నోరప్పజెప్పి చూస్తారు' నిట్టూర్చాడు నేషనల్ టెక్స్‌టైల్స్‌కు చెందిన త్రిలోచన్.

'ఎందుకు ఒతకర? మా కంపెనీ హెల్త్ సాల్ట్ రోజూ రెండు చంచాలు వాడండి. ఎలా చస్తారో చూస్తాన. ఇంగ్లాండులో కూడా దీనికి కమిటి ఉంది. వాళ్ళ బధుల మీదనే సరుకు తయారవుతుంది.' అన్నాడు సుధామయి.

'ఏం లాభం లేదు స్వామీ! ఈ మహా ప్రవాహాన్ని మనం ఆపలేం. ఒకసారి అమ్మాయిలు ప్రవేశించారంటే ఇహ మనకు పుట్టగతులుండవు.' అన్నాడు మరో దీర్ఘదర్శి.

'చిత్త విశ్రాప్ హోటల్ వల్ల మనం ఈ డేంజర్ తెలుసుకున్నాం. కాబట్టి చిత్త విశ్రాప్ హోటల్‌కి జై.' బిగ్గరగా అరిచాడు దాసరి.

'అయితే ఆ అమ్మాయి మన లైన్లోదే నంటారు.' అన్నాను నేను.

'కాకపోతే ఎం. ఏ. పాసై కలకత్తాలో ఉద్యోగం దొరక్క ఇక్కడ కాలేజీలో ఇంటర్వ్యూకని వచ్చి ఉంటుంది.'

'అప్పుడు గర్ల్స్ కాలేజీలో బస ఏర్పాటు చేసి ఉండేవాళ్ళు.'

ఇలా ఎంతసేపు చర్చించినా అసలు విషయం, తేలలేదు.

ఈలోగా మాకు గురుపదబాబుతో మంచి పరిచయం కలిగింది. క్రితం రోజే ఆయన మా హోటల్లో దిగాడు. పాపం! గురుపద బాబు పరమ అమాయకుడు. వేషం, భాష చూస్తేనే తెలిసిపోతుంది అతని కల్చర్ ఎప్పుడూ గంభీరంగా ఉంటాడు. అయినా నోట్లో నాలుక లేని మనిషి హోటల్ కొచ్చి తన గదిలో గప్‌చిప్‌గా కూర్చున్నాడు. డైనింగ్ టేబుల్ దగ్గర కూడా మౌనంగా కూర్చున్నాడు.

ఇలా మౌనంగా ఉండే మానవుణ్ణి చూసి సహించి ఊరుకోవటం మాబోటి వాళ్ళకు చాలా కష్టం. మా బృందంలో కొందరు అప్పుడే సిగరెట్లు వెలిగించి బతాఖానీ మొదలు పెట్టారు. ప్రధానమంత్రి నుంచి పరబ్రహ్మ స్వరూపం వరకూ దేన్నీ వదల్లేదు. ఇదంతా ఆయన్ని మాటల్లో దించడానికి ప్రయత్నం. రాజకీయాలు, ఫుట్‌బాల్, క్రికెట్, సినిమా, సన్యాసులు, దొంగలు ఇలా ఎన్ని విషయాలు చర్చించినా ఆయన మాత్రం నోరు మెదపలేదు.

చివరికి పాశుపతాస్త్రం సంధించాను. ఆడవాళ్ళ ప్రసక్తి తెచ్చాను. ఆధునికతపిల్ల నాగరికత పాతాళానికి ఎలా కృంగిపోతుందో లెక్చర్ దంచాను.

ఇన్ని మాట్లాడుతున్నా ఆయనకి చీమ కుట్టినట్లయినా లేదు. ఇలాంటి మనిషి సేల్స్ రిప్రజెంటేటివ్ అయితే ఆ కంపెనీ దివాలా తియ్యాల్సిందే. వేరుగా వెళ్ళి అడిగాను. మాలైను వాడు కాదని తెలిసింది. కలకత్తాలో ఏదో ఆఫీసులో గుమాస్తా గిరి వెలగిస్తున్నాడట.

'ఆఫీసు పని మీద వచ్చారా?'

విచిత్రంగా నవ్వాడు, అదే నా ప్రశ్నకు జవాబు అయినట్లు.

మర్నాడు కూడా అలాగే జరిగింది. అతగాడు, లోపలికి వచ్చినప్పుడు మేం పదరు అమ్మాయి గురించీ తీవ్రంగా చర్చిస్తున్నాం. అతను ఓమూల కూర్చొని తన పాకెట్ డైరీ తీసి పెన్సిల్‌తో ఏదో రాస్తున్నాడు. బహుశా ఆరోజు అయిన ఖర్చు రాసుకుంటున్నాడేమో!

మా చర్చ చాలా జోరుగా సాగుతోంది.

'ఆ గొడవ వదిలెయ్యండి. ఇవతల చిత్తవిశ్రాప్ చిత్తం చంచలమైపోతూంది. ప్రస్తుతం ఆ అమ్మాయి ఒంటరిగా గదిలో ఏం చేస్తుందో!

'టీ గూడా గదికే తెప్పించుకుంటుంది.. ఇక కిందికి దిగి రాదేమో! డిన్నర్ సంగతి ఏం చేస్తుందో మరి?' తహతహ లాడింది ఒకడి హృదయం.

కాని మా అంచనా తప్పింది. తొమ్మిదింటికి ఆమె డిన్నర్ టేబుల్ దగ్గరి కొచ్చి కూచుంది. సాధారణమైన చీర కట్టుకుంది. మెళ్లో ఉన్న సన్నటి హారం, చెవులకున్న కొత్త రకం పోగులు అందర్నీ ఆకర్షించాయి.

తతంగం

'ఈ రోజుల్లో అమ్మాయిలు కొద్దిలోనే అందం 'ఒలకబోస్తున్నారు. మన ఆడవాళ్ళు ఎన్ని నగలు అలంకరించుకున్నా, ఖరీదయిన చీరలు చుట్టుకున్నా ఇంత స్మార్ట్‌గా ఉండరు. అంతే మరి. ఆట చేత నయినమ్మాకు మద్దెల దరువు ఎలా ఉన్నా ఫరవా లేదు.' అన్నాడు దాసరి.

మేనేజర్ ఆమె కోసం స్పెషల్ ఆర్డర్ ఇచ్చాడేమో మరి! ఆమెకు వేసిన ఆకులో రకరకాల పదార్థాలు వడ్డించారు. ఆమె ఏదీ తినలేదు. తల వంచుకొని నాలుగు మెతుకులు ఎంగిలి పడింది. మా కళ్ళన్నీ రెప్పార్పకుండా ఆమెనే చూస్తున్నాయి. చివరికి తలవంచుకొనే ఆమె వెళ్ళిపోయింది.

కాని మర్నాడు మా గూఢచారులు రహస్యాన్ని ఛేదించారు.

'మన హోటల్లో దిగిన అమ్మాయి పేరేమిటో చెప్పండి చూద్దాం.' అన్నాడు సుబోధ్.

'నా రిజిష్టర్లోనే ఉందిగా.. రమల.' అన్నాడు మేనేజర్.

'రమల అని మాకూ తెలుసు. తరువాత, ఏమిటి?' రెట్టించాడు సుబోధ్.

'రమలా దాస్' అన్నాడు మేనేజర్ తడుముకోకుండా

'అక్కడే మీరంతా పప్పులో కాలేశారు. రమలాదాస్, రమలా సింహా రెండిట్లో ఏదో చెప్పండి చూద్దాం.' సుబోధ్ సగర్వంగా చూశాడు.

మేమంతా అతని చుట్టూ మూగాం.

'సస్పెన్సుతో చంపక.. చెప్పు స్వామీ' అర్థించాడు ముక్తకంఠంతో.

'గట్టిగా మాట్లాడితే ఆమె మూడో పేరు బేబీరాణి.' మరింత ఉల్లాసంగా అన్నాడు సుబోధ్.

'కాని బేబీరాణి, గురుపదబాబూలు ఎప్పుడు ఊడిపడ్తారో అని భయంగా ఉంది.' దిక్కులు చూస్తూ అన్నాడు.

సుబోధ్ బాబును నా గదికి లాక్కొచ్చాను. మేనేజర్ కూడా మావెంట వచ్చాడు. మళ్ళీ అందరం ముట్టడించాం.

'మీ అందరికీ టీ ఆర్డరిచ్చాను.' అన్నాడు మేనేజర్.

సుబోధ్ నెమ్మదిగా ఆరంభించాడు: 'ఉదయం కోర్టులో కాలు పెట్టగానే అదిరిపడ్డాను. అక్కడ రమలాదేవి కూర్చొని ఉంది. వకీలు సెక్రటరీతో గురుపదబాబు కూడా వచ్చాడు.'

'గురుపదబాబు కోర్టు కెందుకు?' అన్నాం.

'రమలాదేవి కోసం.....' సుబోధ్ సమాధానం విని అంతా స్తబ్ధులయ్యారు.

'గురుపదకి రమల ఏమవుతుంది.'

'అదే కోర్టువారు తేల్చవలసింది. పాపం, గురుపద రమల తన భార్య అంటాడు.'

'గంగిగోవు లాంటి ఆ మనిషికి ఇటువంటి భార్య'

'కాబట్టే గురుపద వరదా బాబును తన వకీలుగా పెట్టుకున్నాడు. లేకపోతే ఇటువంటి ఆడది పట్టి కట్టించెయ్యదూ!'

సుబోధ్ బాబు ఓపిగ్గా వివరాలన్నీ చెప్పాడు.

సబ్ జడ్జి కోర్టులో ఈ కేసు విచారణకు వచ్చింది. దాంపత్యాధికారం పునఃస్థాపించే వ్యవహారం. హిందూ మేరేజ్ యాక్టు ప్రకారం రెస్టిట్యూషన్ ఆఫ్ కాంజుగల్ రైట్స్. గురుపద సింహ వర్సెస్ రమలాసింహ.

వాది తరఫున వరదాబాబు వకాల్తా పుచ్చుకున్నాడు.

'యువర్ ఆనర్ సిట్యుయేషన్‌లో గురుపదబాబు కొచ్చిన కష్టమేమిటో విన్నవించాం. గురుపదసింహ కోర్టులో మీ సమక్షంలో హాజరయ్యాడు. ఇతను సమాజంలో మానమర్యాదలున్న పెద్దమనిషి. పిల్లలంటే ఎంతో ప్రేమ, సరే, యువర్ ఆనర్, రమలా గురుపదలకు ఇంకా సంతానం కలుగలేదు.

ప్రతివాది తరపు వకీలు అంత గట్టివాడు కాడు. అయినా లేచి 'యువర్ ఆనర్, నాక్లయింటుకింకా పెళ్ళి కాలేదు ' అన్నాడు.

'వహ్వా ఏం నటన! యువర్ ఆనర్, ఆడజాతి తీరే అంత. రమల గురించి నా క్లయింట్ పడిన బాధలు వింటే మీరే గ్రహిస్తారు.' వరదబాబు కంఠం కంచు గంటలా మోగుతుంది.


రమల వరదబాబు వైపు చురచురా చూసింది. కాని ఆయన అది పట్టించుకోలేదు.

'యువర్ ఆనర్! గురుపదబాబు ఎంత కష్టపడి సెక్స్‌ల్నీ ఇక్కడికి చేర్చాడు. మామొదట పెద్ద ఈ ఊరి కాపురస్తురాలు సత్యభామాదేవి. రమలాదేవి కొత్త ఐశ్వర్యాల మీద ఉన్న మోజాత వెనకటి రోజులు మరచిపోవచ్చు. కాని సత్యభామకు మాత్రం బాగా గుర్తుంది. కొన్ని సంవత్సరాల క్రితం పాకిస్తాన్ నుంచి శరణార్థిగా వచ్చిన రమలకు, ఆమె మేనత్తకూ ఈ ఊళ్ళో ఒక ఇంట్లో, ఆశ్రయం దొరికింది. యువర్ ఆనర్. ఈ నవయువతి అమాయక స్వరూపం చూసి గురుపద బాబుకు సానుభూతి కలిగి వుంటుందనడంలో నా కేలాంటి సందేహమూ లేదు. ముసలి మేనత్త చావు బతుకుల్లో ఉంది. ఆమె కేమయినా అయితే ఒంటరిగా ఉన్న ఈ అమ్మాయి ఆత్మహత్య చేసుకుంటుందనే భయం నా క్లయింటుకు కలిగింది.

'ఇతరుల కష్టం చూసి సహించలేడు గురుపద బాబు. ఇతనికి కలకత్తాలో మంచిపేరు, డబ్బు ఉన్న సాధుఖాన్ అండ్ కంపెనీలో ఉద్యోగం. ఆ కంపెనీ యజమాని నితాయి సాధూఖాన్ గారికి ఈవూళ్ళో గొప్ప ఆస్తిపాస్తులున్నాయి వాటి వ్యవహారాలు చూసేందుకు నితాయి సాధూఖాన్ తన గుమాస్తా అయిన గురుపదబాబును అప్పుడప్పుడు ఇక్కడికి పంపుతూ ఉండేవాడు. గురుపద్ నెలల తరబడి ఇక్కడ మకాం వేయటం పరిపాటి

'యువర్ ఆనర్! గురుపద్ ఈమె కష్టాలు చూడలేకపోయాడు. తన చేతనయినంత సహాయం చేసి, అవసరాలకు డబ్బు ఇచ్చి, కష్టాల్లో ఆదుకున్న దాత గురుపద్. ముసలమ్మ మనసు కరిగి, అతని రుణం తీర్చుకోలేక, చావుకు ముందు ఈ పిల్లను అతనికి అప్పగించి 'నువ్వే మాకు సర్వస్వం నాయనా, ఈ పిల్లను కాపాడే భారం నువ్వు సంతోషంగా స్వీకరించినప్పుడే నా ఆత్మకు శాంతి లభించేది' అని కళ్ళు మూసింది...

'యువర్ ఆనర్ నిజం నిష్ఠూరంగా కనిపిస్తుంది. రమలకు ఆ క్షణం తన స్థితిగతులేమో పూర్తిగా తెలుసు. గురుపద బాబు వంటి సామాన్యుడు తనకు భర్త కావటం ఇష్టం లేకపోతే అప్పుడే అభ్యంతరం చెప్పవచ్చు. అతగాడు పెద్దగా



చదువుకోలేదని, సన్నగా నల్లగా ఉంటాడని ఆమెకు తెలుసు. యువరానర్! బెంగాలీ అమ్మాయిలంతా బియ్యేలు, ఎమ్మేలు కావాలనుకుంటే మనదేశంలో ఉన్న కళాశాలలు చాలవేమో. (అంతా గొల్లుమన్నారు)

'అయినా రమలాదేవి పెళ్ళికి ఒప్పుకుంది. ఆ పెళ్ళికి పురోహితులుగా ఇద్దరి చేతులు కలిపి ఈశ్వరాశీర్వాదం కోసం ప్రార్థించినవారు కూడా ఇప్పుడు సాక్ష్యం ఇవ్వడానికి వచ్చారు. అగ్నిసాక్షిగా పెళ్ళాడిన భర్తను రమల ఈనాడు నిరాకరిస్తుంది. కాని ఆమె మేనత్త బతికి ఉంటే అలా చేసేది కాదు. ఆనాడు మరణశయ్య మీద చావుతో పోరాడుతున్న ఆమె అన్నమాటలు విని నిండారు లయిన వ్యక్తిని సాక్షిగా కోర్టువారి ఎదుట హాజరు పరచగలను...'

ఇంతలో ఒకమూల నుంచి 'అంతా పచ్చి అబద్ధం... దగా.. మోసం...!' అన్న రమల గావుకేక సరిగ్గా నాటకబాణీలో వినిపించింది.

జడ్జి కాస్త అదిరిపడ్డాడు. కాని వరదబాబు మాత్రం తొణక్కుండా తన ఆర్గ్యుమెంట్ సాగించాడు.

'యువరానర్! కోర్టులో సినిమాలా అరిచే అవసరం లేదు. అవతలి పార్టీకి వకీలు ఉన్నాడు. ఆయన మా సాక్షుల్ని క్రాస్ చెయ్యొచ్చు. అయితే ఒక్క మనవి. గురుపద కరుణ కథ పూర్తిగా విని న్యాయం చేకూర్చండి. పెళ్ళైన తరువాత కొన్నాళ్ళు భార్యాభర్తలు ఈ ఊళ్ళోనే ఉన్నారు. తరువాత కలకత్తా వెళ్ళారు. కలకత్తాలో ఆమె వాతావరణం మారిపోయింది. ఆమె వల్లో ఇంత కన్నా మంచి పిట్ట చిక్కింది. అతగాడు అందగాడు. బి. ఏ. పాసయ్యాడు. ఉద్యోగం ఉంది. ఇల్లుంది. బాగా పాడగలడు. అతన్ని చూసుకొని రమల అగ్ని సాక్షిగా పెళ్ళాడిన భర్తను మరచిపోయింది. ఈ సంగతి తెలుసుకున్న గురుపద మళ్ళీ ఈ ఊరికే మకాం మార్చాడు. ఆ రసికుడు అంతటితో ఆమెను వదలక ఇక్కడికీ దాపురించాడు. తరువాత జరిగిన చరిత్ర క్లుప్తంగా చెబుతాను. రమలాదేవి చేతికందిన డబ్బు, దస్కం, నగలు తీసుకొని అతనితో ఉడాయించింది. యువరానర్! లాండ్ ఆఫ్ సీత, సావిత్రి అని పేరు మోసిన దేశంలో ఇలా జరగటం దారుణం అనక తప్పదు. చట్టరీత్యా భర్త ప్రాణాలతో ఉండగా మరో పెళ్ళి చేసుకున్న స్త్రీకి ఏడేళ్ళు కఠిన శిక్ష. ఇంకా ఆ పెళ్ళి జరగలేదు. ఇప్పటికీ మించిపోలేదు..'

కథ చెబుతున్న సుబోధ్ గొంతు తడారిపోయింది. రొప్పు ఆపుకొని ఒకగ్లాసు నీళ్ళతో గొంతు తడుపుకున్నాడు.

కాని మా ఉత్కంఠత అంతటితో ఆగలేదు. 'ఇంతకీ రమల ఏమంటుంది?' అన్నాం.

'ఏమంటుంది. గురుపదతో తనకు పెళ్ళి కాలేదంటుంది.' అన్నాడు సుబోధ్.

'అమ్మ బాబోయ్. పెళ్ళైతేనే సరికాదు. గట్టి సాక్ష్యం కూడా ఉండాలన్న మాట. లేకపోతే చేసుకున్న భార్య ఏనాడయినా నిన్ను చేసుకోలేదు పోవయ్యా అంటుంది. అందులో మనం పెళ్ళ

తతంగం

[illegible] బిటిష్ లా: [illegible] [illegible].' తన భయాన్ని బయటపెట్టాడు దావరి.

'ఈ కేసు కన్ఫర్మ్ గాలు నడిపేస్తు ఉంది. ఏరోజు వార్తలు ఆరోజు తెలుతాగా.' హామీ ఇచ్చాడు సుబోధ్.

ఇక అంతా భోజనాలకు లేచాం. రమలాదేవి అప్పుడే భోజనం చేయడం మొదలెట్టింది. ఆమె ముఖం చూస్తే రోజంతా కోర్టులో నాటకం ఆడి వచ్చిందని ఎవరూ చెప్పలేరు.

పాపం, గురుపద మాతో వచ్చి కూచున్నాడు. మొహం వాడిపోయింది. అతన్ని చూస్తే జాలే స్తుంది.

'ఇక్కడెన్నాళ్ళుంటారు?' అని అడిగాను ఏమీ తెలియనట్టు.

గురుపదబాబు డైరీలో లెక్కలు రాస్తూ, 'అంతా మా బాస్ ఇష్టాన్ని బట్టి నడుస్తుంది.' అన్నాడు.

మర్నాడు సాయంత్రం దావాహార్తలు తెచ్చాడు సుబోధ్.

'పురోహితుడు లేకుండా వచ్చిన వివాహ స్థలం అంతా పూర్తి నుప్పినట్టు చెప్పాడు. నవ్వకే చెల్లిపోయాడు. రమల ఏ రంగు చేసి కొట్టింది

చెప్పాడు.'

'మేం వెళ్ళేలోగా తీర్పు వస్తుందో —' [illegible] వాపోయాడు [illegible]

'తీర్పు కూడా అయిపోయింది. జడ్జి వయసులో చిన్నవాడయినా ఆడవాళ్ళ మాటలకు మోసపోయే ఘటం కాదు. ఈ రోజు వరదబాబు భలే సాక్ష్యాన్ని తెచ్చాడు. కలకత్తా నుంచి నితాయి సిధూఖాన్ గారి దర్బాన్, రమలాదేవి పని మనిషి వచ్చారు. వాళ్ళు చెప్పిన కథ వింటే చెవుల్లో దూది పెట్టుకోవలసిందే! గురుపద ఆఫీసు వ్యవహారాల మీద పగలంతా బయట తిరుగుతూ ఉంటాడు. భార్య వంటరిగా ఉంటుందని సంగీతం నేర్పించాడు. సంగీతం మాస్టారికి వేళా పాళా లేదు. రోజుకు రెండుమూడు సార్లు వస్తూ ఉండేవాడు. ఒక అయిదునిమిషాలు సుస్వరం ఆరువు వినిపించేది. తరువాత... రమ, రమ... ఏ పాట చెప్పగలం. మాస్టారు చాలా పేటకి బయటికి వస్తుండేవారు.'

'రమల ఆఖరు అస్త్రం ప్రయోగించింది. కోర్టులో పెద్దగా వెక్కి వెక్కి ఏడుస్తూ 'గురు బాబూ నాకు [illegible]. [illegible] నీకు కాలేదు.' అంది.

వరదబాబు [illegible] నవ్వాడు. 'యువర్ ఆనర్! వాళ్ళయింటు రమల అపరాధాన్ని క్షమిస్తున్నాడు. అతగాడు విడాకులు కూడా కోరటం లేదు. తన భార్య తనతో ఉంటే చాలంటున్నాడు.'

'తథాస్తు' అన్నాడు జడ్జి. సుబోధ్ ఈ కథ ముగించాడు. ఆరోజు డైనింగ్ రూమ్‌లో రమల కనిపించలేదు. భోజనం తన గదికే తెప్పించు కుందని మేనేజర్ చెప్పాడు.

గురుపద తల వంచుకుని ముద్ద మింగుతున్నాడు. అతను మర్నాడు వెళ్ళవచ్చు.

'గురు బాబూ! మీ సుచరిత్ర విన్నాం. మీరెందుకు ఆమెను క్షమించారు? మీ సహనానికి మా అభినందనాలు ...'

గురుపద బాబు సమాధానం చెప్పలేక గొంతులో ఉన్న ముద్ద గుటుక్కున మింగేశాడు.

సరిగ్గా అదే సమయానికి రూత్, హరిసత్య లోపలికి రావటం వల్ల కరుణాకేతన్ కథ ముగించేశాడు. అందరికీ గుడ్‌నైట్ చెప్పి రూత్ వెళ్ళిపోయింది.

'ఏమిటీ కథ? రమల పేరు వినిపించిందే!' ఆశ్చర్యంగా అడిగాడు హరిసత్య.

'సతీ రమలాదేవి కథ విని పావనమైపోయాం. పాపం గురుపద సింహం ఈ క్షణాన ఏ కష్టాల్లో ఉన్నాడో... !'

'గురుపద అంటే నితాయి సాధూఖాన్ గారి గుమాస్తా కదూ?'

'అవును.'

'అయితే సిధూఖాన్ రమలను లొంగదీసుకున్నాడన్న మాట! అన్నంత పనీ చేశాడే!' హరిసత్య నుదురు ముడతలు పడింది.

'అంటే..!?' అన్నారంతా.

'అవును. పాకిస్తాన్ నుంచి శరణార్థిగా వచ్చిన రమల మేనత్తకు డబ్బు యిచ్చి కొన్నాడు ముసలి నితాయి సాధూఖాన్. వయసులో ఉన్న అమ్మాయి పెళ్ళి పెటాకులూ లేకుండా అతగాడికి వుంపుడు కత్తెగా ఉండలేక పోయింది. తనకు కాకుండా పోతుందన్న భయంతో ఈ తతంగం జరిపించాడు నితాయి.'

'మరి ఈ గురుపద అగ్నిసాక్షిగా పెళ్ళాడిన భర్త కాదా?'

'అగ్నిసాక్షి కాదు, చట్టుబండలు. గురుపద నితాయి సాధూఖాన్ నమ్మిన బంటు. అటువంటి గుమాస్తాలు, మునీంజీలు, కాషియర్లూ ఒకరిద్దరు లేకుంటే ఈ పెద్దమనుష్యుల వ్యవహారాలు సాగవు మరి. గురుపద బాబూ లాంటి వ్యక్తులే బినామీదార్లుగా ఉంటూ వుంటారు. టాగూరూ, గాంధి పుట్టిన ఈ గ్రేట్ కంట్రీలో బినామీ ద్వారా పొలాలు, మేడల్లాంటి స్థావరాలే గాక అస్థావరాలు (జంగమములు) అయిన స్త్రీలను కూడా కైవసం చేసుకోగలుగుతున్నారు.' ●

దాక్టర్ శకుస్త

రక్తనాళాలు ఉబ్బితే?

రక్తనాళాలు ఉబ్బితే ఎంతో ఇబ్బంది కలుగుతుంది. పైల్స




(మొలలు) కూడా రక్తనాళాలు ఉబ్బితే వచ్చేవే. వీటికొక కొత్తరకం మందు వాడుతున్నారు.

ఈ మందు ఒక విటమిన్. దీనిని సి-4 విటమిన్ అంటారు. ఈ విటమిన్‌ని ఇంజక్షన్‌గా గాని మాత్రలుగా గాని పుచ్చుకోవచ్చు. 272 మందికి వాడగా 124 మందికి బాధ అసలేపోయింది. కొందరికి కొంతకాలం మాత్రమే ఉపశమనం కలిగింది. మిగతా వారికి అసలే గుణం కనిపించలేదు. ఇంజక్షన్ వాడితే అధిక గుణం కనిపించింది.

ఇది ప్రపంచం అంతటా విరివిగా అమ్మబడుతున్నట్లు కనిపించదు. కాని, త్వరలో అందరికీ అందుబాటులో ఉంటుందని ఆశించవచ్చు.

హెచ్. ఎల్. హార్వెన్‌సెన్
(కాపీరయిటు)



లోకంలోని మానవులు సంసారబంధ విముక్తులై తరించడానికి ఉండే మార్గాలు మూడు ప్రసిద్ధంగా వున్నాయి. భగవద్గీత ఈ మార్గాలను గురించే వివరంగా చెప్పింది. అవి – భక్తి, జ్ఞాన, కర్మ మార్గాలు. ఈ మూడిట్లోనూ భక్తిమార్గం చాలా సులభమైనది. ఎందుచేతనంటే — జ్ఞానానికి బుద్ధి వైశారద్యం అవసరం. కర్మలను నిర్వహించడానికి దైహికమైన శక్తి. భక్తికి యీ రెండూ అవసరం లేదు. భగవన్నుతి, శ్రమ అక్కరలేకుండా భగవంతునిమీద కీర్తనలు పాడడమూ చాలును.

కొందరికి యిదికూడా శ్రమగానే తోచవచ్చు. భగవంతుణ్ణి స్తుతించడానికీ, ఆయనపై పాటలు పాడడానికీ కొంత ఓపిక వుండాలి. అట్టి ఓపికలేని వాళ్ళకి వేరే గతి లేదా? అని అంటే ఉన్నది. అదే శరణాగతి; ప్రపత్తి పద్ధతి. ఈ మార్గం అశక్తులైనవారు తరించడానికి సులభోపాయమని విశిష్టాద్వైత మతప్రవర్తకులు శ్రీ రామానుజాచార్యులవారు బోధించారు. ఈ మార్గాన్ననుసరించి 'అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం మమ' అని భగవంతుణ్ణి శరణాగతి పొందితే చాలును. మానవులు తరించగలరని ఆయన బోధించారు.

ఈ విషయంలో శ్రీరామానుజులవారు చెప్పిన శ్లోకాలు బాగుగా గమనించదగినవి.

'సర్వధర్మాంశ్చ సంత్యజ్య
సర్వకామాంశ్చ సాక్షరాన్,
లోక విక్రాంత చరణౌ
శరణం తేఽవ్రజం ప్రభో!'

ప్రసన్నుడైన భక్తుడు భగవంతుణ్ణి ప్రార్థించే రీతిని యీ శ్లోకం తెలుపుతున్నది. 'ఓ ప్రభూ! నేను అన్ని ధర్మాలనూ విడిచిపెట్టాను ఫలాపేక్షగల కోరికల నన్నిటినీ మానుకున్నాను ఇలాచేసి (మూడు) లోకాలనూ ఆక్రమించివున్న నీ పాద ద్వయాన్నే శరణు చొచ్చినాను' అని యీ శ్లోకం అభిప్రాయం.


'తవానుభూతి సంభూత
ప్రీతికారిత దాసతామ్,
దేహి మే కృపయా నాథ
న జానేగతి మన్యథా'

'ఓ ప్రభూ! నన్ను కృపతో చూడు. నీవు నన్ను నీ దాసుడుగా వుండడానికి కటాక్షిస్తే ఎంతో సంతోషంతో నిన్ను సేవిస్తూ ఆనందానుభూతిని పొందుతాను. నీవు తప్ప నాకు మరొక దిక్కులేదు' అని దీని భావం.

'సర్వావస్థోచితాశేష
శేషతైక రతి స్తవ,
భవేయం పుండరీకాక్ష
త్వమేవైవం కురుష్వమాం'

"పుండరీకములవంటి కన్నులు గల ఓ దేవా! సర్వావస్థల యందున్నూ అర్హాములైన నీ సేవలయందే నాకు ఎక్కువ ప్రీతి వున్నది. నాకు కావలసింది నీ సేవయే. నేను నీ సేవ చేస్తూ, నీమీదనే ఆధారపడి వుండేటట్లు అనుగ్రహించు' అని దీనివల్ల గ్రహించవలసి వున్నది. తనకు సేవచేసే సామర్థ్యం లేదనీ, ఆ శక్తిని కూడ యివ్వవలసిన బాధ్యత భగవంతునిదే అనీ ప్రాధేయపడడం కూడా ఇందులో స్పష్టమవుతూ వున్నది.


అన్ని విధాలా అసమర్థుడైన దాసునికి శరణాగత రక్షకుడైన భగవంతుణ్ని శరణు వేడడమే తరుణోపాయమని తెలుసుకోవాలి.



పరివిష్వం

సీరియల్

శిఖా వెంకటరమణ



జరిగిన కథ

జయ మేనమామ కొడుకు కాళిదాసు. చదువుల కోసం ఏ(ద్రాసుకి వస్తారు. అక్కడ జయకి సాంబ కనిపిస్తాడు. సాంబు జయని గుర్తు పడతాడు గాని జయ సాంబుని ఎరగనంటుంది. సాంబు కాళిదాసుతో తన కథ చెబుతాడు. జయ సాంబుని గుర్తుపట్టినట్టు చెబుతుంది. మార్గరెట్ సాంబుని (పేమించిన వ్యక్తి. ఆమెకి జయ అంటే గిట్టదు. మార్గరెట్ సాంబుచేత తిరస్కరింపబడి స్వదేశానికి వెళ్లిపోతుంది. కాళిదాసు భారతి భార్యాభర్త లవుతారు. జయ గర్భవతి అవుతుంది. కాళి సాంబు కోసం వెతుకుతాడు. అతను దొరకడు. జయ కాళిదాసు కొడుకునే తన స్వంతకొడుగ్గా పెంచుకుంటుంది. ఫిల్లి పెళ్లిచేసుకోవాలన్న అభ్యర్థనని జయ కొట్టిపారేస్తుంది. రఘురాం నిజంగా జయ కన్న కొడుకే అని తెలుసుకుని భారతి కుమిలిపోతుంది.

11

తన కోసం చాలా రోజులుగా కేటాయించబడిన ఆ (ప్రత్యేకమైన గదిలో రివాల్వింగ్ కుర్చీలో కూర్చుని పైన (వేలాడదీయబడిన శ్రీ వేంకటేశ్వరస్వామి వారి పటాన్ని తిలకిస్తూ చి(తంగా జరుగుతున్న విచి(త్రాలకి సమాధానం తెలియక ఉపాధ్యాయుడివైపు చూసే విద్యార్థిలా కూలబడిపోయి, దిగాలుగా కళ్లు మూసుకున్నాడు కాళిదాసు. తలుపులు విసురుగా తోసుకుని యెదురుగా నిలువెత్తు మనిషి నిలువెల్లా వు(దేకంతో వూగిపోగా (ప్రశ్న వేశాడు 'మీరు నా తం(డి కాదుట అవునా?'

కళ్లు తెరిచిన కాళిదాసు నోరు పొడారిపోయింది. యెక్కడి రక్తం అక్కడే గడ్డకట్టుకు పోయినంత మనో వేదన అనుభవించసాగాడు. కూడదీసుకున్న పదాలతో అడిగేడు 'అలాగని యెవరన్నారు?'

'మీ కొడుకు'

కంక(రాయి రువ్వుమని గురిచూసి కణతకి తగిలినట్లయింది. కాళిదాసు యింటిల్లిపాది యెదుటా తెలిసో, తెలియకో చేసిన నేరానికి దోషిగా నిలదీయబడుతున్నాడు.

'నిన్ను నేనెప్పుడైనా అలా చూశానా రఘురామ్'

'అందుకే అడగవలసి వచ్చింది.'

'నిన్ను నా రక్తంలో రక్తంగా (ప్రాణంలో (ప్రాణంగా చూడడం నా తప్పిదం అంటావా?'

'హుఁ' వె(ర్రి నవ్వు ఒకటి విసిరేశాడు రఘురామ్: 'భలేవారే. మిమ్మల్ని యెత్తి చూపించాలనీ, నా (బతుక్కి లోపం వచ్చిందనీ నేను అడిగిందుకు రాలేదు. దయాదాక్షిణ్యాలని మరుగుపరుచుకునే (ప్రయత్నంలో యెందుకిలా పప్పులో కాలు వేశారు? మీరు దాచ దలుచుకున్న పచ్చి సత్యం ఈ విధంగా యేదో ఒకనాడు బయల్పడుతుందని వూహా మా(త్రంగానైనా తోచింది కాదా'

'పదుగురిలో నన్ను గురించి ఘనంగా పరిచయం చేశారు. అందుకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. చదువుకున్న మీరు నా (బతుకు నెందుకింత అపహాస్యం చేశారు. మీకు వల్లగాని పక్షంలో (ప్రపంచంలో అనాధా(శమాలకి లోటు లేదే అక్కడ వదిలేయక పోయేరా నన్ను. తం(డి లేకుండా పుట్టినందుకు నేనీ భూ(ప్రపంచంలో యెంతటి శిక్షని లనుభవించాలో మీరు ఆలోచించలేదా'

'............'

'మాట్లాడరేం సర్'

'సర్', కాళిదాసు కనుబొమ్మలు పైకెగరవేశాడు. తను వక్కాణించి కాదని కప్పిపుచ్చే సమయం దాటి పోయింది. యిన్నేళ్లూ ఆర్జించిన కీర్తి (ప్రతిష్ఠలు అగ్నిహో(త్రంలో ఆజ్యం పోసిన చందాన ఆహుతి కాసాగేయి. ఈనాడీ కు(రకుంకల్ని నోరు మూయించి, మూల కూర్చోబెట్టాలన్న తలంపు తలవంపులు కలుగచేసింది. యిద్దరికి యిద్దరే యెదిగి పోట్టేళ్ల మాదిరి మదించి 'ఢీ' కొంటూంటే తాను సమాధానం లేని (ప్రశ్న అయేడు.

ఈ పరిస్థితిలో ఆయనే వుంటే ఓ మాదిరి దారి కనిపించకపోయేదా అన్న ఆలోచన అమావాస్యనాటి మిణుగురు

పురుగులా క్షణం దోబూచులాడి అంతరంలోని అనంత మేధలో అయిక్యం అయిపోయింది. అతను నిర్విణ్ణుడై పోయేడు. నిర్వేదం ఆవహించగా రెండుచేతులా తల పట్టుకుని కళ్ళు మూసుకున్నాడు.

'ఇన్నాళ్ళూ నన్ను చేరదీసి పెంచి పెద్దచేశారు. అందుకు నేను ఋణపడే వున్నాను. నా బ్రతుక్కి కారణభూతుడైన ఆ పెద్ద మనిషిని కలుసుకోవాలి. అది సాధ్యం అవుతుందని నాకు తెలుసు. యేదో నమ్మకం యిమమడించిన వుత్సాహం అవుతోంది. మీరు నన్ను ఆపలేరు. నేను యీ యింటికి దూరంగా వెళ్ళిపోతున్నాను'

రఘురావ్ వెనుతిరిగి కాలు బయటికి మోపాడు. భారతి అంగల్ని రెండేసిగా వేస్తూ వచ్చేసి కొడుకుచుట్టూ చేతులు వేసి వాడి వక్షస్థలంమీద తనే వాలిపోయి 'బాబూ' అంటూ గావుకేక పెట్టింది. అతను నిర్లిప్తంగా ఆ తల్లి కళ్ళలోకి అరసెకెండు చూశేడు.

'నేను నిన్ను కన్నానురా బాబూ. నువ్వు నా బిడ్డడివి. ఈ చేతుల్తో వుచ్ఛమూ, నీచమూ యెంచక పెంచేను. నా రొమ్ముల మీద నిర్దయగా గుద్దేసి వెళ్ళిపోకు. యెవరూ మన బంధాన్ని కాదనలేరు. నీకు గుర్తులేదూ యెలా చూశేనో'

రఘురావ్ హృదయాన్ని జాలి ఆవరించసాగింది. అతను దాన్ని బలవంతంగా ఒక్కతోపు తోశేడు! 'పీల్లోడు' పైకి ఆ మాటల్ని అవేసి 'తల్లిని వదిలించుకోబోయేడు.

'నా కళ్ళల్లో యినపసూదులు గుచ్చకు నాయనా. ఈకళ్ళు రెండూ నన్ను విచలితని చేశాయి యిన్నాళ్ళూ. నేను ఆ జ్వాల నిప్పుడు భరించలేకపోతున్నాననుకున్నాను. వాడు వెళ్ళిపోయేడు. కన్నకొడుకుని కాదనగలను కానీ నిన్ను నేను వదులుకోలేను తండ్రీ. ఈరెండూ కళ్ళూ నన్ను మభ్యపెట్టాయి యిన్నేళ్ళూ. యిప్పుడు నన్ను పూర్తిగా అగాధంలోకి దించేసి గుడ్డిదాన్ని చేయకు. నాదగ్గర వుండిపో. సంఘానికి సంజాయిషీ నేను చెప్పుకుంటాను.'

రఘురావ్ క్షణికం పరికించేడు. ఆవిడ కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నది: అతను మాట్లాడక తప్పదు కనుక మాట్లాడేడు: నన్ను క్షమించమ్మా నేను దురదృష్ట

పరాత్పరుని. పతితకి పుట్టాను. మాలు వచ్చేటముందిన ఆవిడ వాళ్ళో యెందుకు పెరిగానా అన్నదే నాబాధ. మీ రెందుకు చేరదీశారు. ఈ పనులని పరోక్షంగా మీరు ప్రోత్సహిస్తున్నారా. నలుగురుకీ తెలిస్తే దిగ్రేట్ కాళిదాసు గారు...యేమైపోతారో ఆలోచించేరా'

'నాయనా' భారతి కంఠం రుద్ధమై పోయింది: 'నీకు దేనికిబాబూ ఆయనమీద



కక్ష. అసలువిషయం నీకు తెలుస్తే యిలా అంటావా'

'నేను తెలుసుకోవాలనుకోవడం లేదు. నాజన్మకి కారకుడైనవాడు పెద్దడాక్టరు. అతన్ని కలుసుకుని నిజాన్ని కక్కించాలి. అంతవరకూ నాకు మనశ్శాంతి వుండదు.'

'నువ్వు వెళ్ళిపోకు నువ్వే వెళ్ళిపోతే ఈ సత్యం నలుగురుకీ యిప్పుడు తెలుస్తుంది. యిక్కడే యీ యింట్లోనే

[illegible] అన్వేషణ ప్రారంభిస్తూ 'పీల్లోడు'

భారతి గుండెలు బాదుకుని యేడవ సాగింది. తన పెంపకాన్ని చిలవలు పలవలుగా వర్ణించింది. తన నిర్లక్ష్యానికి క్షమాపణ కోరుకున్నది. కన్నతల్లిగా కాకపోయినా పెంచినతల్లిగా ప్రేమని తెంపుకోవద్దని బ్రతిమాలుకున్నది. రఘురావ్ తల దించేసుకున్నాడు. సంఘం పదికోట్ల గొంతుకలతో అతన్ని వేలు రొత్తిచూపిస్తున్నది. చెవులు చిల్లులు పడిపోయేవిధంగా అపహాస్యం చేస్తున్నది. తల విదిలించేడు అతను ఆ భావం చెదిరిపోవాలనే తలంపుతో. కానీ సాధ్యం కాలేదు.

కాళిదాసు కంటి వెంటనీరు తొణికిసలాడి ధారకాసాగింది.

అంతవరకూ ఉగ్గబట్టి అరచేతిలో బిగించుకున్న ధైర్యసాహసాలు ఆ మాత్ర

[illegible] అర్థంగా [illegible] గానే కెవ్వున కేకవేసి ఆవిడ రొమ్ముల్లో తలదూర్చి బావురుమని విలపించసాగేడు: 'నన్ను ఆవిడ కవి యేం నిర్వాకం చేసింది. బాసటగా నిలుచుంటానన్న పెద్దమనిషి పిరికిగా పారిపోతే బలవంతంగా ప్రాణం తీసుకోలేక పోయిందా. నన్ను అనాథగా, తండ్రి లేకుండా పతితకి పుట్టానన్న నిందతో యెందుకీ నాటకం ఆడింది. ఒక బియ్యపుగింజ నన్నాహుతి చేయలేక పోయిందా. సంఘం కళ్ళకి కాటుకపూసి యెందుకీ కృతిమ బ్రతుకుని వెళ్ళదీయాలను కున్నారు [illegible]'

'ఒద్దు రఘూ నువ్వనవలసిన మాటలు కావివి. నా తండ్రివిగా నీకు నిజం తెలియదు. మీ అమ్మ అంత చరిత్రహీన కాదు. ఇప్పుడు నీచేతే అనిపించుకోవడం విన్నదంటే ఆవిడ బ్రతకదు. నా తండ్రివి నువ్వు...నాబంగారు కొండవి' అర్థంలేని మిథ్యావస్థలో భారతి అతన్ని పొదివి పట్టుకుంది.

అతను ఆ బంధాల్ని విదిలించుకుని వడివడిగా దూరం అయేడు కనుమరుగయ్యే కొడుకునిచూసి పెంచిన తల్లితండ్రులతో బాటు కన్నతల్లి కడుపు చెరువుకాగా దుఃఖభారంతో కృంగిపోసాగింది.

*　　　*　　　*

నవరసాలొలికించు నగరాలు - స్టేటిలో హైద్రాబాద్ మహానగరం ఒకటి. లలిత

పరిశిష్టం

కళలకి ప్రోత్సాహం వున్నా లేకపోయినా విషా కలిగించే పానీయాలకీ, మత్తులలో ముంచెత్తించి మరులుగొలిపే శృంగార నాయికలు మాత్రం మూసీ ప్రాంతంలో అప్పుడప్పుడు యెదురుకావడంకూడా కద్దు. రఘురామ్ చేతనున్న సర్టిఫికేట్లు పదిలంగా దాచుకుని అందినరైలు యెక్కగా అది భాగ్యనగరాన్ని ఒడ్డారిసి ఆగిపోయింది. ప్లాట్‌ఫారమ్ బయటికి వచ్చేక అతను జేబులు తడుముకున్నాడు. నిన్నటిరోజు వుదయం పేరు ప్రఖ్యాతులకు లోటులేని కాళిదాసుకొడుకు. యివాళ్టిరోజున చేత వంద రూపాయలు తప్ప యే కాకిగా నే హైద్రాబాద్ పురవీధుల్లో నిలబడిపోయేడు. ఒక్కసారి వెనుతిరగాలన్న తలపు కడుపులో దేవినట్లే అయింది. అనామకుడిగా స్వశక్తిమీద తానుకూడా మరో కాళిదాసు కావాలన్న పట్టుదల వుగ్గపోస్తూ జీర్ణం, జీర్ణం అంటోంది. హృదయం ఆయత్తపడి తన్ను కన్న తల్లిని కలుసుకో లేదన్న కుమిలింపు చితాభస్మంపై కాలు మోపినట్లు మథనపెట్టింది. 'యెందుకిలా వచ్చేశావు ? యిక్కడెవరున్నారు ? నీ బ్రతుకు తెరువు మార్గం నీకు తోచే విధానం కూడా లేదే?', అన్న ప్రశ్నలు వూక వుమ్మడిగా పోగై పంటచేలను మదపుటేనుగులు త్రొక్కినట్లు చిందర వందరగా రానాగేయి. 'నా బ్రతుకు నేను బ్రతికి తీరగలను', అన్న ధీమా తలెత్తి సవాల్ చేయసాగింది. అతను నాంపల్లి స్టేషన్‌లో దిగి బయటకు వడి వడిగా వచ్చేశాడు. 'సాబ్ రిక్షా హోనా క్యా' రిక్షా వాళ్ళు బిల బిలమంటూ చుట్టేశారు. 'ఒద్దు', ముక్తసరిగా సమాధానం యిచ్చి బయటపడ్డాడు. కాళ్ళు గమ్యం లేకుండా తిరగగలిగినా కడుపులో నకనకలు బయలుదేరి పట్టుదలని సడలించే యత్నం చేయనారంభించేయి. పంపు దగ్గర నీళ్ళు తాగి క్షణికం ఆలోచించేడు. 'నిజమే నేనెందుకలా చేయకూడదు', అనే తెగింపుకు వచ్చేసి ధైర్యం దొరకబుచ్చుకున్నాడు. రాత్రివరకూ బజార్లు తిరిగి తిరిగి మెహందీ ప్రాంతంలో ఆగిపోయేడు. వాకిలి తెరిచి స్వాగతం పలికే చిలుకల వలపు పిలుపులకు తల వాల్చి 'వ్రూ' కొట్టేడు. గానా బజానా దిట్టంగా కప్పు గోడల్ని పెరికి వేస్తున్నాయి. అందాలు తలదన్నే అపరంజి బొమ్మలు అతనికి సేవ చిత్తగిస్తున్నాయి. కాకడా మల్లెలవానా, కారాకిళ్ళీల ఘుప్పుమన్న మత్తు కంపులకు ముక్కుపుటాలు బద్దలౌతున్నాయి. గాజుపాత్రలో బంగారం రంగు పానీయం అతని నోటికి అందించింది వో పన్నెలాడి. అతను పెదాలని ఆన్చి చవి చూస్తున్నవాడల్లా క్రమేపీ స్వాహా చేయసాగేడు. కళ్ళు బైర్లు కమ్మేసినట్లుకాగా అనంతాకాశంలోకి యెగిరిపోయే విహంగంలా తేలవేశేడు కళ్ళని. కడుపులో చిత్రంగా పెట్రోలు పోసి వెలిగించినంత తపన. గొంతులో మంట. అతను పట్టు తప్పి తూలిపోతూ సుందరాంగి గదిలోకి దారి తీశాడు. వలపులొలికించే కులుకులాడి యేమో చెప్పబోయి చెవి ప్రాంతాల పెదాలు నాన్చింది.

రఘు మైకం వున్నట్లుగానే ఛీత్కారం చేశాడు. ఆ వూపుతోపుకి తలుపు తగిలి కెవ్వుమనబోయి నోరు నొక్కుకుంది. 'నాచేత చస్తే ఆ పని చేయించలేవు', ముద్దగా వున్నా ఆ మాటల వెనుక దృఢమైన కరుకుతనం వజ్రసంకల్పం మాదిరి పని చేసింది. అతను ఆ మైకంలోనే త దిమ్మెరబోయే మత్తు వాసనలకి శిరసు వాల్చేశాడు.

మైకం వదిలి తెలివి వచ్చేసరి

సెలవుల్లో తీరిన కోరిక...





INTERPUB GP 17 TEL

పరిశిష్టం

పన్నెండు గంటలు దాటిపోయినట్లు ఠాణాలో గంట ఠంగుమన్న శబ్దం వినవచ్చింది. అతను అడుగులో అడుగు వేసుకుంటూ గడప దాటి. ఆ పొలిమేరలు దాటాలన్న నిశ్చయానికి రాగానే పరుగు లంకించుకున్నాడు. నాంపల్లి స్టేషన్‌వరకూ వచ్చేక గాని అతని మనస్సు కుదుట పడలేదు. 'నువ్వు పతిత బిడ్డవి. యీ రాత్రి నీ పవిత్రత యేమైపోయిందనుకున్నావు. వివేకం మేలుకొనకపోతే నీ తల్లి యీనాడున్న మనిషితో సంబంధం పెట్టుకుని యేమోహంతో ప్రపంచానికి సంజాయిషీ యిచ్చుకునే వాడివి?' అంతరాత్మ పొంచివుండి వీలు చూసుకుని చెడా మడా చీవాట్లు పెడుతోంది తల్లి బ్రతుకుని కడిగిపెట్టిన అతడు అంతరాత్మకి క్షమాపణ చెప్పుకోసాగాడు.

హైదరాబాదు, సికింద్రాబాద్ మొత్తం కాళ్లరిగే విధంగ తిరిగి పేరు ప్రఖ్యాతు లార్జించుకున్న డాక్టర్లందరి దగ్గరా తండ్రి లాంటి ఆయన ఫొటో తీసుకువచ్చి విఫల ప్రయత్నం చేశాడు యే ఒక్కరూ అతని జాడ ఆ బాబుకి జాబువారీ కాలేకపోయేరు. యెండ చుర్రుమంటూంటే, మొహం గీసిన కంద దుంప మాదిరి కమిలి పోగా కడుపులో దిగులు రెట్టింపు అవుతున్న సమయాన అతను కాళ్లీడ్చుకుంటూ భవిష్యత్‌కి పునాదిరాళ్లు వేసే ప్రయత్నంలో స్థిర నిర్ణయం చేసుకోసాగడు. సికింద్రాబాద్‌లో రైలు యెక్కి నిశ్చింతగా, ఠీవిగా, దర్పంగా ప్రయాణం సాగించేడు. పరువు, ప్రతిష్ఠలతో బ్రతకాలనే తలపు చెక్కు చెదరని ఆత్మవిశ్వాసంగా అతనికి జీవంపోసి ప్రాణం నిలబెట్టింది. టిక్కెట్టు కొని దారి తెలియకపోయినా తెగింపుతో అతడు కాకినాడ వైపు బయలుదేరాడు.

మరునాడు మధ్యాహ్నం సామర్లకోటలో ఆగి చుట్టూ చూశాడు. అతనికి పరిసరాలు పూర్తిగా కొత్త, కాళ్లీడ్చుకుంటూ నలుగురినీ అడుగుతూ ఘంటసాల వారి వీధివైపు ప్రయాణంఅయేడు. అక్కడచేరిన నలుగురినీ ప్రశ్న వేశాడు. దానికి సమాధానం రాలేదు. మేమూ కొత్తగా వచ్చేం మాకు తెలీదు,' అన్న వ్యక్తులే.

చివరికి వేసారి పోయిన అతడు నెమ్మదిగా కొంచెం వీధివైపు మళ్లి వృద్ధాప్యం మీదపడగా భగవంతుడి పారాయణ చేస్తున్న ఆయన్ని ప్రశ్నించేడు: 'యిక్కడ కొన్నాళ్ల క్రితం డాక్టరు రాజశేఖరంగారు వుండే వారు. యిప్పుడు వారెక్కడ వుంటున్నారు?'

శతవృద్ధు ఆ మాటలు విని కళ్లు చిట్లించి సూర్యకాంతిలా వెలిగిపోతున్న రఘురామ్‌ని నిలువెల్లా పరికించి: 'నువ్వు వారికేమవుతావు బాబూ,' అన్నాడు వణికే స్వరంతో.

'నేను...,' క్షణం ఆలోచించి అన్నాడు రఘురామ్: 'నా పేరు రఘురామ్ అండి. ఆయన దయాత్ములూ, ధర్మపరాయణులనీ విని వచ్చేను. పై చదువులు చదవాలని కోరికగా వున్నది తాతగారూ. యిప్పటికి నాలుగురోజులుగా భోజనం లేదు,' చివరి మాటలంటూంటే అతని కళ్ల వెంట నీళ్లు తిరిగేయి దయార్ద్ర హృదయులైన ఆయన గుళ్లో దాచి వుంచిన ప్రసాదం అతడి చేతిలో పెట్టి విషయం పూర్తిగా అడిగేరు. రఘురామ్ అంతకు మించి సమాధానం యివ్వలేదు.

వృద్ధుడు పెదవి విప్పి దీర్ఘంగా నిట్టూర్చేడు. ఆ వేడిగాలికి ఎదిగి పండిపోయిన గెడ్డం వూగిసలాడింది: 'వాళ్లు యిప్పుడు యిక్కడ లేరు బాబూ'

'మరెక్కడ వున్నారు?'

'రాజేశ్వరం బాబు పోయేక వాళ్లంతా.'

రఘురామ్ యిక ఆపైన వినిపించుకో లేదు. అతనికా ప్రసక్తే అనవసరంగా తోచింది. తన తల్లి తప్పుని యెత్తి చూపించిన ఆ మొదటి వ్యక్తికి తన పుట్టుపూర్వోత్తరాలు బహిరంగంగా వెల్లడీ చేసి తన తల్లి యే విధంగా నరకయాతన అనుభవించిందో తెలిసి వచ్చేట్లు చేయా లనుకున్నాడు. కాని ఆ మనిషి ఈ భూమ్మీదే లేడని తెలియగానే హతాశుడై పోయేడు. పగా, ప్రతీకారం చల్లారి పోయేయి. దారితెన్నూ లేని అతని ఆలోచనలు క్రమంగా గుంటూరు వైపు మళ్లేయి.

* * *

రాజ్యలక్ష్మి పసుపులూ, కుంకుమా పెళ్లికోసం దంపిస్తోంది. వాకిట్లో తూలిపోతూ నిలబడిపోయిన రఘురామ్‌ని

చూడగానే చేతిలో పని అక్కడే వదిలేసి పరుగున ఒక అంగలో మేనల్లుడిని చేరుకుంది. 'యేం బాబూ యిలా చూడు.' అతను చూసే స్థితిలో లేడు. నాలుగైదు రోజులుగా యేర్పడిన ప్రిప్పటా, నీరసం, అభోజనం అతన్ని వశం చేసుకుంది. రాజ్యలక్ష్మి భుజంపైన వాలిపోయేడు.

రెండుగంటల ప్రాంతంలో అతను యిటునుంచి అటు తిరిగి కళ్లు బలవంతంగా తెరిచేడు మంచంమీద బూరుగు దూది పరుపుమీద మెత్తని శయనాగారం మీద మేను వాల్చినట్లు లీలగా తోచగానే, వాస్తవం ఒక పట్టాన అంతు చిక్కలేదు. యెప్పుడు యెక్కడి నుంచి బయలుదేరేడు? యెన్ని రోజులు ప్రయాణం చేసేడు? దుమ్మూ, ధూళి దూసరమైన బట్టలు యెందుకిలా తయారయేయి? కడుపులో కెలికినట్లు ఉహా వేదన యేమిటి? యిప్పుడున్న యిల్లు యెక్కడిది? యెంతదూరం ప్రయాణం చేసేడు?' అన్నీ ప్రశ్నలే.

'లేచేవా. యెంత అలసిపోయేవు? కాఫీ తీసుకో నీకు తెలివి వచ్చేవరకూ యిక్కడే వున్నాను.'

తలెత్తి చూశాడు. ఆవిడ తలగట్టున కూర్చుని క్రాపులోకి వేళ్లు పోనిచ్చి ఆప్యాయంగా స్పృశిస్తోంది. చల్లనివాడిలో తలమార్చి బావురు మనాలన్న కుమిలింపు చిత్రవధ చేయగా నిగ్రహంతో అదిమేశాడు.

'ఇంట్లో చెప్పిరాలేదా ?'

గతుక్కుమన్నాడు క్షణం. అవునని, కాదనీ అనలేని మిథ్యాభావం. కనులెత్తి ఆవిడవైపు చూశాడు. కళ్లల్లో ప్రతిఫలించే నిజాన్ని ఆవిడ గడగడా మంచినీళ్ల ప్రాయంలా చదివేసింది. 'నాన్నకి ఉత్తరం యివ్వనా,'

అతడు ఆవిడ గుండెల్లో తలదూర్చి మెడచుట్టూ చేతులువేసి 'ఒద్దత్తయ్యా' అన్నాడు బలవంతాన గొంతు పెగల్చుకుని,

'యెందుకిలా చేశావు?' అనురాగంతో కూడిన గద్గదాయింపుతో రాజ్యలక్ష్మి అతని వీపు రాస్తున్నది ప్రేమగా.

'అవన్నీ అడక్కు అత్తయ్యా. సత్యం బయట పెట్టాలనే చాలా దూరం ప్రయాణం చేసేను. పగా, ప్రతీకారం తీర్చుకోవాలనే ప్రయత్నంలో కాళ్లరిగేట్లు తిరిగేను. ఫలితం శూన్యం అయిపోయింది. నేను కావాలనుకున్న వ్యక్తి కాలధర్మం చేసేడు. యిప్పుడింక నా అన్వేషణకి ఫలితం కనిపిస్తుందన్న ఆశకూడా లేదు' అంతవరకూ విశ్వప్రయత్నంచేసి బిగబట్టుకున్న దుఃఖం కట్టలు తెంచుకుని వుధృతంగా ఒడ్డొరిసి ప్రవహించే వరద వెల్లువ అయింది. అతను ఆవిడ గుండెల్లోకి బావురుమని వక్షస్థలం అంతా తడిపేశాడు.

ఆవిడకూడా యేడ్చింది. కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న మేనల్లుడిని ప్రయత్న పూర్వకంగా కొది దూరంలో నిలిపి రెండుచేతులూ దోసిళ్లగాపట్టి 'నా బాబువిగా మరి యేడవకు' అన్నది వోదారుస్తూ.

'అత్తయ్యా' రఘురావ్ ఆవిడ కళ్లల్లోకి గుచ్చిచూస్తూ అడిగేడు: 'నీకి విషయం తెలుసా అత్తయ్యా. యెంత దగా పడిపోయేను. కాళిదాసుగారు నా తండ్రి కాదుటగా. మరి నేను పేరుపొందిన డాక్టరుకి పుట్టేనని అన్నారే ఆయన యెవరు? మతిలేనివాడిలా హైద్రాబాద్ సికింద్రాబాద్ తిరిగేను యెవరూ ఆచూకీ చెప్పలేదు ఇంత చదువుకునీ, వయసువచ్చీ పేరు తెలుసుకోకుండా యేం ప్రయత్నం చేశాను చెప్పమ్మా'

రాజ్యలక్ష్మి ఆశ్చర్యంగా చూసింది.


'నేను అనామకుడినత్తయ్యా. మళ్లీ డాక్టరుగారు మిమ్మల్నందరినీ మోసంతో త్రోసేసి ఈ పెళ్లి భూవభోంతరా దద్దరిల్లేట్లుచేస్తే పర్యవసానం చాలా అసహ్యకరంగా వుంటుంది. వేసా... నాకు తగిన సంబంధాలు వేరేవుంటాయి. ఘే పక్క దొరికిన బిడ్డవంటిదో'

రాజ్యలక్ష్మి తాపీగా అన్నది: 'అన్నీ విషయాలూ తెలుసును నాకు. ఆయనెవరో నాన్నగారు చెప్పేరు. కానీ లేదుయిక్కడ మేము అంతగా ఈ విషయానికి ప్రాధానత యివ్వలేదు. నీకు హిమబిందునీ మోహన్‌కి మో... యివ్వాలనే ఆజ్ఞ తిరుగులేనిది. మిగిలిన విషయాలు అప్రస్తుతం.'

'అత్తయ్యా!' ఆశ్చర్యంలో తలమునకలు కాసాగడు రఘురావ్: 'మీ ఔదార్యం నా పుట్టుకని సమర్థిస్తున్నా ఈ... యెంత హీనమైనదీ పాపపు బతుకు. ప్రపంచం వేయి నాలుకలతో విజృంభిస్తూ నన్ను యెగతాళి పట్టిస్తున్నది. నేను పతిత కొడుకుననీ, తండ్రి లేనివాడిననీ యెలుగెత్తి అరుస్తున్నది. నువ్వేం వ్యంజాయిషీ యివ్వదలుచుకుని యిందుకు సిద్ధపడ్డావు?'

'భలేవాడివే. యిప్పుడివన్నీ అనవసరంలే. లేచి స్నానం చేసెరా. యెన్నాళ్లయిందో తిండితిని. మోహం చూడు నీరసంగా పీక్కుపోయింది.'

'నా కిప్పుడేమి వొద్దత్తయ్యా ఈ సంగతి సమాచారాలు మీ క



తెప్పేసి పోయి ప్రక్షాళనం చేసుకుందాం అనుకున్నాను. కానీ...మీకు ముందే తెలుసు నంటున్నారు పరువు — ప్రతిష్ఠలే లేని నాకు మీరంతా ధ్వజం యెత్తుతున్నారు. ఈ పిల్ల బ్రతుకు బజారిద చేయడం నాకు యిష్టం లేదు. నేను వెళ్ళొస్తాను'

'యెక్కడికి?'

'ఆయన యెక్కడున్నాడో కలుసుకొని. మా అమ్మకి మాయమాటలు చెప్పి నమ్మించి మోసం చేసి నేను చిన్నాంగా బయలుదేరగానే పిరికిగా పారిపోయి వుంటాడు. సంఘంలో పరువు — ప్రతిష్ఠలూ, కీర్తికాంక్ష, ధనం అతడిని అష్టకశక్తులతో లాగి వుంటుంది. అమ్మని అన్యాయం చేసిన అతన్ని పట్టుకుని పది మందిలో నా వునికికి అర్థం వుందని నిరూపించుకునే రోజు వచ్చేసింది. యెక్కడున్నా పట్టుకు తీసుతాను'

'యిప్పటికే చాలా ఆలస్యం అయింది. మూగ బాధతో అమ్మ విలవిల్లాడి పోతున్నది. ఆవిడ ఈ లోకంలో వుండగానే నా ప్రతిజ్ఞ నెరవేర్చుకుంటాను.'

'అందుకు తగిన అంగబలం, అర్థబలం వుండాలి రాఘవ్. నువ్వేదో భ్రమలో మిడతలా వూగిపోతున్నావు. నువ్వనుకున్నంత సులభ సాధ్యం కాదు'

'యెందుకని?'

'ఆయనకి యింతవరకూ పెళ్ళికాకుండా వుంటుందనే అనుకుంటున్నావా నీ పిచ్చి గాని. సిరిసంపదలతో, భార్యాబిడ్డలతో సుఖంగా సంసారం చేసుకుంటున్న మనిషిని నడివీధికి ఈడవడం న్యాయం కాదు. అతను విదేశాల్లో వున్నాడు ఆ సంగతి తెలుసా!'

'అమ్మని యింత దగాచేయడం న్యాయం అంటావా?'

'అది ఆవిడ ఖర్మ'

'ఖర్మట ఖర్మ నాన్సెన్స్. నువ్విలా సమర్థించకత్తయ్యా. అందుకే సంఘంలో అవసరాలు తీర్చుకునే అవకాశవాదులు యెక్కువై పోయేరు. అమ్మ యెంత మోసపోయింది. యిన్నేళ్ళు ఒంటరిగా యెంత కృశించి పోయింది. ఆ బాధ యేమిటో అతనికి తెలియ జెప్పాలి. నా కడుపులో రగిలే మంటల్ని ... చల్లార్చుకునేందుకు ప్రతీకారం తీర్చుకోవాలి.'

'పిచ్చివాడివి. మనిషిగా బ్రతకాలంటే కొన్ని లక్షణాలు అలవర్చుకోవాలి రాఘవ్. నాన్నగారు దయామయులు, ఆయన పేరే పెట్టుకుని నీలో ఆయన్ని చూసుకుని మురిసిపోతున్నాం. పగా, ప్రతీకారం వీటికి అతీతులు వారు. నువ్వు మళ్ళీ మరో రాఘవ్‌గా రూపం దిద్దుకోవాలని వుబలాట పడ్డాం. నిన్ను ఆయనంతటి మహామనిషిగా చిత్రించుకున్నాం. ఒక్కసారి తీరికగా ఆలోచించు. నీలో ప్రజ్వరిల్లే మంటల్ని దోహదం చేసుకోకు. యెట్టి వ్యక్తిలో దొరికినంత మంచితనాన్ని గ్రహించి అలాగే నడుచుకో. నీ గొప్పతనం నలుగురూ అనుకునేట్లు చూసుకోగానీ నీ అంతట నువ్వే చెప్పుకోకు. దీనివల్ల నీకు కలిగే లాభం శూన్యం. మీ అమ్మ తప్పు చేయలేదనీ, ఆయన యెక్కడో వున్నాడనీ నాన్నగారు విశ్వసించేరు. మేము అదే నమ్మేం. నువ్విలా చేయడం ధర్మం కాదు.'

'నే నెవర్ని?', అయోమయంలో ప్రశ్న వేశాడు.

'నువ్వు రాఘవరావుగారి మనవడివి. కాళిదాసు కొడుకువి. మరో మాట చెప్పాలంటే చార్టెడ్ అకౌంటెంట్ మాధవరావుగారి అల్లుడివి.'

'అత్తయ్యా' నిలుచున్న ఆవిడ కొంగులో తలదూర్చి పరవశించేడు.

'అవును అత్తయ్యనే', ఆవిడ స్వరంలో నిశ్చలత తాండవం చేయసాగింది.

సాయంత్రం అవుతుండగా వీధిలో కారు ఆగి ఆజానుబాహుడైన మాధవరావు బూట్లు టకటకలాడిస్తూ లోపలికి వచ్చి యెదురుగా ఆసీనుడై వున్న మేనల్లుడివి పరకాయించి చూస్తూ 'హలో,' అన్నాడు

రాజ్యలక్ష్మి ఆయన చేతిలో కోటు అందుకున్నది.

'యేమిటోయ్ గాలి వానా లేని పిడుగులా వూడిపడ్డావ్'

నవ్వి వూరుకున్నాడు.

'చూడాలనిపించిందిట అత్తని. పనిగట్టుకు వచ్చేడు,' రాజ్యలక్ష్మి సమర్థింపుతో అన్నది'

'ఐ. సీ. అత్తయ్యనేనా లేక—'ఆయన అర్థోక్తిలో నవ్వేడు.

సాయంత్రం అవుతోంది. సంధ్య చీకట్లు వ్యాపిస్తున్నాయి. తను వచ్చిన పని మరిచి పోయేడు. కళ్ళు చిత్రంగా యిల్లంతా గాలిస్తున్నాయి. చెవులు రిక్కిస్తున్నాయి వినాలనే తలంపుతో. అతను గదిలో కుర్చీలో కూర్చుండి పోయేడు. చీకట్లు క్రమంగా ఆక్రమించేయి. లైటు వేయాలన్న కోరిక లేదు. ఐద్వకం సుస్తీ చేస్తోంది. చీకట్లు యింట్లోకి కూడా ప్రసరించసాగాయి. వాళ్ళు విరుమకోవాలనే ఆశ. అయినా చేతకావడం లేదు నోటికి కాఫీ అందిస్తే బాగుండుననే దురాశ.

'బావా!', చల్లని పిలుపూ, ఆ వెనుకే లైటు వెలగడం కాఫీ గ్లాసుతో హిమబిందు గదిలోకి వెలుగు కిరణంగా అడుగు పెట్టడం త్రుటిలో జరిగిపోయేయి 'కాఫీ చల్లారిపోతోంది బావా!' అప్పుడు తలెత్తి పరిశీలనగా చూశేడు. పంధొమ్మిదేళ్ళు దాటుతున్న అతనిలో స్త్రీ, స్పర్శ, ఇచ్ఛ, మొదలైన పదాలకి అర్థాలు క్రమంగా తేటతెల్లం అవుతున్నాయి: 'యిలా చేతికి అందించి వెళ్ళకూడదా'

'ఆరునెలలు ఆగు బావా!' సౌమ్యంగా వున్నా కొరడాతో కొట్టినట్లే అనిపించింది. అతనికి పశ్చాత్తాపం చేరువగా నిలబడి వెంటనే కౌగలించుకున్నట్లుగా తోచింది.

అందం, యౌవ్వనం, యేకాంతం, కోర్కె, వలపూ అది. 'ఛీ!' అతను తనపైన తనే నిరసనగా ఛీత్కారం చేసుకున్నాడు. వెంటనే అతని కళ్ళముందు అనేకమంది తారట్లాడేరు. జయా, కాళిదాసూ, భారతీ, రాఘవరావుగారూ, మోహన్, అత్తయ్యా, హిమా...

అవును తన తల్లికూడా యేదో విచిత్ర ఘడియల్లో చిక్కుకుని కాలుజారి బురదలో

ఉత్తరాలు రాసేవారికి మనవి

ఉత్తరాలు రాసేవారు ఈ కిందివి గమనించగోరుతాము.

—రచనలలో ఇంగ్లీషు లిపి వాడరాదు.

—రాసేవారి పూర్తి పేరు చిరునామా ఉత్తరంలో ఉండాలి. అంతా తెలుగు లిపిలోనే ఉండాలి.

—అన్ని ఉత్తరాలూ వ్యక్తుల పేర కాక సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రికకి రాయాలి.

—సంపాదకుడు

గీతల వెనుక రాత

'అవును. ఆ రరగు చూస్తేనే తెలు స్తోంది' అన్నాడు రమణారావు.

హనుమంతరావుకి కుతూహలం ఎక్కువైంది. ఆదిశేషయ్య మళ్ళీ అరచేయిమీద దృష్టి నిలిపాడు.

'మీరు స్టూడెంట్స్ కదూ'

'అవునండి'

'మీ చదువుకేం ఆటంకం ఉండదు. సాఫీగా సాగిపోతుంది. ఫస్ట్ను పాసౌతారు. తర్వాత మంచి ఉద్యోగం ఉంది. మంచి అదృష్టవంతులు. ఎప్పుడూ మీ చేతిలో డబ్బు గలగలాడుతూ ఉంటుంది. మీ పెళ్ళి మీ ఇరవై ఆరో ఏట' అన్నాడు ఆదిశేషయ్య.

హనుమంతరావు యువతివేపు చూశాడు. కళ్ళతో నవ్వుతోందామె.

'అంతా బాగానే ఉంది. కానీ...'

'ఏమిటండీ?' గాభరాపడ్డాడు హనుమంతరావు.

యువతి చెవులు రిక్కించింది.

'మీరు లైఫ్ బాగా ఎంజాయ్ చేస్తారు. కానీ మీ స్పాన్ ఆఫ్ లైఫ్ తక్కువ. అంటే మీ జీవితకాలం తక్కువ. నలభై రెండో ఏట మీకు బ్రెయిన్ డిసీజ్ వస్తుంది' ... హనుమంతరావుకు మాటలు వినిపించటం లేదు. 'ఇదేమిటి? తనకు నలభై ఏళ్ళకే నూరేళ్ళూ నిండుతాయా? అయినా ఇతను చెప్పిందంతా నిజమేనని నమ్మకమేమిటి? ఏమో...నిజమయినా కావచ్చును'

యువతి జాలిగా చూసిందతనివేపు.

ఆదిశేషయ్య రమణారావుతో అంటున్నాడు 'ఈ గీత చూశారా నా చేతిలో జీవితరేఖ జెర్రిపోతులా ఉంది. ఎంత పొడుగో చూశారు కదా. నూరేళ్ళకు పైనుంది నా ఆయుష్షు. మీచేయివ్వండి చూద్దాం. మీదీ ఎక్కువలేదు మహా ఉంటే అరవై.'

చేయి వెనక్కు తీసుకున్నాడు రమణారావు. మళ్ళీ మాట్లాడలేదతను.

అరగంట తర్వాత రైలు మళ్ళీ ఒకచోట ఆగింది. అది మీల్స్ స్టేషను. అందరూ భోజనాలకు దిగెళ్ళారు.

హనుమంతరావు మనసులో ఆలోచనలు వచ్చుకొన్నాయి. 'తను ఎంతోకాలం బతకా లనుకొన్నాడు. ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకొని నూరేళ్ళు బతకాలనుకొన్నాడు. కానీ ... నలభై రెండేళ్ళకే తన ఆయుష అయిపోతుందా?'

పదిహేను నిముషాలు గడిచాయి.

ఆదిశేషయ్య వచ్చాడు 'మీరు భోజనానికెళ్ళలేదా?'

'అబ్బే ఆకలిగా లేదు' హనుమంతరావు నిర్లిప్తంగా జవాబిచ్చాడు.

ఆదిశేషయ్య వెనక రమణారావు వచ్చాడు. అతని వెనకాలే ఆ యువతి: ముసలి దంపతులు ఎప్పుడో నిదరలోకి జారుకున్నారు.

రమణారావు పైనెక్కి పడుకున్నాడు. ఆదిశేషయ్య మధ్య బెర్తుమీద పడుకున్నాడు.

యువతిది పై బెర్తు కామోసు. పైకి వెళ్ళడానికి తంటాలు పడ్తుంది.

కిటికీమీద కాలుపెట్టి మరోకాలు బెర్తుమీద పెట్టింది. కుచ్చిళ్ళు మోకాలిదాకా తొలిగాయి.

క్షణకాలం హనుమంతరావు మతి పట్టాలు తప్పింది. రైలు బయలుదేరింది. మళ్ళీ ఆలోచనలు మనసుమీద దాడి చేశాయి.

క్షణంసేపు ఆ యువతి అందం మరు క్షణం, నలభై ఏళ్ళతో పరిసమాప్తి అయే జీవితం.

ఆలోచనలతో ఎప్పుడో నిదరపట్టేసింది హనుమంతరావుకి.

* * *

మెలుకువ వచ్చింది హనుమంతరావుకి.

లైట్లు ఆరిపోయాయి. చీకటి చిక్కబడింది. రేడియం డయల్ గడియారంలోకి చూశాడు. ఒంటిగంటయినట్టు సూచిస్తోంది.

'అమ్మా...' చిన్నగా కేక.

'ఎవరు?' పైకి చూశాడు హనుమంతరావు. పైన పడుకున్న యువతి కాబోలు. 'నేను' అంది మెల్లిగా.

లేచి నిలబడ్డాడు హనుమంతరావు. 'ఏం జరిగింది.'

'ఏం లేదు...ఏం జరగలేదు.' తడబడుతున్నట్లుగా ఉంది యువతి కంఠం.

'చెప్పం దేంజరిగిందో.'

'ఏం లేదండి.' క్రిందకి దిగింది. ఆమె వణుకుతూ ఉన్నట్టు కనిపెట్టాడు హనుమంతరావు. ఆయాస పడుతున్నట్టు వినిపిస్తోంది. 'ఏమో జరిగుంటుంది. అందుకే ఆమె అంతగా భయపడ్తోంది. ఎందుకై ఉంటుంది?' ఆలోచిస్తున్నాడు హనుమంతరావు,

'భయపడుతున్నారు మీరు' అన్నాడు.

'అవును' తల వూపింది'

'ఎందుకు?' అడిగారు.

జవాబు లేదు.

'కల వచ్చిందా?'

'అవును, భయంకరమయిన కల రైలు ఢీకొన్నట్లూ మనమంతా నలిగిపోయినట్టూ...అబ్బ...' వణికిందామె స్వరం.

'భయపడకండి. ఏం జరగదు...' కూర్చుంది. వాటర్‌బాటిల్లోంచి నీళ్ళు యిచ్చాడు. 'తాగండి.'

తాగిందామె. 'థాంక్స్' సర్దుకుందామె.

'నో మెన్షన్...మీపేరు—?'

'గీత.'

రైలు 'ఉన్నట్టుండి పెద్దగా కూత పెట్టింది. 'అమ్మా...' భయపడిపోయిందామె. ఎదురుగా ఉన్న హనుమంతరావు గనక పట్టుకోక పోయినట్టయితే పడిపోయేదాయువతి. హనుమంతరావుపై వాలిపోయిందామె. అతన్ని గట్టిగా చుట్టేసుకుంది. వణుకుతోంది.

హనుమంతరావుకీ అనుభవం కొత్తగా వింతగా ఉంది. ఒళ్ళు మెత్తగా తగలుతుంటే నడుంచుట్టూ ఉన్న చేతిని మరింత బిగించాడు.

పెద్ద శబ్దం. చెవులు చిల్లులు పడేలా భయంకరమయిన శబ్దం.

హనుమంతరావుకు మెలుకువ వచ్చింది. 'ఇదంతా కలేనన్నమాట' అన్న ఆలోచన అతని మనసులోకి రాక ముందే కంపార్ట్‌మెంట్ క్రిందకి దొర్లిపోతోంది.

హాహాకారాలు.

ఏడుపులు.

అరుపులు.

పెడబొబ్బలు

ప్రతిధ్వనించాయి. ఆ నిశ్శబ్ద నిశీధిలో

భయంకరమైన వాతావరణం ఏర్పడింది.

అన్నీ లీలగా వినిపిస్తున్నాయి హనుమంతరావుకి. పెట్టెతోబాటు అతనూ దొర్లుతున్నాడు.

తల మీద ఏదో పెట్టె పడింది గట్టిగా దెబ్బ తగిలింది. అతనికి స్పృహ తప్పింది.

*   *   *

కళ్ళు తెరిచాడు హనుమంతరావు తేలిగ్గా కనిపిస్తోందంతా. తల బరువుగ ఉంది. కట్లుకట్టారు. 'తను బతికే ఉన్నాడు.'

తెల్లబట్టలేసుకున్న నర్సులు హడావిడిగా తిరుగుతున్నారు.

ఆస్పత్రిలో ఉన్నట్టు తెలుసుకున్నాడు' 'ఏం జరిగింది? ఎలా వచ్చాడు?' అంతా లీలగా గుర్తుకొస్తోంది.

చుట్టూ కలయ చూశాడు. ఎంత భయంకర దృశ్యం. ఆస్పత్రి నిండా మంచాలు. మంచాల నిండా మనుష్యు వాళ్ళందరికీ గాయాలు చిన్నవి, పెద్దవి

ఎడం వేపుకి తల తిప్పాడు.

ఎవరో? ఆ దురదృష్టవంతుడు ముఖం కనిపించకుండా. అంతా బాండేజ్ కట్టారు. శరీరంనిండా కట్లు. చుట్టూ పది మంది డాక్టర్లు.

కుడిచేతిని చాచి పడుకున్నాడు గుప్పిట మూసుకో లేదు. అరచెయ్యి కనిపిస్తోంది అందులో పొడుగాటి జీవితరేఖ కనిపిస్తోంది.

కొంపతీసి ఆదిశేషయ్య కాదు కదా?

'ఛ...అతనెలా అవుతాడు ... కాదు ... ఆదిశేషయ్య వందేళ్ళు బతుకుతాడు...'

డాక్టర్లు పెదవి విరిచారు. తెల్లగుడ్డ అతని మొహం నిండుగా కప్పారు

'డెత్ లిస్ట్‌లో యితని పేరు చేర్చండి ఆదిశేషయ్య. బెంగళూరు' డాక్టర్లు కదిలిపోయారు.

ఎవరో అది రాసుకున్నారు.

ఎందుకిలా జరిగిపోయింది???

ఆదిశేషయ్య చేతిలో జారిపోతులా ఉన్న గీత వెర్రిగా చూస్తోంది.

గీతల వెనక రాత ఆ గీతా రచయిత భగవానుడికే ఎరుక. ●

వారఫలం

17-10-1969 శుక్రవారం మొదలు 23-10-1969 గురువారం వరకు

మేషం: వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు. ప్రయాణాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. వారం ఆఖరులో సాహసముతో కూడిన వ్యవహారాలు లాభించగలవు. విద్యావైజ్ఞానికరంగాల్లో ఖ్యాతిలభిస్తుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. బంధువుల వ్యవహారాల్లో మీ కృషి ఫలిస్తుంది.

వృషభం: వృత్తిలో శ్రమ కలుగుతుంది. ఉద్యోగంలో యెవరినీ విశేషంగా నమ్మడం తగదు. వారం మధ్యలో ఆర్థిక వ్యవహారాలు బాగా ఉంటాయి. వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. అధికారులవలన జరుగవలసిన వ్యవహారాలు అనుకూలంగా ఉటాయి.

స్త్రీలకు— వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. సాటివారిలో గౌరవం బాగా ఉంటుంది.

మిథునం: ప్రయత్నించిన ప్రతిపని సులువుగా నెరవేరుతుంది. ప్రయాణాలోచనలు చేస్తారు. వారం మధ్యలో సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ఆందోళన కలుగుతుంది. వారం ఆఖరులో వృత్తిలో ఆదాయం బాగా ఉంటుంది. సంతోషకరమైన వార్తలను వింటారు.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉండదు. బంధుమిత్రులను కల్సుకొంటారు.

కర్కాటకం వ్యాపారంలో శ్రమమీద అనుకూలత లభిస్తుంది. రాజకీయ వ్యవహారల్లో చికాకులు యేర్పడతాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడుతాయి. వారం ఆఖరులో మీరు ప్రయోజనం లేని శ్రమకు గురి కాగలరు.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. ఆందోళన కలుగుతుంది.

సింహం: వృత్తివ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు. ప్రయాణాలు అనుకూలంగా ఉంటాయి. సాటివారితో మాట పట్టింపులు తగవు. వారం ఆఖరులో వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.

కన్య: సామాన్యమైన పనులకు కూడా యెంతో కృషి చేయవలసి వస్తుంది. సాటివారిలో గౌరవం బాగా ఉంటుంది. వారం మధ్యలో సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. వారం ఆఖరులో వృత్తిలో సాటివారితో పోటీ పెరుగుతుంది.

స్త్రీలకు— సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి. దైవకార్యాలు నెరవేరతాయి.

తుల: వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగా ఉంటాయి. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. స్థిరాస్తి వ్యవహారాలు బాగా ఉంటాయి. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. విద్యావైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణిస్తుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. శుభకార్యాల విషయంలో అభివృద్ధిని సాధించగలరు.

వృశ్చికం: భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. రాజకీయ వ్యవహారల్లో అనుకూలత లభిస్తుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగా ఉంటాయి. వారం ఆఖరులో మీ పంచినవారే మీకు ఇబ్బందిని కలిగిస్తుంది. సాటివారిలో గౌరవం లభిస్తుంది.

స్త్రీలకు— నూతన విషయాలను తెల్సుకొంటారు. సంతోషకరమైన వార్తలను వింటారు.

ధనుస్సు. మీ వాక్చాతుర్యమే అన్ని వ్యవహారాల్లోను అనుకూలతను సాధించగలదు. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. వృత్తిలో సాటివారి పోటీని యెదుర్కొని అనుకూలతను సాధించగలరు. మిత్రులకు సహాయం చేస్తారు.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

మకరం వారం ప్రారంభంలోనే వృత్తివ్యాపారాల్లో చికాకులు యేర్పడి తరువాత సర్దుకొంటాయి. అధికవ్యయం జరుగుతుంది. వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది. వృత్తిలో ప్రయోజనం గల సంభాషణలను జరుపగలరు.

స్త్రీలకు— పుణ్యకార్యాలు చేస్తారు. కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి.


కుంభం: వృత్తిలో ఆదాయం బాగా ఉంటుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు. వారం మధ్యలో మీ తొందరపాటువల్ల నష్టపోవచ్చును. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. వారం ఆఖరులో వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉండదు. బంధుమిత్రులను కల్సుకొంటారు.


మీనం: అన్ని వ్యవహారాల్లోను గౌరవ ప్రాబల్యాలు బాగా ఉంటాయి. వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. మిత్రుల సహాయం లభిస్తుంది. వారం ఆఖరులో సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో అధిక వ్యయం జరుగుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

—మహేష్ ●



PRATIBHA 094 TEL



జ రి గి న క థ

ముకుందం, సుందరం, ప్రకాశం, శకుంతల, శశి సుభద్రమ్మగారి సంతానం. పొలంమీద వచ్చే ఆదాయమూ, ముకుందం తెచ్చే కొద్దిపాటి జీతమూ వాళ్ళకి జీవనాధారం. విశ్వనాధంగారు ఆ కుటుంబానికి ఆప్తుడు. ముకుందానికి పెళ్ళి అవుతుంది. విశ్వనాధంగారు చనిపోవడంతో ఆయన కొడుకులు అప్పు తీర్చమని తొందరపెడతారు. సుందరానికి గొప్పింటి సంబంధం కలిసివస్తుంది. అతనికి రమణితో అట్టహాసంగా పెళ్ళవుతుంది. ప్రకాశాన్ని సుందరం దగ్గరుంచి మెడిసిన్ చదివించాలని యింట్లోవాళ్ళ అభిలాష. శకుంతల భర్త మోహన్ వుద్యోగం పోతుంది. ముకుందం అతనికి డబ్బు పంపిస్తాడు. సుందరం వస్తున్నాడని అందరూ స్టేషనుకి వెళ్ళారు. మూడేళ్ళకొడుకు సుందరాన్ని తండ్రిగా గుర్తించడం సుభద్రమ్మగారికి ఆశ్చర్యం అనిపించింది.

10

పదిరోజులు గడిచాక బొంబాయినుంచి ఓ కంపెనీనుంచి సుందరానికి అప్పాయింటుమెంటు ఆర్డరు వచ్చింది. అంతకుముందు నుంచే వాళ్ళతో సంప్రతింపులు జరిపి, ఈ వూరు వచ్చేముందు ఆ డైరక్టర్ని ఓసారి కలుసుకుని వచ్చాడతను.

'వాక్కాడ ఓ వుద్యోగం చూపించి పెడుదూ—ఈ పిల్లమూకతో వేగలేకుండా వున్నాను.' అన్నాడు ప్రకాశం, అందరూ సుందరం అదృష్టాన్ని గురించి ఖబుర్లు చెప్పుకుంటున్న సమయంలో.

'ఇప్పటినుంచీ వుద్యోగం ఏమిటి? ఎమ్మెస్సీ చదవరాదూ.' అన్నాడు సుందరం.

'వీడికి పరిస్థితులు తెలియవా, లేక పోతే ఆ వున్నది కాస్తా కూడ కరగబెట్టి ఆ చదువేదో చెప్పించమని నాకు సలహా ఇస్తున్నాడా.' అనుకున్నాడు ముకుందం.

'మొదటినుంచీ వీడిధోరణి ఇంతే—ఎంతసేపూ ముందు పరుగే కాని ఇటూ అటూ చూసుకోటం అనేదిలేదు—కుదురుగా వుద్యోగం చేసుకుంటాను అంటున్న వాడికి కూడ లేనిపోని ఆశలు కల్పిస్తున్నాడు—అంత అభిమానమే వుంటె తను చెప్పించరాదూ.' అనుకుంది సుభద్రమ్మగారు.

ప్రకాశం మనస్సులోకూడ సరిగ్గా అలాంటి ఆలోచనే మెదిలిందికాని ఎవ్వరూ పైకి ఏమీ అనలేదు.

కాస్సేపటి తరువాత సుందరమే అన్నాడు మళ్ళీ 'నాకు చదువుకి అంటె స్కాలర్‌షిప్ వచ్చిందికాని వెళ్ళటానికీ రావటానికీ బోలెడు ఖర్చు అయింది — అదంతా మెల్లిగా తీర్చుకోవాలి—అయినా వీన్ని ఎమ్మెస్సీ చదివిస్తాను. ఈ సంవత్సరం అప్లైచెయ్యి.'

ప్రకాశానికి ఎగిరి గంతులేయాలని పించింది సంతోషంతో—క్షణం క్రితం దాకా తను పట్టిన బియ్యెస్సీ—అంతకు మించిన ఆశలుకూడ లేవు—ఇప్పుడు—రెండేళ్ళల్లో ఎమ్మెస్సీ అయిపోతాడు—ఆతరువాత రీసెర్చిచేసి డాక్టరేటూ సంపాదించుకోవచ్చు—డాక్టరు ప్రకాశరావు—మెడిసిన్ చదవలేక పోయానన్న దిగులు వుండదు తనకింక—

అందరి గుండెల్లోంచి బరువు దించుకున్నట్లు నిట్టూర్పు వెలువడింది — మొహాలు సంతోషంతో విప్పారాయి.

'ఆ మాట నీ నోట్లోంచి వచ్చాక ఇంక వూరుకుంటాడా — ఇవాళే అన్ని చోట్లకి వుత్తరాలు రాసి పడేస్తాడు.' అంది సుభద్రమ్మగారు.

'నిజమే మరి—ఒక్క యూనివర్సిటీకే అప్లైచేసి వూరుకుంటే లాభంలేదు.' అన్నాడు ముకుందం.

తరువాత నాలుగురోజులకి సుందరం కుటుంబంతోపాటు అత్తవారి వూరు వెళ్ళి అక్కడో నాలుగు రోజులుండి ఆతరువాత అంతా బొంబాయి వెళ్ళి పోయారు.

మరి కొద్దిరోజులు పోయాక ప్రకాశానికి హైదరాబాదులో ఎమ్మెస్సీకి సీటు వచ్చినట్లు కమ్యూనికేషన్ వచ్చింది.

* * *

చూస్తూండగానే రెండు సంవత్సరాలు గడిచిపోయింది.

'అమ్మేమయినా చెప్పిందా నీకు?' ప్రక్కనకూర్చున్న తమ్ముడిని అడిగాడు ముకుందరావు భోజనాలవేళ.

'నాకా—ఏం చెప్పలేదే.' తలవంచుకుని అన్నం కలుపుకుంటున్న ప్రకాశం తలఎత్తి తల్లివంకా, అన్నగారివంకా చూశాడు ఏమిటన్నట్లు.

'ఏదీ-మధ్యాహ్నమేగా వాడు వచ్చింది—పోనీ నువ్వుచెప్పు ఇప్పుడు.' అంది సుభద్రమ్మగారు మనవరాలికి అన్నం కలుపుతూ.

కళ్ళమీదికి నిద్ర కూరుకువస్తూంటే జోగుతూ, కూర అన్నం రెండు ముద్దలయినా తినకుండానే అన్నం వదిలేసి లేచి

నిలబడ, 'నాకింకేమీ వద్దు—గ్లాసులోపోసి మజ్జిగయియ్యి—తాగేస్తా.' అంది రోహిణి.

'అదేమిటి, కాస్తయినా తినలేదు—వేడిచేస్తుందమ్మా—కొంచెం మజ్జిగఅన్నం తిను—తరువాత కావలిస్తే కాస్త మజ్జిగ తాగుదువు గానీలే.' అవి చెయ్యిపట్టుకుని మనవరాలిని కూర్చోపెడుతూ; 'దీనికి కాస్త త్వరగా అయినా పెట్టాపుకాదమ్మా—నిద్రకి ఆగలేకపోతోంది.' అంది కోడలితో.

'ఇందాకా బాబుకి పెట్టినప్పుడు పిలిస్తే రానంది—అయినా ఆకలి లేదేమో లెండి.' అంది యశోద.

బాబాయి హైదరాబాదునుంచి తీసుకు వచ్చే హల్వా అంటే రోహిణికి మహాఇష్టం —అందులో ఇవాళ (అక్షరాలు, చిన్న చిన్న మాటలూ అన్నీ పలకమీద వ్రాసిచూపించి బాబాయిదగ్గర బహుమతిగా మరోముక్క అదనంగా కొట్టేసింది.— 'జబ్బుచేస్తుందేమో, మరి పెట్టకు బాబూ' అని యశోద మరిదిని హెచ్చరించింది కాని పసిపిల్ల నోరుతెరిచి అడుగుతూంటే ఒక్క ముక్క పెట్టను అనలేకపోయాడు ప్రకాశం—ఇవాళ దానికి ఆకలి లేకపోవటానికీ అన్నం అక్కర్లేకపోవటానికీ అదీ కారణం—

చివరికి తను అన్నట్లే కాస్త మజ్జిగ తాగేసి మామ్మచేత చెయ్యి కడిగించుకుని వీధి వాకిట్లోకి పరుగుపెట్టింది — అరుబయట మంచంవాల్చుకుని మేనల్లుడిని దగ్గర పడుకోబెట్టుకుని సన్నగా జోల పాడుతోంది శశి — 'చిన్నత్తా నేనూ నీదగ్గర పడుకుంటాను.' అంటూ రోహిణి వెళ్లి మేనత్తకి మరోప్రక్క చోటు సంపాదించుకుంది.

సుభద్రమ్మగారు చెయ్యాకడుక్కుని తీరికగా ఖబుర్లలోపడింది మళ్లీ— 'వాకు అంతగా ఇష్టంలేకపోయినా మీ అందరి మాట కాదనలేక ఇన్నాళ్లూ నేనూ వూరు కున్నాను— ఈ ఏటితో ఆ బియ్యేస్సీ ఏదో అయిపోయినట్లే — శశి పెళ్లికి ఇంకా ఆలశ్యం చెయ్యటం నాకిష్టంలేదు.'

'సంబంధాలేమైనా చూస్తున్నారా...' యథాలాపంగానే అడిగాడు ప్రకాశం.

'ఏదీ మొన్ననేగా పరీక్షలయాయి,' అని ముకుందం అంటూంటే, 'మనం చూడక్కర్లేకుండానే కలిసివచ్చేలా వుందిలే.' అంది సుభద్రమ్మగారు.

కుతూహలంగా చూశాడు ప్రకాశం.

'ఈమధ్య సీతారామయ్యగారు



సంబంధం తీసుకొచ్చారులే — ఏలూరు దశరధరామయ్యగారుట ఆయన కూతుర్ని నీకివ్వాలని అడగటానికి వచ్చారు—' ఉలిక్కి పడ్డాడు ప్రకాశం. 'శశికి సంబంధం అన్నావు.' అన్నాడు ఆ వులికిపాటుని దాచుకుంటూ.

'పూర్తిగా చెప్పనీ మరి—చెల్లాయిపెళ్ళి చెయ్యాలికదా — కలిసివస్తే రెండూ ఒక్కసారే చేస్తాం లేకపోతే ముందు చెల్లాయికి చెయ్యాలనుకుంటున్నాం — సంబంధం వుంటే చెప్పండి' అన్నాను నేను—ఆమాట మనకన్నముందే ఆయన వాళ్ళతో అన్నాడట— అందుకు వాళ్ళు చెప్పిన వుపాయం ఇదీ—ఆ దశరథ రామయ్య గారి తమ్ముని కొడుకు వున్నాడుట— ఎమ్మే ప్యాసయి లెక్చరర్‌గా చేస్తున్నాడుట—అతని చిన్నప్పుడే తల్లీతండ్రీ పోతే ఈయనే దగ్గర పెట్టుకుని చదువూ అదీ చెప్పించాడుట — నా అమ్మాయిని వాళ్ళతమ్ముడికి చేసుకోమనండి, వాళ్ళ చెల్లెల్ని నా తమ్ముడకొడుక్కి చేసుకుంటాను అన్నాడట—అహా—ఇదంతా పెళ్ళి కొడుకులూ పెళ్ళికూతుళ్ళూ ఒకరినొకరు చూసుకుని అంగీకారం అయితేనే అనుకో ...సీతారామయ్యగారు చెప్పటం అటు వాళ్ళ పిల్లలు; ఇటు మీవాళ్ళు చక్కనివాళ్ళే ఇంక నచ్చకపోవటం అంటూ వుండదు అని...'

ప్రకాశం అన్నగారు చెప్తున్నది వింటూ, అన్నం తినటంకూడ మానేసి ఎటో చూస్తూ కూర్చున్నాడు.

'సరే—అతను అప్పుడే అన్నం సంగతి కూడ మరిచిపోయాడు— భోజనాలు అయినాక అయినా ఆ ప్రస్తావన తీసుకు రావలసింది.' అంది యశోద హాస్యంగా.

సుభద్రమ్మగారు, ముకుందం నిండుగా నవ్వుకున్నారు కాని ప్రకాశం తలవంచుకుని అన్నం అటూ ఇటూ కదిలిస్తూ 'ఉద్యోగం అయిందాకా పెళ్ళి చేసుకోవాలని లేదునాకు.' అన్నాడు.

'నీ అభ్యంతరం నాకు అర్థం అయింది —అసలు అన్నీ కుదిరి ముహూర్తం పెట్టుకునేవేళకి వుద్యోగం దొరికినా దొరకొచ్చు—ఇందులో ఒక సులువువుంది— అందుకే నేనూ చెప్తున్నాను—ఈ సంబంధాలు అయితే కట్నాల ప్రసక్తి వుండదు' ఒకవేళవున్నా అక్కడ పుచ్చుకున్నదేమో ఇక్కడ ఇచ్చేస్తాం—ఇద్దరం సంప్రతించుకుని రెండు పెళ్ళిళ్ళూ ఒక్కసారే ఒక్కదగ్గరే చేసేస్తే రెండుమూడు నెలలో తేలిపోతాం... నువ్వు ఈ వారంలో వస్తున్నావని సీతారామయ్యగారు వాళ్ళకి చెప్పాడట—రేపో ఎల్లుండో మళ్ళీ వాళ్ళెవరైనా రావచ్చు.' అన్నాడు ముకుందం.

'మీరు నాతో ముందుగా చెప్పాకనే వాళ్ళకి తెలియచెయ్యాల్సింది.'

'నిజమే అనుకో— ఏదో రెండు శుభకార్యాలు జరిగిపోతాయి, బాధ్యత తీరిపోతుంది అన్నట్టు, మేమూ తొందరపడ్డాం—ఇంతకీ, వుద్యోగం లేదనేగా నీ అభ్యంతరం...'


ఒక్కసారి తలఎత్తి అన్నగారివంక చూసి మళ్ళీ తల తిప్పేసుకున్నాడు ప్రకాశం...

ముకుందం తెల్లబోయాడు — ఏదో అనుమానం కలిగిందతనికి — తమ్ముడి కళ్ళల్లో ఏదో నిస్సహాయత గోచరించినట్లయింది — అదేమిటయివుంటుందో మాత్రం అతని వూహకి అందలేదు.

చెయ్యి కడుక్కుని ప్రకాశం బయటికి వెళ్ళిపోయాక అదేవిషయం పైకి అనుకున్నాడు. 'ఇంతవరకూ ఈ ఇంట్లో ఎలాంటి అప్రతిష్ఠపనీ జరగలేదు—వీడు కొంపమీదికి ఏం తీసుకువస్తాడో.' అనుకుంటూ హడిలిపోయింది సుభద్రమ్మగారు. ఆ పూటకి అన్నంకూడ తిన బుద్ధికాలేదు ఆవిడకి.

'ఉద్యోగం ముందు కావాలి అని అతను అననే అంటున్నాడుగా — దానికే మీరు ఏదేదో వూహించుకుంటే ఎలా.' అని అత్తగారికి ధైర్యం చెప్పింది యశోద—

ముకుందం కొద్దిక్షణాలు ఏమీ మాట్లాడలేకపోయాడు — 'తల్లి అలా భయపడటంలో వింత విడ్డూరం ఏమీ లేదనిపించింది — ఈ రోజుల్లో అలాంటివి ఎన్ని జరగటంలేదు. ఎంత నోట్లో నాలుక లేని తమ్ముడయినా ఈ వయస్సు అలాంటిది— మనస్సు ఏ ఆకర్షణకి లొంగిపోతుందో ఎవరిపట్ల మమతానుబంధాలు పెంచుకుంటుందో వూహించలేం—ఇప్పుడేం చెయ్యాలి.' అనిపించింపొకసారి. 'అబ్బే అదేమీ వుండదు — యశోద అన్నట్టు వుద్యోగం కారణమే అయివుంటుంది. అంతో ఇంతో సంపాదించుకుంటున్నవాళ్ళే సంసారాలని చక్కదిద్దుకోలేక క్రిందా మీదా అవుతున్నారు ఇక నిరుద్యోగినెత్తిన సంసారం భారం పెడితే అడగాలా వాడి అవస్థ—పోనీ ఆ పెళ్ళివారినే కొద్దిరోజులు ఆగమంటే.' అనిపించింది మరోసారి. 'మరి వాడికళ్ళల్లో ఆ బెదురుకి అర్థం ఏమిటి.' అనే సందేహం తలఎత్తింది అంతలో — 'సరే, ఇవాళ కాకపోతే రేపయినా వాడిమనస్సులో మాట బయటపెట్టకపోతాడా— అప్పుడే



ఆలోచిస్తాం — ఏదేదో వూహించుకుంటూ ఇప్పటినుంచీ బెంగపెట్టుకోటంలో అర్థం లేదు.' అని సరిపెట్టుకుని ఆమాటే తల్లితోనూ అన్నాడు.

కోడలి బలవంతంవల్ల కాస్త మజ్జిగ అన్నంతిని లేచింది సుభద్రమ్మగారు.

పడుకుని ఆకాశం వంక చూస్తున్న ప్రకాశానికి చంద్రమామ అందంకాని నక్షత్రాలకాంతి కాని ఏమీ తెలియటంలేదు — అతనికళ్ళకి కళ్యాణే కన్పిస్తున్నట్లుంది. మనస్సునిండా కళ్యాణి తలంపులే — కళ్యాణితో తనపరిచయం, ఆమెతో స్నేహం ఒక్కొక్కటే గుర్తు రాసాగాయి...

* * *

విశ్వవిద్యాలయ ఆవరణంతా కలకల లాడిపోతోంది—అమ్మాయిలు రంగురంగుల చీరలు కట్టుకుని రకరకాల హేర్ స్టైల్సుతో ముస్తాబయి సీతాకోక చిలుకల్లా ఇటూ అటూ తిరుగుతూ చిలకల్లా పలుకుతూ అందరికళ్ళకి చెవులకి కూడ విందుచేస్తున్నారు. మేం మాత్రం మీకు తీసిపోతామా అనుకుంటూ అబ్బాయిలు కూడ రంగురంగులవీ పువ్వులవీ రకరకాలవీ బుష్‌కోట్లు తొడుక్కునీ, చక్కటి సిల్కుషర్టు ఇన్‌షర్టుచేసి అందంగా టైలు కట్టుకుని సినిమాహీరో అని మించిపోయిన పోజులతో హడావిడిగా

ఆశలూ అనుభవాలూ

ఇటూ అటూ తిరిగేస్తున్నారు.

'ఎంతయినా మీ అందరిదీ ప్రకృతిమా లంకారమే—మమ్మల్ని చూడండి — మేం ఏ ముస్తాబులూ చేసుకో అక్కర్లేదు—దేవుడు మమ్మల్ని సహజ సౌందర్యంతో పుట్టించాడు.' అంటూ ముద్దుగా నవ్వుతూ, వచ్చేపోయే వారిని పలకరిస్తున్నాయి అరవిచ్చుకుని అందాన్ని పరిమళాన్ని వెదజల్లుతున్న రంగురంగుల పువ్వులన్నీ.

అవాళ, కాలేజీ యూనియన్ ఇనాగ్యురల్ ఫంక్షను—తరువాత జరుగబోయే కార్యక్రమానికి నాందిగా జరుగుతోంది అల్పాహారవిందు—బల్లలమీద వరసగా ప్లేట్లల్లో పేర్చిపెట్టి వున్నాయి తిను బండారాలు—ప్రక్కనేవున్న ఖాళీప్లేట్లు తలోటి తీసుకుని వాటిలో ఎవరికి కావలసిన ఫలహారాలు వాళ్ళు పెట్టి తెచ్చుకుని ముగ్గురు నలుగురు ఒకగుంపుగా కూడి ఖబుర్లు చెప్పుకుంటూ సరదాగా వాటిని తింటున్నారు కొంత దూరాన వున్నవాళ్ళు టేబిళ్ళమీదికి ఎగబడి ప్లేట్లనిండుగా మరిన్ని పెట్టేసుకుంటూంటే ప్రకాశం ఖాళీప్లేటు చేతిలో పట్టుకుని బిడియంగా అలాగే నిలబడిపోయాడు.

'ఆ ప్లేటిలా ఇవ్వండి'— — ఎటో చూస్తున్న ప్రకాశం త్రుళ్ళిపడి ఇటు తిరిగాడు. టేబిల్‌దగ్గర నిలబడిన వ్యక్తి అతనివంకే చెయ్యిజాచి ప్లేటిమ్మన్నట్లు అడుగుతున్నాడు—అప్రయత్నంగా నే ప్రకాశం అతనికి ప్లేటు అందించాడు. దాంట్లో నాలుగురకాలూ పెట్టి ప్రకాశానికి అందించి, తన ప్లేటుకూడ చేతిలోకి తీసికొని 'రండి అలావెళ్దాం' అంటూ ముందుకు నడిచాడు అతను—వెంటవస్తున్న ప్రకాశానికి ముందు తనని పరిచయం చేసుకున్నాడు — అతను మాధవరావు — ఫిజిక్సు ఎమ్మెస్సీ ఫైనల్ చదువుతున్నాడు.

'నాపేరు ప్రకాశరావు — కెమిస్ట్రీ ఎమ్మెస్సీ—ప్రీవియస్‌లో మొన్నే చేరాను'— అన్నాడు ప్రకాశం.


అందర్నీ తప్పించుకుని మాధవరావు తిన్నగా ఇద్దరమ్మాయిల దగ్గరికి వెళ్ళేసరికి కూడావున్న ప్రకాశం గుండె దడదడ లాడింది — మాట తడబడింది — అతనా అవస్థలో వుండగానే మాధవరావు పరస్పరం వాళ్ళని పరిచయం చెయ్యడం, నమస్కార ప్రతినమస్కారాలు చేసుకోటం జరిగిపోయాయి—

ఆ అమ్మాయిలు, కళ్యాణి, ఇందిర, ఫిజిక్సు ఎమ్మెస్సీ ప్రీవియస్ చదువుతున్నారు. ఇందిర మాధవరావు కజిన్. కళ్యాణి ఇందిర స్నేహితురాలు.

'మీకు స్నేహితులెవరూ లేరా ఏమిటి ఇంకా—చాలాసేపటినుంచి చూస్తున్నాను—ఒక్కరూ అలా దూర దూరంగా నిలబడి పోయారు' అన్నాడు మాధవరావు జాంగ్రీ నోటిదగ్గర పెట్టుకుని కొరుకుతూ.

'పెద్ద స్నేహం అంటూ లేదు కాని కొంతమందితో పరిచయముంది వాళ్ళంతా ఎటుపోయారో కనిపించలేదు' అన్నాడు ప్రకాశం.

అంతా ఖబుర్లుచెప్పుకుంటూ ప్లేట్లు ఖాళీ చేస్తున్నారు— కాస్త ముందుగా ముగించిన కళ్యాణి, ఇందిర టేబిలు దగ్గరికి వెళ్ళి చెరో రెండుకప్పుల టీ తీసుకొచ్చారు కళ్యాణి చేతిలోంచి కప్పు అందుకుంటున్న ప్రకాశం చేతివేళ్ళు కొద్దిగా వణికాయి—ఆమెకి థాంక్సు చెప్ప బోయిన గొంతు మెలికలు తిరిగిపోయింది—అది అవతలివాళ్ళు గ్రహించుకున్నారేమో



అన్న ఆలోచన వచ్చి మరీ ముచ్చెమటలూ పోశాయి— 'ఛ— నేనేమిటిలా అయిపోతున్నాను — వాళ్ళంత సరదాగా కలివిడిగా మాట్లాడేస్తుంటే నాకేమిటీ అర్థంలేని పిరికితనం.' అని ధైర్యం చెప్పుకోబోయినా మనస్సు మొరాయించినట్లుగా వుండిపోయింది.

అయితే వాళ్ళెవరూ అతని అవస్థ పట్టించుకున్నట్లేలేదు. కప్పులలో టీ సాసర్లలో వంచుకుని తాగుతూ ప్రకాశం క్లాసునిగురించీ అతను అదివరకు చదివిన కాలేజీ గురించీ ఏవేవో అడగటం మొదలు పెట్టారు— అన్నింటికీ ఎలాగో సమాధానాలు చెప్పాడు...ఫంక్షను అయిపోయి హాస్టలుకి వెళ్తూ అనుకున్నాడు 'వాళ్ళు అడిగినవాటికి సమాధానాలు చెప్పానేకాని నా అంతట నేను ఒక్క ప్రశ్న వెయ్యలేదు ...ఒకరితో స్నేహం చెయ్యటం కలివిడిగా మాట్లాడటంకూడ చేతనవాలి. నాలాంటి వాడు ఎక్కడికి వెళ్ళినా వెలివేసినట్లు దూరంగా వుండిపోతారు' అని.

ఓ ఆదివారం సాయంకాలం తీరుబడిగా సినిమాకి బయలుదేరాడు ప్రకాశం — బుకింగ్‌దగ్గర క్యూలో నిలబడతూ యధాలాపంగానే అటుప్రక్కకి చూశాడు. అతని కాళ్ళు వణికిపట్టయాయి — అటుప్రక్క ఆడవాళ్ళ క్యూలో ఇందిర, కళ్యాణి వున్నారు— ఇందిరనిచూస్తే అతనికి ఏమిటో ఒకవిధమైన భయం— ఆ పిల్లకి చాలా గర్వం అనీ, ఎదుటివాళ్ళని ఎందుకో అందుకు వెక్కిరిస్తూ అవహేళన చేస్తుంటుందనీ, ముఖ్యంగా తననిచూసి మరీ హేళనగా నవ్వుకుంటుందనీ ఏవేవో వూహించుకుంటూ వుంటాడు— ఆ అమ్మాయి మొహంలో, మాటలో ఏ మార్పూ కనిపెట్టావు, ఏ ఆధారంతో ఆ అభిప్రాయానికి వచ్చావు అని ఎవరైనా నిలదీసి అడిగితే మాత్రం అతనేమీ చెప్ప లేడు.

అతని భయానికి బిడియానికి తోడయినట్లే ఇందిరా కళ్యాణి మెల్లిగా ఏదో చెప్పుకుని చిన్నగా నవ్వుకుంటున్నారు. 'అదిగో—నన్ను చూసే,' అనుకున్నాడతను వుడుకుమోత్తనంగా— ఛ— సినిమావద్దు, ఏం వద్దు — హాస్టలుకి పోతాను అను కున్నాడుకూడా— అతనలా పరధ్యానంలో

వుండగానే బుకింగు మొదలయింది— అప్పటిదాకా బుద్ధిమంతుల్లా వరసగా నిలబడిన జనం ఒక్కసారి గుంపుగా జేరిపోయి టిక్కెట్లకోసం ఎగబడ్డారు — అక్కడ ఆడవాళ్లదగ్గిర పరిస్థితి అలాగే వుంది— అయినా ఇందిరా వాళ్లూ నిలబడ్డ దగ్గిరనుంచి కదలకుండా అలాగే వున్నారు— కాస్త ముందుకి జరిగారేమో అనే అనుమానం కూడ వచ్చింది ప్రకాశానికి—అతనుమాత్రం, తనకన్నా వెనక వచ్చినవాళ్లు ముందుకు చొచ్చుకుపోయి తనని వెనక్కి తోసేస్తూంటే అలా చివరికి వెళ్లిపోతున్నాడు..— చివరికెలాగో టిక్కట్టు తీసుకుని లోపలికి వెళ్లాడు. కాని సినీమా చూసిన సంతోషం సంతృప్తి ఏం కలగలేదు సరికదా తన చేతకానితనం ఏదో బయటపడి పోయినట్లు కించపడ్డాడు...

మరో సాయంకాలం—ఏమీ తోచక పబ్లిక్ గార్డెన్‌కి వెళ్లాడు ప్రకాశం—కాస్సేపు అటూ ఇటూ తిరిగి ఫౌంటెన్ ముందు పచ్చికలో కూలబడి అటు ప్రక్కనేవున్న కళ్యాణిని చూసి వులిక్కిపడ్డాడు.

'ఇంతదగ్గరలో వున్న మనిషిని ఇంత సేపూ చూడలేక పోయానేమిటి—ఛ— తనేమనుకుంటుందో.' అనిపించి మళ్లీ లేచి వెళ్లిపోదాం అనుకున్నాడు—అంతలో కళ్యాణే పలకరించింది. 'ఓ మీరా—నమస్కారం.'

'నమస్కారం — ఇవాళ మీ ఫ్రెండు రాలేదా.' కాస్త చొరవచేసి మాటకలిపి తన ధైర్యానికి తనే విస్తుపోయాడు.

'తను రాలేదు—మా ఇంట్లోవాళ్లం వచ్చాము—వూరినించి మామయ్యా వాళ్లూ వస్తే సరదాగా తీసుకొచ్చాం—వాళ్లంతా అలా తిరగిరావటానికి వెళ్లారు.' అంది కళ్యాణి ఎలాంటి జంకు బిడియం లేకుండా.

'మరి మీరు ఒక్కరూ ఇక్కడ కూర్చున్నారేం' నోటచివరికి వచ్చిన మాటలనే మళ్లీ మింగేశాడు ప్రకాశం—

కాని ఆ భావం అతని కళ్లల్లోనే చదివినట్లుంది కళ్యాణి, 'బస్సు దిగుతూంటే అదేమిటో కాలు బెణికింది—నాలుగడుగులు వేసేసరికే ప్రాణం పోయినట్లయింది—మరి అదంతా తిరగలేక ఇక్కడ కూర్చుండి పోయాను.' అంది కలుపుగోరుగా మాటాడేస్తూ.

ఆశలూ అనుభవాలూ

'అయ్యో బాగా నొప్పిగావుందా—ఇంటికి వెళ్లి మందేదయినా వ్రాయండి అశ్రద్ధ చెయ్యకుండా—' ఆ ఇందిర ప్రక్కన లేకుండావుంటే కళ్యాణితో మాట్లాడటం సరదాగానే వుంటుం దనిపించిం దతనికి.

'అదిగో మావాళ్లు వస్తున్నారు.' అంది కళ్యాణి అటునుంచి వస్తున్న వాళ్లని చూపిస్తూ.

ప్రకాశం సర్దుకుని మరీ బుద్ధిగా కూర్చున్నాడు, ఆ సమయంలో లేచి వెళ్లిపోవటం బాగుండ దనిపించి—

వాళ్లు దగ్గిరికి వచ్చాక పరిచయం చేసింది కళ్యాణి—వెళ్లిపోదాం అనుకుంటూనే అంతా పచ్చికమీద చతికిలబడ్డారు.

కళ్యాణి వాళ్ల నాన్నగారు వాసుదేవరావుగారికి మాట్లాడుతూ వుండటం అంటే మహాసరదా—ముభావంగా పలకరించి వూరుకోకుండా వూరిపేరు, ఇంటిపేరు తండ్రిపేరు తాతపేరు అన్నీ అడగటం మొదలుపెట్టారు. చనువుగా మాట్లాడేస్తూ — అలా ఒకదానివెంట ఒకటి ఆగకుండా వస్తున్న ఆయన ప్రశ్నలన్నింటికి సమాధానాలు చెప్పటానికి ప్రకాశం కాస్త బిడియపడుతూంటే.

'మా నాన్నగారి ధోరణే అంత ఏమీ అనుకోకండి.' అన్నట్లు చూసింది కళ్యాణి.

కళ్యాణి వాళ్ల మామయ్య బావమరిదిని హాస్యం పట్టిస్తున్న ధోరణిలో అన్నాడు. 'చూడబ్బాయి. నువ్విలా మొహమాటపడినా మా బావ వదిలిపెట్టడు—మనిషి కనిపించగానే ముందు అతని వివరాలు తెలుసుకుంటేనేకాని అతనికి నిద్దర పట్టదు—మనిషే అని ఏమిటి ఖర్మం చాలక దేవుడు ప్రత్యక్షం అయినా అంతే చేస్తాడనుకుంటాను — ఈ నాటికయినా నామీద దయకలిగి దర్శనం ఇచ్చావు దేవా అని కాళ్లమీద పడకుండా, అసలు నువ్వు ఏ దేవుడివి, ఏ లోకం నుంచి వచ్చావు, అక్కడికీ ఇక్కడికీ దూరం ఎంత. సరాసరి వచ్చేయొచ్చా మధ్యలో మజిలీలు చెయ్యాలా, ఒకవేళ మజిలీలు చెయ్యాల్సివస్తే అక్కడ ప్రొద్దున్నే ఇడ్లీ కాఫీ దొరుకుతాయా అంటూ ప్రశ్నలతో వూదరగొట్టేస్తాడు ముంక్షు...'

'ఛీ — పో — మా నాన్నగారికేమీ ప్రొద్దున్నే ఇడ్లీ ఇక్కర్లేదు — నీకే ఎప్పుడూ టిఫిన్ రంధి.' అంది కళ్యాణి చెల్లెలు పదేళ్ల శైలజ మేనమామని వెక్కిరిస్తూ.

'అందరూ సరదాగా నవ్వుకున్నారు — కళ్యాణికి ఇద్దరుతమ్ముళ్లూ ఓ చెల్లెలూ. ఆ వచ్చిన మామయ్యకి అత్తయ్యకి ఇద్దరమ్మాయిలు.

ఆ కుటుంబంతో అలా నవ్వుకుంటూ ఖబుర్లు చెప్పుకుంటూంటే ప్రకాశానికేమిటో ప్రాణం లేచివచ్చినట్లుగావుంది.

'అమ్మా వాళ్లతో ఇలా ఖబుర్లు చెప్పుకుని ఎన్నాళ్లయిందో,' అనిపించి దిగులువేసింది. 'ఇక్కడికి వచ్చి ఆరునెలలే కదా అయింది—మధ్యలో ఓసారి శలవలకి వెళ్లి పదిరోజులు వుండనేవున్నాను — అయినా ఇన్నేళ్లు వచ్చినా ఇంకా అమ్మకోసం ఇంటికోసం బెంగపెట్టుకోటం ఏమిటి.' అనుకుంటూ సిగ్గుపడ్డాడు లోలోపలే.

'ఇంక వెళ్దామా' అంటూ లేచింది కళ్యాణి వాళ్లమ్మ.

'సరే—వస్తాం — ఎప్పుడయినా మా యింటికి రండి.' అని ప్రకాశానికి తమ ఎడ్రసు చెప్పాడు వాసుదేవరావుగారు.

'అలాగే—తప్పకుండా వస్తాను.' అని, అందరిదగ్గిరా శలవ తీసుకుని వాళ్ళకంటే ముందే బయలుదేరాడు ప్రకాశం.

అతను బస్సుకోసం వెయిట్ చేస్తూ పేవ్‌మెంటుమీద నిలబడివుండగా అతని ముందునుంచి మువ్వలు గలగల లాడించుకుంటూ చెంగుచెంగున దాటిపోయాయి కొన్ని రిక్షాలు—ఒకదానిలో కూర్చున్న వాసుదేవరావుగారు అతన్ని గుర్తుపట్టి చెయ్యి వూపారు—ఆ పలకరింపుకి సమాధానంగా తనూ మళ్లీ చెయ్యి వూపుతూ ఆ ప్రక్కగా కూర్చున్న వ్యక్తికేసి చూశాడు—ఆమె కళ్యాణి...తన వంకే చూస్తున్న ఆమె మొహంలో కళ్లల్లో చిరునవ్వు, ఆత్మీయత వున్నాయనిపించి అదోలా అయిపోయాడు ఒక్కక్షణం... నా కసలు మతిపోతోంది — రోడ్డుమీద లైట్లువుంటే మాత్రం ఈ చీకటిలో ఆ అమ్మాయి మొహంలో కళ్లలో ఏదో చూశాననుకోటం ఏమిటి అనిపించింది మళ్లీ —అతను అలా పరధ్యానంలో వుండ

గానే ఓ బస్సువచ్చి వెళ్ళిపోయింది...
తన పరధ్యానానికి నవ్వుకుని మరో బస్సు కోసం చూస్తూ నిలబడ్డాడు—తరువాత హోటలుకి వెళ్ళి భోజనంచేసి పుస్తకాలు తెరుచుకుని ముందు పెట్టుకుని కూర్చుంటే అందులో అక్షరాలకి బదులు కళ్యాణి నవ్వుముఖమే కనిపించినట్లయింది. 'అబ్బా—ఏమిటిది.' అని మనస్సుని మళ్ళించుకుని పాఠాలమీద దృష్టి నిలుపుకోటానికి ప్రయత్నించాడు—అప్పటికి అది సాధ్యమే అయినా పూర్తిగా ఆమెని మరిచిపోవటం మాత్రం అతనితరం కాలేదు — తన విషయమేకాదు కళ్యాణి పరిస్థితికూడ ఇంచుమించు అలాగే వుందని అతనికి క్రమంగా ఓ నమ్మకం కలగసాగింది—అందుకు ఆధారం ఒక్కటే—కాలేజిలో ఎప్పుడైనా ఇద్దరూ కలుసుకోటం తటస్థించినప్పుడు ఆమెకూడ ఒక్క క్షణకాలం తనలాగే పరిసరాలని కూడ విస్మరించినట్లు ఆప్యాయంగా తన కళ్ళల్లోకి చూసేది—ఆ చూపులు వుండివుండి గుర్తువచ్చి అతని గుండెల్లో గిలిగింతలు పెట్టేవి—

'ఊహు—ఇలాకాదు—కాస్సేపు ఎక్కడయినా—కూర్చుని కబుర్లు చెప్పుకోవాలి మేమిద్దరం,' అనిపించేది.

వాళ్ళ నాన్నగారి ఆహ్వానం వుండనే వుందిగా—ఓసారి వాళ్ళింటికి వెళ్తేనో అనిపించిన క్షణాలుకూడ వున్నాయి. అయితే సహజంగా మొహమ్మాటస్థుడు కావటంవల్ల ఆ చొరవ తీసుకోలేకపోయాడు.

'అవాళ్టిలా ఎక్కడయినా కనిపించకూడదూ.' అనుకుంటూ, ఎప్పుడు సినిమాకి వెళ్ళినా పార్కుకి వెళ్ళినా ఆమె మళ్ళీ కనిపిస్తుందేమోనన్న ఆశతో పరిసరాలన్నీ చూపులతో గాలిస్తూండేవాడు—అలా జరగాలని అతను ఎంతగా కోరుకున్నా ప్రతిసారీ నిరాశే మిగిలేది. చివరికి పబ్లిక్‌పరీక్షలు వ్రాసి వూరికి వెళ్ళబోయేముందు ఒక్కసారి కళ్యాణీ వాళ్ళింటికి వెళ్ళటానికె నిశ్చయించుకున్నాడు.

(ఇంకా ఉంది)

అక్షయ అమరం


కార్టూను గేయాలు

*** శిశిర ***

(గత సంచిక తరువాయి)

18 మాణిక్య మునీశ్వరుండు
కాంతానికి ప్రాణదాత
వంటింట్లో నవరసాలు
సృష్టి సేయగల విధాత.

V





19. కట్టుకథలు సేకరించు
చరిత్రనెడు పేరుపెట్టు
నిజమని నమ్మింపనెంచు
నారసింహ సామ్రాట్టు

20 తిరుమలరామచంద్రుని
తేనెజల్లులో నానుడి
శబ్దమెల్లు పుట్టెనుడి
పదపదమున త్రికృతుల నానుడీ.



(ఇంకా ఉంది)

కుదురులేని చదువు



పెద్దింటి రామమూర్తి లక్ష్మణ్

నేను, శర్మ, శాస్త్రి ప్రాణ స్నేహితులం. అవసరమొస్తే ఒకరి ప్రాణాన్ని ఇంకోరికి అడ్డం వేసుకుంటాము. చిన్నప్పుడు ఒకటవ తరగతినుంచి నేడు స్కూలు ఫైనలువరకు ఒకేవిధంగా వస్తున్నాము. ఏం తిన్నా ముగ్గురం కలిసే తింటాము. తిండయినా, దెబ్బలయినా.

ఒక్కరిగావుంటే ఒంటిపిర్లి రాకాసని ఇద్దరైతే రావణ కుంభకర్ణులని, నలుగురుగా తిరిగితే దుష్టచతుష్టయమని పేరెడతారు. ముగ్గురుగావుంటే ఏమనగలరు? అందుకని మా మిత్ర బృందంలోకి కొత్తవారిని చేర్చటంగాని ఉన్నవారిని పోనివ్వటంగాని జరగలేదు. జరగదు. అయినా మూడుకు ఎంతో ప్రత్యేకత వుంది. ఆపల్లో లో ప్రయాణం చేసే యాత్రికులు ముగ్గురు. గాంధీగారు ఉపయోగించిన కోతులు మూడు. సినిమాల్లో కూడా ముగ్గురిపైనే కథ హీరో, హీరోయిన్, విలన్. ఆఖరికి కుటుంబనియంత్రణలో పిల్లలకు లిమిటు మూడు. ఇంకా చెప్పాలంటే రిక్షాకు చక్రాలు, ఫానుకు రెక్కలు, గడియారానికి ముళ్లు, శివుడికి కళ్లు; అన్నీ మూడే. ఇలా చెప్పాలంటే ఎన్నో.

నా పేరు రావు. లెక్కలు రావు. నేను చూసిన సినిమాలు లెక్కలేవు. మొదటి ఆట మొదటిక్లాసుకు (ముందునుంచి) మొదటి టిక్కట్టు నేనే తీసుకోవాలి. దీనివల్ల ఎన్ని చొక్కాలు చిరిగాయో చెప్పలేను. మిత్రబృందంలో రెండవవాడు శాస్త్రి. కొంచెం పిరికి. ప్రపంచం అంటే ఏమిటో ఇప్పుడిప్పుడే మా దగ్గరనుంచి తెలుసుకుంటున్నాడు.

మా ఇద్దరికన్న కొంచెం ప్రత్యేకత వున్నవాడు శర్మ. తెల్లకాగితాలను నల్లకాగితాలుగా మార్చగలడు. పాపం అదేం శాపమోగాని పీడుపంపిన ఒక్కకథైనా ఒక్క పత్రిక కూడా తీసుకునేది కాదు. ఇలా కాదని కొన్నాళ్లు, కొన్ని కథల్లోలాగ అక్క పేరో, చెల్లెమ్మ పేరు పెట్టి పంపి చూసాడు. కొందరి పేరు మోసిన రచయిత్రుల పేర్లు పెట్టి చూసాడు. లాభం లేక పోయింది. దీనితో వూరుకునుంటాడనుకొంటున్నారా! తరువాత బెదిరింపు ఉత్తరాలు వ్రాసి పంపేవాడు. 'నాకు కలలోకి వెంకన్న వచ్చి ఈ కథ చెప్పాడు. ఆ కథే ఏ అక్షరం పొల్లు పోకుండా రాసి పంపుతున్నాను. దీనిని ప్రచురించని యెడల వెంకన్నకు అపచారం చేసినట్లవుతుంది. మీ తలలపై ఒక్క వెంట్రుక కూడా నిలవకుండా పూడుతుంది.' కాని వాళ్లు మరీ గడుసు పిండాల్లా వున్నారు. కథ తిప్పి పంపుతూ మా పత్రికలో పని

చేసే చాలా మందికి పూర్తిగా బట్టతలలే. అందుచే మీ కథను జుట్టున్న వాళ్ళు వేసే పత్రికకు పంపుకోండని జవాబిచ్చారు.

కథలు తిప్పి పంపడానికి బోలెడు డబ్బు తగలేసేవాడు. పోస్టుమాను వెనక్కు తెచ్చిచ్చినప్పుడు రెండురోజులు ఇంట్లో కూర్చుని ఏడ్చేవాడు. ఇక అప్పటి నుంచి 'రిటర్న్ పోస్టేజి' పెట్టడం మానేసాడు. ఎరుగున్న వాళ్ళెవరెవరైనా ఏం శర్మా నీ కథలేమయినా పడ్డాయాని అడుగుతే, 'అసలు నా కథలు పత్రికకు చేరుతున్నాయో, లేవో తెలియటం లేదండి. ఈ పోస్టలు డిపార్టుమెంటుంది చూసారూ...' అని చిన్న లెక్చరు దంచేవాడు. ఇది నిజమేమోనని అవతల వాళ్ళు జాలిపడేవారు.

ఆ సంవత్సరమే మా స్కూల్లో ఎన్. సి. సి పెట్టారు. ఎవరు చేరినా చేరక పోయినా మేమునుటుకు తప్పకుండా చేర దలచుకున్నాము. పెద్ద ఆసక్తి వుండి చేరామనుకునేరు. దీనివల్ల చాలా లాభాలు వున్నాయి. మొదటిది అదనంగా రెండు జతల బట్టలొస్తాయి. రెండోది. చలి కాలానికి ఈ బట్టలు తొడుక్కుంటే వెచ్చగా వుంటాయి. మూడవది ఆటలకి, చాకలి బట్టలు తీసుకురానప్పుడు ఇవి ఆదుకొంటాయి. ఫ్రీగా టిఫిన్లు నాలగవది.

బట్టలు తీసుకున్నాము. చొక్కా వేసుకుంటే నిక్కరవసరంలేదు. అంత పొడుగుంది చొక్కా. పైగా ఆ లాగూ చొక్కా తొడుక్కుంటే పదిరోజులు జ్వరంలోపడి లేచి, వాళ్ళలా వున్నాము. అయినా పైన చెప్పిన లాభాలముందు ఇదేం అంత బాధించలేదు.

మర్నాడు సాయంకాలం ఎన్సీసీకి వెళుతున్నాము. దారిలో ఓ పెద్దమనిషి పిలిచాడు. అటువైపు నడిచాము మెట్లదగ్గిరే ఆపి 'ఆగాగు అక్కడే వుండండి. ఏమయ్యా బుద్ధిలేదూ?' అంటూ మొదలెట్టాడు. ఈ అనుకోని సంఘటనకు బిత్తర పోయాము.

'ఈ ఇంటిముందర చెత్త చూడండి. తీసి నెలరోజులవుతుంది. ఇంతవరకు ఇటె వరు వచ్చినపాపాన పోలేదూ. అసలు ఉద్యోగాలు మీ కెవడిచ్చాడు? మీ ఆఫీసరుకు రిపోర్టు ఇస్తాను' అని ఎగరపోగాడు. ఇంకా రాయకూడని మాటలు చాలా అన్నాక,

'ఊ...ఊ వీధంతా తుడవండి. పావలా పారేస్తాను' అరిచాడు.

మాకు కోపం వచ్చింది ఏమయ్యోయ్! మేం ఎవరనుకుంటున్నావ్?' మేము తల పడ్డాము. ఇంకా నలుగురు పోగయ్యారు. అందరూ మమ్మల్నేరిట్టి బలవంతంగా చీపుర్లు అంటగట్టారు చెప్పేది విని పించుకోకుండా వీధంతా వూడిపించారు లేచేసరికి నడ్డు పట్టుకు పోయాయి. ఆ వీధిలో అదృష్టవశాత్తూ మాకుతెలిసి నాయన అటురావటం జరిగింది

'అరెరె: ఏమిటయ్యా? ఈ-పనులు మీరు చేస్తున్నారని మేము ఫలానావారి కొడుకుల మని చెప్పాడు వాళ్ళతో. వాళ్ళాశ్చర్యపోయి, 'మరి ముందు చెప్పలేదేం? ఆ బట్టలు ఆ అవతారంచూసి మున్సిపాలిటీవాళ్లను కొన్నాము' అని క్షమాపణ చెప్పుకొన్నారు. అపుడు తెలిసింది చేసిన పొరపాటు. టోపీలు పెట్టుకురావటం మర్చిపోయాం. బూట్లు కొరుకుతున్నాయని ఇంట్లో వుంచేశాము. 'ఫర్వాలేదండీ. సంఘసేవే కదా' అని ఏడ్వలేక నవ్వి బయట పడ్డాము.

ఆయనలా రాకపోతే ఇంకా ఏం శుభ్రపరచమనే వాళ్ళో కదా. ఆ రోజే ఎన్సీసికి స్వస్తి పలికాము.

స్కూలు ఎలక్షన్సు వచ్చాయి స్కూలు లీడరు పదవికి ఎన్నికలు జరగబోతున్నాయి. నేను తప్పకుండా నిలవాలని నిశ్చయించుకున్నాను. ఎందుకనుకుంటున్నారేమో. 'విద్యార్థుల నిధి' అంతా వీడి చేతుల్లోనే వుంటుంది. ఎంత డబ్బయినా దాన్లోంచి లెక్కా పక్కా లేకుండా కొట్టెయ్యవచ్చు. ఎన్ని సినిమాలకయినా చెక్కెయ్యొచ్చు. ఇదేం పాడుబుద్ధి అనుకోవచ్చు. నేటి బాలురేకదా రేపటి నాయకులు!

దీనికికూడా కొంతడబ్బు ఖర్చుపెట్టాలి. కాగితాలు అచ్చువేయించటం, టిఫిన్లు పెట్టించటం మొదలైనవి వీటన్నిటికి డబ్బడిగితే నాన్న తంతాడు. అందుకని అవతలి వాడి ఎన్నికల కాగితాలపైన నా పేర్లు వ్రాసి పంచసాగాము. ఎలక్షను కాయితాలతో పుస్తకాలు కుట్టుకుని వాడే విద్యార్థులకి ఇది బాధాకరంగా పరిణమించింది. ఈ సంగతి అవతలవాడికి చెప్పి నట్లున్నారు. వాడు రెండువక్కలా తన పేరు అచ్చేయించుకోసాగాడు. చెరపకురా చెడేవంటా అందుకే. దీనివలన వాళ్ళూ నేనూ నష్టపోయాము.

ఎన్నికలరోజు రానే వచ్చింది. పసిపాపకు పాలసీక చూపితే ఓటువేసే కాలమిది. పైగా వాడు పరీక్షలు లేకుండా పాసు చేయిస్తాననటం అందరికి నచ్చినట్టుంది. వాడికి మూడు వేల ఓట్లుపడితే నాకు ముచ్చటగా, మా అభిమాన సంఖ్య మూడు ఓట్లు వచ్చాయి. అవి ఎవరేసుంటారో తెలుసుకునే వుంటారు ఈ అవమాన భారంతో తలెత్తుకోలేకపోయా కొన్నాళ్ళు. కానీ దీనివల్లనయినా పదిమందిలో నా పేరు పడిందికదాని సంతృప్తిపడి వూరట చెందాను.

ఇంతలో మూడునెలల పరీక్షలొచ్చాయి. ఇంకా చాలామంది పుస్తకాలే కొనలేదు. కొన్నవారింకా అట్టలు వేయటంలోనే వున్నారు. అప్పుడేనా పరీక్షలు! వానా కాలం వచ్చిన పరీక్షలకు మా వానాకాలం చదువులకి సరిగ్గా జత కుదిరింది. సెలవు లిచ్చారు.

ఆ సెలవులకు ఢిల్లీనుంచి శాస్త్రి వాళ్ళ మామయ్యకూతురు శశి వచ్చింది. నేను, శర్మ ఓ సాయంత్రం వాడింటి కెళ్ళాము. ఆ అమ్మాయి పంజాబీదుస్తు లేసుకుంది. తెలుగురానట్టే వాళ్ళనాన్నతో హిందీలో మాట్లాడుతూంది. ఇద్దరు తమిళులు కలిసినా, ఇద్దరు మళయాళీలు కలసినా తమ తమ భాషల్లోనే ఎంతో ఆప్యాయంగా మాట్లాడుకుంటారు. కాని ఇద్దరు తెలుగువాళ్ళు కలిస్తే చస్తే తెలుగులో మాట్లాడుకోరు.

'వీళ్లే నా స్నేహితులు' శాస్త్రి అన్నాడు.

'నా పేరు శర్మ' సవినయంగా పరిచయం చేసుకున్నాడు.

'చప్పా' అందామ్మాయి. గతుక్కుమన్నాను. ఎంత ఢిల్లీనుంచి వస్తేమాత్రం ఎందుకలా నోరు పారేసుకోడం? వాడు మొహం మాడ్చుకుని కూర్చున్నాడు.

తెలుగులో రాసితే ఆ అమ్మాయికి అర్థం కాదేమోనని, 'మే రా నామ్ రావు హై' అన్నాను సాధ్యమైనంత స్టయిలుగా! ఆఖరిలో హుంకరించి నట్లనిపించింది.

ఆ అమ్మాయి కిల కిలా నవ్వేసి, 'బహుత్ చచ్చా. చచ్చా' అంది. ఒళ్ళు మండింది అంత చావడానికి నా పేరులో ఏముంది ? నీపేరు శశి, మసిబోసి. కసితీరా తిట్టు కున్నా మనసులో.

ఇంతలో శాస్త్రి మామయ్యొచ్చి అటుగా వచ్చి నేనలా వెళ్ళొస్తా శశీ అన్నారు. 'చచ్చా డాడీ' అందామ్మాయి. అప్పుడు తెలిసింది ఇది అచ్ఛా అయుండొచ్చునని. ఉత్తర హిందూదేశంనుంచి వచ్చే నూటికి తొంభైమందికి ఈ అలవా టుంటుందని.

'మనమేదైనా షినామాకు పోదామా ?' అంది అక్కడేవున్న ఇంగ్లీషు పేపరు తిర గేస్తూ. మాటలు కొంచెం ముద్దుగా, ముద్దగా వున్నాయి.

'మంచిచేడుకు పోదామా?' అడిగింది. మంచి చేడేమిటి ? చెడ్డ చేడేమిటి ? సినిమాల పుట్టుయిన నాకు ఆ సినిమా అసలు పుట్టిందో లేదో తెలియలేదు.

శర్మ తేరుకొని 'మంచీ—చెడూ' అని సరిచేసాడు. ఇన్ని సినిమాలు చూసిన నాకు ఇది తెలియక పోవటం చిన్నతన మని పించింది. ఏదో మాట్లాడాలి 'ఇంగ్లీ షులో 'డ' అని అక్షరం వున్నప్పుడు దానిని తెలుగులో 'డ' అని చదవాలి' చెప్పాను. నావైపు కృతజ్ఞతగా చూసి, మళ్లీ పేపర్లో తలదూర్చింది.

'పోనీ రాజూపేడకు వెళదామా?,అడిగింది. అవుది, గేదెది విన్నాకాని ఇదెప్పుడూ విన లేదే. మళ్లీ శర్మే ఈసారికూడా 'రాజా—పేద' అని సరిచేసి పకపక నవ్వాడు 'మరి రావుగారట్లా షెప్పారే' అంది నావైపు కొరకొరాచూస్తూ. నాతల కొట్టేసినంత పనయింది. వాళ్లిద్దరూ గొల్లుమన్నారు అంటే నవ్వారు. మళ్లీ వాళ్ల సంభాష ణలో జోక్యం చేసుకోలేదు.

సెలవులయిపోయాయి. స్కూళ్ళు తెరి చారు. స్కూలుకు తసిఖీజరిగే రోజు లొచ్చాయి. అందరు పిల్లలు సంచీలు పట్టనన్ని పుస్తకాలు మోసుకొచ్చారు. మా తరగతి వాళ్ళు తప్ప అన్ని తరగతుల పిల్లలు తమ తమ గదులను శుభ్రంగా వుంచారు. మావాళ్లు వట్టి బద్ధకస్తులు. మా మాస్టారు తెలివి మంతులనేవారిని అక్కడక్కడ సరివారు. డి. ఇ. ఒ. గారు వచ్చేసరికి క్లాసంతా సంతలావుంది.

కుదురులేని...

ఆయన వచ్చీ రాగానే క్లాసునుచూసి, 'ఇదేమిటిలావుంది? పాఠశాలనా పశువుల శాలనా' అని గొంతుచించు కరిచారు.

'చేరసాల' శర్మ కీచుగొంతుతో అరిచాడు.

'ఎవరది?' గద్దించారు. మాస్టారుగారు కంగారు పడిపోతున్నారు. ఎవరూ మాటాడ లేదు.

'మీరు చెప్పకపోయినా నేను పట్టుకో గలను' అని ఓమారు పళ్ళుకొరికి, 'మీ తరగతిలో అస్తమానం వాగేవారు, నిల్చొనేవారు, ఇతరులను కొట్టేవారు ఎవరో చెప్పండి?' అన్నారు విద్యార్థుల నుద్దేశించి

శాస్త్రిలేచి నించున్నాడు. దొంగను పట్టేసానన్నట్లు ఒకసారి కాలరు సవరించి మాస్టారువైపు గర్వంగా చూసి, శాస్త్రి వేపుచూసి నువ్వేనాని అడిగారు.

'కాదండీ' శాస్త్రి జవాబిచ్చాడు.

'మరెవరు ? ఫర్వాలేదు చెప్పు.' అభయ మిచ్చారు.

తమపేర్లు ఎక్కడ చెప్తాడో అని అల్లరిపిల్లలు భయపడి పోతున్నారు

'మా మాస్టారు.'

క్లాసంతా గగ్గోలయి పోయింది. మాస్టారి మొహం ఈస్ట్ మన్ రంగులోకి మారిపోయింది. తరువాత వాడి వీపుమీద రెండుగుద్దులు పడ్డాయనుకోండి. అదివేరే సంగతి. కాని శాస్త్రి తెలివికి సాహసానికి ఇదో గీటురాయిగా నిలిచింది.

అరునెలల పరీక్షలు దగ్గర కొస్తు న్నాయి. మూడునెలల పరీక్షలు చెడిపీనం దుకు ఈ పరీక్షలయినా బాగా రాయాలని నిశ్చయించు కొన్నాము. శాస్త్రి, శర్మ మా ఇంట్లోనే, నాకని ఒక గదివుండేది కాబట్టివచ్చి చదువుకునేవారు. ఎంతమేలు కుందామనుకున్నా రాత్రి తొమ్మిదికంతా నిద్ర ముంచుకొచ్చేది. మా అవస్థచూచి అక్కయ్య ఒక కిటుకుచెప్పింది. వేడి టీ తాగుతే నిద్దరరాదని ఎంతసేపయినా చదు వుకో వచ్చని.

'ఈ రోజునుంచే ఈ పద్ధతవలం బిస్తా నక్కా' అన్నా, చెప్పంగానే మాట విన్నందుకు మహా సంతోషపడి పోయిం దామె. తనే టీ కాచి ఫ్లాస్కులో పోసి తెచ్చిచ్చింది కూడా. కాని పాపం తనకేం తెలుసు మాకునచ్చిన విషయం టీ తాగడం అని.

టీ తాగంగానే నిద్ర మరీ ఎక్కువయి పోయింది. ఇది తెలిస్తే మళ్ళీ టీ కాచివ్వ దని తలుపులు బిగాయించి లోపల దీపం వుంచి ముసుగుతన్నాము ఇలా కొన్నిదినాలు జరిగాయి. కాని ఈ ప్లాను అట్టేకాలం సాగలేదు. ఓ రోజు ఫ్లాస్కుకోసం తిరిగి వచ్చి మేము నిద్రపోవడం గమనించిందట. గాఢనిద్రలోవున్న మాకు ఆమె తలుపులు బాదటం వినిపించలేదు. మర్నాడునుంచి టీ పెట్టివ్వటం మానేసింది.

మరునాడు తొమ్మిదయింది. నిద్రవస్తు న్నట్లనిపిస్తుంది. పడుకుంటే నిద్దరరాదు. అలవాటయిన ప్రాణాలు. టీ తాగుతే, కాని నిద్ర వచ్చేటట్లు లేదు. అక్కయ్యకు మా మీద ఎలాగూ నమ్మకం పోయింది. ముగ్గురం సైకిలు తీసుకొని దూరంలో వున్న హోటలుకు వెళ్ళాము. వేడి, వేడి (తే) నీరు సేవించాము

శర్మ అమాంతం టేబిలుమీదపడి నిద్రపోసాగాడు. మా ఇద్దరి పరిస్థితి ఇంచుమించు అలానేవుంది. వాడిని లేపి తూలుతూ బయటకు వచ్చాము. ఎదురుగా రెండు సినిమా టాకీసులున్నాయి. ఒక దానిలో ఇంగ్లీషు—ఇంకో దానిలో తెలుగు. సినిమా చూస్తే నిద్రపోతుంది. అప్పుడు వచ్చి చదువుకోవచ్చు. శర్మ, శాస్త్రి దీని కంగీకరించారు. రెండు సినిమాల 'వాల్ పోస్టర్లు' జతచేసి చూసాము. తెలుగు ముందు ఇంగ్లీషు బలాదూర్. తెలుగు సినిమాకుపోవ నిశ్చయించాము.

సినిమాని రబ్బరులా, చ్యూయింగు గమ్ములా, ఉడకబెట్టిన బెండకాయ తీగలాగ సాగదీసి వదిలేసరికి ఒంటిగంటన్నరయింది. తిరుగు ప్రయాణం కట్టాము. శర్మ సైకిలు సారథ్యం వహించాడు. నేనెందు కైనా మంచిదని వెనకాల కూర్చున్నాను. శాస్త్రిముందు కూర్చుని ఆంజనేయ దండకం వల్లిస్తుండగా బండి కదిలింది. వీధులన్నీ నిర్మానుష్యంగా చిమ్మ చీకటిగా వున్నాయి. ఏం మున్సిపాలిటీ వాళ్ళో ! ఒక్కోసారి పగలు పన్నెండయినా దీపాలు వెలుగుతూనే వుంటాయి. ఇలాంటప్పుడు

డవు. తప్పి పూడ్చని గోత్రుల్లో, అడ్డ దిడ్డంగా వేసిన కంకర్రాళ్ల మీద పడుతూ లేస్తూ బండిముందుకు దూసుకుపోతూంది. ఇంతలో సడన్ బ్రేకు పడింది. అదురుకు తూలి కిందపడ్డాను. శాస్త్రి దండకం ఒక్కక్షణం ఆగి తిరిగి ఎక్కువయి పోయింది. లేచి చూద్దునుకదా! నల్లటి ఓ ఆకారం కనిపించింది. ఒకవేళ శాస్త్రి దండకానికి మెచ్చి సాక్షాత్తు ఆ ఆంజనేయ స్వామి ప్రత్యక్ష మయ్యాడేమోనని చేతులు జోడించి అనుమాన నివృత్తికోసం పృష్ట భాగంవైపు చూసాను.

హనుమంతుడు కాదు ఎవరూకాదు గళ్ల పంచకట్టి కోరమీసాలతో భీకరాకారం.

'మర్యాదగా డబ్బులు ముందు పెట్టండి' అరిచింది భీకరాకారం. 'డబ్బా. చిల్లిగవ్వ లేదు' శర్మ ధైర్యం పుంజుకొన్నాడు. సర్రున బొడ్లోంచి కత్తిలాగాడు. వణికి పోతూ జేబులు చూపించాను. ఏమను కున్నాడో ఏమో. ఓసారి బుర్ర గోక్కొని టార్చిలైటు తీసి మా ప్యాంట్లపైన వేసాడు. 'ఇవి టెర్లిన్ ప్యాంట్లా ?' అడిగాడు.

ఎంతో డబ్బుపోసికొంటే ఇవి టెర్లి నాని అడుగుతాడా? నిజానికి వీడి తప్పేం లేదు. ఇంతకన్న బాగా కనిపించే గుడ్డలు బజార్లో రూపాయికి, రెండు రూపాయల కమ్ముతున్నారు. అయినా వీడి అనుమానం తొలగించాలి.

'ఇవి మూడు పైసల నిజమైన టెర్లిన్ వండి'. గర్వంగా అన్నాను.

'నాది రష్యాది. నాది అమెరికాది' శర్మ, శాస్త్రి కూడా తమగొప్ప చెప్పుకున్నారు.

'ప్యాంట్లు ఇప్పి ఇటివ్వండి' గర్జిం చాడు.

'ప్యాంట్లా...ఎందుకు ?'

'ఇస్తారా. ఇవ్వరా' కత్తి మీదకు లేచాడు. నేను, శర్మ గబ గబ విప్పిచ్చే సాము 'నీది' శాస్త్రి నుద్దేశించన్నాడు

'నావా...నేను డ్రాయరు...' నసిగాడు.

'అవన్నీ పనికిరావు. ముందిప్పు' గుడ్లురిమి చేసాడు.

డ్రాయరులేదని అబద్ధంచెప్తే ఏమైనా వింటాడేమోనని శాస్త్రి వేసిన పథకం నిష్ఫలమయింది. చొక్కాలు ప్యాంట్లు అన్నీ తీసుకొని చీకట్లో కలిసిపోయాడు. వట్టి బనియన్లతో, డ్రాయర్లతో ఇంటికి చేరుకున్నాము. అప్పటి నుంచి రెండోఆటకు పోకూడదని ఒట్టు పెట్టు కున్నాము.

బంగారంవంటి పాంట్లు పోయాయన్న దిగులుతో ఆరు నెలల పరీక్షలుకూడా పోగొట్టుకున్నాము.


మరి కొన్నాళ్లకు స్కూలుకు మాకు అధికార పూర్వకంగా బుణంతీరే రోజులు వచ్చాయి. స్కూల్లో పెద్ద మీటింగు ఏర్పాటు చేసారు. ఓ చిన్నసైజు మంత్రి గారిని కూడా ఆహ్వానించాము. సాయంకాలం ఆరుగంటలకు సభ. అయితే అలవాటు, ఆన వాయితీ ప్రకారం ఆయన ఏడుగంటల కొచ్చారు. కాఫీ, టిఫిన్లు సేవించాక మొదలైంది కార్యక్రమం. మొదట మంత్రిగారు ఉపన్యాసం ఇచ్చారు, పాత చింతకాయ పచ్చడే. తరువాత తెలుగు మాస్టారుగారులేచి, 'మన పాఠశాల నవ యువ కవి శర్మ తను రచించిన పద్యములు చదువుతాడు' అన్నారు. శర్మ అందరివైపో సారిచూసి స్టేజిపైకి నడిచాడు.

ఫోటోగ్రాఫరు తన మెడలోని కెమెరా సవరించుకోటంచూసి తెలుగు మాస్టారు గబుక్కున మంత్రిగారి పక్కన కూర్చు న్నారు జిగీలుమని మెరుపు మెరిసింది. ఇది చూసి కడుపుమండిన హెడ్ మాస్టారు ఆయనకేదో పని పురమాయించి తన కుర్చీ దగ్గరగా వేయించుకున్నారు. తెలుగు మాస్టారు ఆపని ఇంకొకరికి అంటగట్టి అక్కడే బైఠాయించారు.

శర్మ మైకుముందు నిలచి గొంతు సవ రించాడు.

అవవలె నన్ను అధిపతి
కావలయు మంత్రి అనుమతి
లేనిచో తిరుపతే నీగతి
తెలుసుకోండిదా జీవిత నీతి.

జనం ఒక్కసారి గొల్లుమన్నారు. వీడింకా ఈ...ఈ...అని దీర్ఘం తీస్తూనే వున్నాడు. మంత్రిగారి ముఖం ఎర్రగా కందగడ్డలా తయారయింది. 'ఎవర్రా సారీ మతిలేని గితి?' హెడ్మా తెలుగుకేసి గుర్రు మని చూసారు. తెలుగు శర్మకేసి మిర్రుర చూసారు! ఏమిటిలా రాసాడు? వ్రాసినా ఎలా చదవ గలిగాడు ధైర్యంగా? అందరూ ఆశ్చర్యపడ్డారు. శర్మ ఏమీ తొణకకుండా, 'నన్ను సరిగా అర్థం చేసుకోండి దీని అర్థ మేమిటంటే ఎంత గొప్పవాడైనా సరే మంగలి అనుమతి లేకుండా కుర్చీలో కూర్చుంటే వాడికి గుండుగీసే ప్రమాదం వుంది. ఇదేం తెలుపుతుందంటే భారత దేశంలో ప్రతి పనికి అనుమతంటూ వుం డాలని' తెలుగు సినిమా పాటల్లాగా రెండ ర్థాలలో వ్రాసిన పీడిని ఏమనాలో చెప్పడు లేదెవరికీ.



శర్మ ఇంకో పద్యం అందుకున్నాడు.

మగువల కొంగులు
మగవారి అంగీలు
కృష్ణపక్ష చంద్రురీతిన
క్షీణించెనే శ్రీఘ్ర గతిన

సభలో కలవరం బయలుదేరింది. మగవారు చొక్కలు బొడ్డుకిందకు లాక్కున్నారు. ఆడవారు కొందరు కోపంతో ముఖాలు ముడిచారు. మరి కొందరు నిండుగా పైటలు కప్పుకుందామనుకున్నారు కాని భుజమే దిగని ఆ కొంగులతో అది అసాధ్యమయింది. వీడింకొక పద్యం అందుకోబోయాడు కాని ఏం రభస జరుగుతుందో నని మాస్టర్లందరు కలసి వాడినికిందకు లాగేసారు.

పబ్లికు పరీక్షలు దగ్గర పడుతున్నాయి. ఇంకావుంటే మహా నెలవుంటుంది. కాని ఎంత చదివినా బుర్రకెక్కనిదే పైగా అశోకుడిపైన అక్బరుపైన కోపంకూడ వచ్చింది. అసలు వీరెందుకు పుట్టారు? అప్పటివాళ్ళకి కుటుంబ నియంత్రణ తెలియదూ? పోనీ పుట్టారయ్యా. ఈ పనులెవ్వ ఎవరు చేయమన్నారూ?

వెనన సోషలుపుస్తకం ఇంత లావుండటమా? 1969 కే ఇంత లావుగావుంటే ఇంక 2069 కి ఎంత లావుంటుందో! పాపం వాళ్ళన్ని గుర్తుంచుకోవాలో. జాలిపడ్డాము. ఇంతలో ఓ ఉపాయం తట్టింది. 'ఒరేయ్' గట్టిగా అరిచాను.

ఉలిక్కిపడ్డారిద్దరూ. 'ఏ మొచ్చిందిరా?'

'పూర్వం ఋషులు వేదాలు రాగయుక్తంగా నేర్చుకొనేవారు. అవునా?'

'అవును' వాళ్ళు చిరాగ్గా చూశారు.

'అలానే మనమెందుకు మన పాఠాలు సినిమా పాటల రూపంలో నేర్చుకోకూడదూ?' వ్వాట్! ఇంత తెలివైన ఆలోచననే చేసినందుకు, అది వాళ్ళకు తట్టనందుకు, ఆనందపడి, విచారపడి రవ్వాకాశానికి ఎత్తి, కింద పారేశారు.

'మొదట అశోకుడుచేసిన పనుల ను పాటలరూపంలో కడదాం. ఏపాట పెడితే బాగుంటుం దంటారు?' అడిగాను.

'గుండమ్మ కథలోనిది' శాస్త్రి ఉత్సాహంగా అరిచాడు.

'వోర్నాయ్యనాయ్. మూగమనస్సులోంది పట్నాలి' కయ్యాకి దిగాడు శర్మ.

'ఆగండ్రా నేను చెప్పేది వినండి.' అత్తా ఒకింటికోడలే 'సినిమాలో' అశోక వనమున సీతా పాటతెలుసా' నేను కల్పించుకోక తప్పలేదు.

'తెలీకేం. శోకించి వియోగముచేత' శాస్త్రి అందుకున్నాడు

'ఆగాగు. అలాగే అశోకుడను మహరాజు కట్టించె గృహములనంతా.'

బాగుంది బాగుంది ఇదరు మెచ్చుకున్నారు.

ముగ్గురం పాఠాలన్నీ పాటలరూపంలో పాడుకోసాగాము. ఇంతలో మా నాన్న పరిగెత్తుకొచ్చాడు. చదువుకోండంటే సినిమాపాటలు పాడతారా అని స్నేహితులున్నారని లేకుండా లెంకిజెల్ల కొట్టేశాడు.

ఛీ ఛీ. ఏం లోకమో. మంచిపనులకెపుడూ ఆటంకమే కదా! పరీక్షలు దగ్గరయ్యేకొలది శర్మ గడ్డాలు, మీసాలు పెంచటం మొదలెట్టాడు. ఇంటోళ్లు లిరుపతి మొక్కని చెప్పాడుగాని వాడసలి వుద్దేశ్యంవేరు. ఇలా గడ్డాలు మీసాలుపెంచి రవుడిలా తయారవుతే వాచర్లెవరూ వీడి దగ్గరకురాదట. వీడు స్వేచ్ఛగా కాపీలు కొట్టుకోవచ్చుట. నేను, శాస్త్రి అలా తయారవుదామని కేశాలు పెరిగే తైలాలు రోజూతెచ్చి పట్టించసాగాము. రాలేదు సరికదా వున్నదికూడా వూడటం మొదలెట్టింది. ఆ ప్రయత్నం విరమించాము.

పరీక్షలు వచ్చాయి. ఆపరేషను కన్న, థియేటరులోని కత్తులు కటార్లు చూస్తే బయం ఎక్కువ. అలానే పరీక్షకన్న దానికి చేసిన హంగమాచూసి చాలామంది జడుసుకున్నారు. ఇంగ్లీషు తెలుగు స్వంత తెలివితో లాగేసాము. లెక్కలు పక్కవాడిది చూసి ఎక్కించాము. సోషలు స్టడీస్ నాడే బండికి గండం. మేమనుకున్న ప్రశ్నలు రెండోమూడో వచ్చాయి. అశోకుడుచేసిన పనులు వివరించమని ఒకప్రశ్న పాట గుర్తుకు తెచ్చుకున్నాను. అశోకుడను మహరాజా...ఆ తర్వాత 'శోకించె వియోగము చేత తప్పించి అసలుమాట గుర్తుకు రాలేదు. ఒకప్రశ్నకు మర్చిపోయి సినిమా పాటే వ్రాసేసాను. శర్మ, శాస్త్రిలవేపు చూసాను వాళ్ళఅవస్థ వాలానే ఉంది.

ఇంకో ఆయుధం ప్రయోగించాను. జేబులోంచి కాయితంతీసి వ్రాస్తున్న కాగితం లకింద దాచాను. కాళ్ళు చేతులు విపరీతంగా వణికిపోతున్నాయి. వాచరు నా దగ్గరకు వచ్చారు. 'ఎందుకలా తాళం వేస్తున్నావ్?'

అందరూ నావేపు తిరిగారు 'నేనా?' ఈ అభాండం సహించలేక పోయాను. 'చెప్తే నీ క్కాదూ' రెట్టించాడు వాచరు. కాళ్ళకేసి చూసాను అప్పుడర్థమయింది. అది 'డప్పు'కాదని కాళ్ళు వణకుతూ బల్లకు చేస్తున్న చప్పుడని బల్లకు కాళ్ళు అదిముంచాను.

వాచరక్కడనుంచి పోగానే కాయితాలు ఎత్తి కాపీ చూస్తూ మెల్లగా వ్రాయసాగాను. ఇంతలో పెద గాలి వీచింది.

కాపీ కాస్తా ఎగిరి గాలిలో అలా అలా తేలుతూ వాచరు మొహానికి అతుక్కుంది. కుక్కిన పేనులా వుండిపోయాను.

ప్రపంచ పటమిచ్చి చైనా రాజ్యాన్ని పాకిస్తాను రాజ్యాన్ని గుర్తించ మంటాడు. ఎక్కడని గుర్తించడం? వాళ్ళు రోజుకొక గ్రామాన్ని కొల్లగొడుతూ ఆక్రమిస్తున్నారే. పైగా పెద్ద పెద్ద వాళ్ళకే సరిహద్దు సమస్యలు అర్థంకాకుండా చస్తున్నారు. మమ్మల్ని గుర్తించమనటం ఎంత అన్యాయం?

బిట్‌పేపరు అని ఇంకో టిచ్చారు. బీహారు ముఖ్యమంత్రి ఎవరు? పంజాబు ముఖ్యమంత్రి ఎవరు? రోజుకొక మంత్రి మారే రోజుల్లో యీ చచ్చుప్రశ్నలేమిటి? ఇంకోటి చూద్దామంటే అదీ అలానే ఏడ్చింది. మనదేశములోని రాష్ట్రములెన్ని? ఎప్పుడెన్ని అవుతాయో తెలియదు. పదిహేడు అని వ్రాసి బ్రాకెట్‌లో డెబ్బయిఏడు కావచ్చును. అని వ్రాశాను. సాంబారు లేకు ఎక్కడుంది? అమాత్రం తెలియదూ ఉడిపిహోటళ్లలో పెద్ద గంగాళం నిండా చేసి పెడతారు. అదే వ్రాసాను.

బయటకు వచ్చినతరువాత మా ఫలితాలు ముందే తెలిసినట్లనిపించింది. ఆడుతూ, పాడుతూ రోజులు క్షణాలుగా గడిపేశాము.

'రేపే మనపరీక్ష ఫలితా లొస్తాయట'

శర్మ పరిగెత్తుకొచ్చాడు.

'రేపా? ఎవరు చెప్పారురా' శాస్త్రి కంగారుగా అడిగాడు. వాడికప్పుడే భవిష్యత్తు తెలిసినట్లుయి గొంతులో ఏడుపు జీర కలిసింది.

'నిండా మునిగినవాడికి చలేమిట్రా' శర్మ విసుక్కున్నాడు. శాస్త్రినిచూస్తే జాలేసింది. 'ఆ పేపర్లు తీసుకొచ్చే రైలు పడిపోతుందిరా: రోజూ ఎన్నిరైళ్లు పడుతున్నాయో మనం పత్రికలలో చూడటం లేదూ' భరోసా ఇచ్చాను. అయినా లోపల్లో భయంగానే వుంది:

'రేపు జ్వరంతో పడుకుంటె చివాట్లు వాయిదా పడతాయేమో!' శాస్త్రి అన్నాడు.

'అదీ బానేవుంది, కాని జ్వరం రావటం ఎలా?' నా సందేహం.

'ఉల్లిచేయుమేలు తల్లికూడా చేయదని మీకు తెలుసా?' శర్మ అడిగాడు మమ్మల్ని.

'తెలియదు' ఒప్పుకున్నాము.

'అయితే వినండి బాష్పవాయువు నుంచి తప్పించుకోవాలన్నా జ్వరం రావాలనుకున్నా ఇది అమోఘంగా పనిచేస్తుంది' శర్మ చెప్పిన విధంగానే చేతులకింద ఉల్లిపాయ లుంచుకు పడుకున్నాము. కాని నిద్దట్లో అవెక్కడో జారిపోయాయి.

మర్నాడు త్వరగాలేచి రిజల్ట్సువస్తే భోజనాలు దొరకవని ముందుగానె భోంచేసేసాము. ముగ్గురు పిచ్చాపాటీ మాట్లాడు కుంటున్నాము. ఎంతసేపటికి పేపరురాలేదు.'

'నే చెప్పలేదురా ఆ బండెక్కడో హరీ అంటుందని. రండి పోయి గోటీబిళ్ల ఆడుకుందాం.

ముగ్గురు బయటకు పరిగెత్తబోయాము. గుమ్మంలోనే నాన్న పేపరుచ్చుకు కనబడ్డాడు.

'మీ నెంబర్లెంతరా?' పోయిందని తెలుస్తే వీధిలోనే పళ్ళూడకు తీట్టేస్తాడని మా తరగతిలో పాసవుతాడన్న ధీమాగలవాడి నెంబరు చెప్పాను. శర్మ శాస్త్రి ఇంటికి జారుకున్నారు.

నాన్న పేపరుచూసి 'గోవిందా గోవిందా' వెటకారంగా అరిచాడు. నా నెంబరదికాదని అసలు నెంబరు చెప్పాను. ఓసారి కోపంగా చూసి 'పైకెక్కిందిరా' అన్నాడు. నేను ప్యాసయ్యానా? నమ్మకం కుదరలేదు.

'ఎక్కడ' అన్నాను ఆత్రుతగా.

'కొండపైకిరా నీ నెంబరు వేయటానికి ఇక్కడ చోటులేదట. అయినా నీకు చదువేం అబ్బుతుందిరా' అని తిట్టి తిట్టి అలసిపోయి వగరుస్తూ కుర్చీలో కూర్చున్నాడు ఇంతలో మా అమ్మ వచ్చింది.

ఏల్లు లెప్పుడు తనయులవైపే! నా పరీక్ష పోయిందని తెలుసుకొని 'వెధవ పరీక్ష పోయినందుకా ఇంత రాద్ధాంతం చేస్తున్నారు. వచ్చేసారి ఫస్టున పాసయి మంచిఉద్యోగం చేస్తాడు' అంది.

'ఆ చేస్తాడు పెద్ద ఉద్యోగం' నాన్న ఉత్తరీయం దులిపాడు. మళ్ళీ అందుకున్నాడు' 'ఈ ఎస్సల్సీ ఫెయిలుకు ఎవరూ బంట్రోతు వుద్యోగంకూడా ఇవ్వరు'

'ఏం ఎందుకు?' అమ్మడిగింది.

'కొంచెం మిడిమిడి జ్ఞానంకదూ నీళ్లు తోడమన్నా బట్టలు పిండారేయమన్నా రూల్సు రూల్సు అంటారు అందుకని'


'మరి నన్నెందుకు మూడో క్లాసుతోనే ఆపేయులేదు? అసలే ఉద్యోగాలు దొరకనీ కాలంలో అప్పుడే ఒక ఉద్యోగం పోయినందుకు విచారంవేసింది. దీనివలన ఓసత్యం బోధపడింది. ఎక్కువ చదివినా ఉద్యోగాలు దొరకవు.

'నోరు మూసుకొని వెళ్లి సెప్టెంబరుకు చదువుకో' అరిచాడాయన నోరు మూసుకు నెట్లాలని అడుగుదామనుకున్నా గాని నీ అతితెలివి నాదగ్గరకాదు మనసులో చదువుకో అంటాడేమోనని వూరుకున్నాను.

మర్నాడు ముగ్గురు ఇంట్లో సమావేశమయ్యాము. ఏడాది పోయిందంటే విచారం వేసి రెండు నిమిషాలు మౌనం పాటించాము. ఆ తరువాత పరీక్ష పోవటానికి కారణాలు వెదికాము, కుదురుగా కూర్చుని ఒక్కగంటయినా చదివామా? కుదురు రాక పోవటానికి కారణం ఏమిటి? అ ఇప్పుడు గుర్తుకు వచ్చింది. ఒక్కరోజయినా చదవటానికిముందు దేవుడిని తలచుకున్నపాపాన ...పాపం శమించుగాకపుణ్యానపోయామా?

మా ముగ్గురికి వడుగయింది. కాని ఒక్కరికి సంధ్యకాదుకదా కనీసం గంజి వార్చటంకూడా చేతకాదు. శర్మ జందెం ఎప్పుడూ మొలతాడు కుంటుంది. నది స్టాండుకు వేలాడుతూంటుంది. శాస్త్రిది పోనేపోయింది. ఇంట్లోవాళ్లకు తెలియకుండా ఎప్పుడు బనియనుమీదే వుంటాడు.

చేసిన తప్పులకు లెంపలేసు కున్నాము. వినాయకుని పూజించకుండా మొదలెట్టినందుకు ఏపనీ సక్రమంగా జరగలేదు. ఈసారి ముందుగా విఘ్నేశ్వరుని పూజించి చదువు మొదలుపెట్టాలని దృఢ నిశ్చయానికి వచ్చాము. శర్మ గణపతిపై పద్యాలు వ్రాయటానికి కూర్చున్నాడు. నేను శాస్త్రి వినాయకుని పటం పూలు పండ్లు తీసుకు రావటానికి బజారుకు బయలుదేరాము.



విదేశాలలో కాంచన



"...చెప్పాలంటే రోజులు చాలవు..."


'శివందమన్' అనే తమిళ సినిమా షూటింగ్ సందర్భంలో కుమారి కాంచన ఇటీవల విదేశాలు కొన్ని వెళ్ళివచ్చారు. ప్రఖ్యాత రచయిత, దర్శకుడు నిర్మాత శ్రీధర్ 'శివంద మన్' (ఎర్రమన్ను) అనే సినిమాను హిందీ తమిళ భాషలలో తీస్తున్నారు. హిందీలో వహీదా రాజేంద్రకుమార్‌లు, తమిళంలో కాంచన, శివాజీగణేశన్ నాయికా నాయకులు.

ఈ సినిమా షూటింగు సందర్భంలో కాంచన స్పెయిను, రోము, ఇటలీ, స్విట్జర్లాండు, పారిస్ వంటి ప్రదేశాలకు వెళ్ళివచ్చారు.

'మా విదేశ యాత్ర కరాచీతో ప్రారంభమయ్యింది. కరాచీ టు లెబనాన్. అక్కడించి రోమ్.. రోమ్ చూడడానికి కొంత పురాతన నగరంలా కనిపిస్తుంది. యూరోపు నగరాల్లో రాత్రి ఎనిమిదయినా చీకటి పడదు. షూటింగ్‌కి యిదో పెద్ద సదుపాయం. మా షూటింగులో కొంత భాగం అక్కడ 'కొలిషన్' అనే ఒక స్టేడియంలో జరిగింది. ఇది జూలియస్ సీజర్ కాలంలోదట. వేలకొద్దీ జనాలు కూర్చోడానికి వీలుగా గ్యాలరీలాటి కట్టడం అది. రాజు, రాణీలవంటివారికి కూర్చోడానికి వీలుగా ప్రత్యేక స్థానాలున్నాయి. స్టేడియానికి క్రింది భాగంలో బోనులున్నాయి. నేరం చేసిన వారిని (అన్ని నేరాలకూ అదే శిక్ష కాదు) అక్కడ నిలబెట్టి బోనుల్లోని పులుల్ని లేక సింహాలను వదులుతారట. అది ఆ కాలం కథ. అక్కడ షూటింగు అయ్యాక, విక్టర్ మాన్యుయల్ అనే ఒక పాలరాతి భవనంలో కొంత చిత్రీకరించారు.

రోమ్‌లో త్రీ కాయిన్స్ ఫౌంటెన్‌కి వెళ్ళాము. అక్కడొక పెద్ద ఫౌంటెన్ వుంది. అక్కడికి వచ్చిన వారు లీరాన్ (ఆ దేశపు నాణాలు) ను వెనక్కి తిరిగి చూడకుండా వెనక్కి ఆ ఫౌంటెన్‌లోకి గిరాటు వేసి, వెళ్ళిపోతే రోమ్ మళ్ళీ తిరిగి చూసే భాగ్యం కలుగుతుందని ఓ నమ్మకం ఉందట. రోమ్ తిరిగి చూడాలని ఎవరికి ఉండదు! మేము కూడా అలాగే చేశాము. రోమ్‌లో వాటికన్ చూశాము. అటు నుంచి స్పెయిన్‌లోని బార్సిలోనా చేరాము. అక్కడ ఆనాడు కొలంబస్ ఎక్కి ప్రయాణం చేసిన పడవ వుంది. ఎంతో భద్రంగా ఉంచారీనాటికీ... అవన్నీ చూసి నే నెంతానందించానో.....నన్నింత అదృష్టవంతురాలిగా చేసిన శ్రీధర్‌గారికి నేనెంతో ఋణపడి ఉన్నాను' అందామె.

'విదేశాలలో నన్ను బాగా ఆకర్షించినది పిల్లలు. ఎంత చక్కగా, ముద్దుగా, బొద్దుగా, ఆరోగ్యంగా ఉన్నారో. అబ్బబ్బ.....ఎంత ఆనందం పుట్టిందో... ఆ...... అనక బార్సిలోనాలోని ఎమ్యూజ్‌మెంటు పార్కులో కొంత చిత్రీకరణ జరిగింది. ఎలక్ట్రిక్ కారులో నాయిక, నాయకులు కూర్చుని ప్రయాణం చేయడం అన్నమాట. ఆ కారు భయంకర



"విదేశాల వింతల్లో ఆనందం" : శివాజీ గణేశన్, కాంచన.

మైన వేగంతో ఏ కొండలాటిది ఎక్కుతూంది. తిరిగి అంతకన్న వేగంగా క్రిందికి దిగుతుంది. ఈ షూటింగు అయ్యాకే మేము బుల్‌ఫైట్ చూశాము. అక్కడ కూడా మామీద కొంత చిత్రీకరించారు. ఆ షూటింగు అయ్యాక రాత్రి ఒక నైట్ క్లబ్‌కి వెళ్ళి టాప్ డాన్స్ అనే నృత్యాన్ని చూశాము. బార్సెలోనా నుంచి జూన్ 17 వ తేదిన జూరిచ్ (స్విట్జర్లండ్) చేరుకున్నాము. మంచుతో కప్పబడిన ఆల్ప్స్ పర్వతాలు... పచ్చని పచ్చిక మైదానాలు....ఎంత రమణీయమైన ప్రదేశమో.....

జూరిచ్ నుంచి సుమారు 120 మైళ్ల దూరంలో వున్న ఇంటర్ లాకెన్ అనే ప్రదేశానికి వెళ్ళాము. రెండు ఎత్తైన పర్వతాలను కలుపుతూ ఒక యినప తాడుంటుంది. ఆ తాటిమీద ఏ బండి వంటిది అమిత వేగంతో పోతుంది. అక్కడ నాయికా, నాయకులమీద కొంత చిత్రీకరించారు. తరువాత యాంగ్‌ఫ్రో అనే చోట చిత్రీకరించారు. ఆ పేరు తమాషాగా ఉండడంవల్ల ఒకటికి మరోసారి ఆ పేరు వుచ్చరించుకున్నా నేను. అది విన్న వహీదా 'ఆ ముక్కకు నీకర్థం తెలుసా' యాంగ్‌ఫ్రో అంటే యవ్వన సుందరి అని అర్థం అన్నారు.. యాంగ్‌ఫ్రో చేరేసరికి సుమారు మధ్యాహ్నం అయ్యింది. అక్కడ నడవడానికి మన షూస్ పనికిరావు. ప్రత్యేకమైన షూస్ అద్దెకు తీసుకున్నాము. ఒక పాటలో కొంత భాగం అక్కడ మామీద చిత్రీకరించారు. ఆనక చైర్‌లిఫ్ట్‌లో కొంత చిత్రీకరించారు. చైర్‌లిఫ్ట్ అనేది ఒక వాహనం. రెండు పర్వత శిఖరాలను పట్టాలతో కలుపుతారు. దాని మీద ఇద్దరు కూర్చోడానికి వీలైన కుర్చీవంటిది ఒకటి భయంకరమైన వేగంతో వెళుతుంది...

ఈ షూటింగులతో ఇంటర్ లాకెన్‌లో పని ముగిసింది. తిరిగి జూరిచ్ వచ్చాము. అక్కడినుంచి పారిస్ వచ్చాము. అక్కడ సూర్యుడు సహకరించనందువల్ల.....షూటింగు ఏ మూడు రోజులు వాయిదా పడింది. పారిస్ అంతా చూశాము. అక్కడ లిడో అనే క్లబ్ చాలా ప్రఖ్యాత మయినదట. కానీ మేము మౌలిన్ రూజ్ అనే క్లబ్‌కు వెళ్ళాము. పారిస్‌లో ఈఫిల్ టవర్.... ఆర్చ్ ట్రయంఫ్ మొదలైనవి చూశాను. పారిస్‌నుంచి లండన్ వచ్చాము. అక్కడ కెళ్ళాక మాకు ప్రాణం లేచి వచ్చింది. మన గోడు ఇంగ్లీషులో చెప్పడానికైనా అవకాశం వచ్చింది.....

లండన్‌లో థేమ్స్ నది ఒడ్డున నాయికా నాయకుల ప్రథమ సమావేశ దృశ్యాన్ని చిత్రీకరించారు.

దీంతో షూటింగ్ పెద్యాలు పూర్తయింది. లండన్‌నుంచి ఢిల్లీ, ఢిల్లీ నుంచి మద్రాసుకు వచ్చేశాం.

"ఇదీ మా విదేశ యాత్ర.' చెప్పాలంటే రోజులు చాలవు" అన్నారామె.

- భూపతి ●

తెరపై "ముద్దు" కావాలా? వద్దా?

శ్రుతిమించి రాగాన పడుతున్న శృంగారం...

గీతాంజలి:



ఇప్పటికే శృంగారం శ్రుతి మించి రాగాన పడుతూంది. 'ముద్దు'లు వచ్చాయంటే మన ప్రేక్షకులు రాళ్లు విసురుతారు.

సామాన్యుడికి అందుబాటు...

శ్రీ కె. పి. ఆత్రే:

'ముద్దు' వద్దు అనేందుకు మనకేం అధికారం వుంది చెప్పండి? దేవాలయాలపైవున్న నగ్న దృశ్యాలను ఆరాధిస్తున్నాము అజంతా శిల్పకళా వైభవాన్ని గొప్పగా చెప్పుకుంటున్నాము. నేడు దేశంలో జరుగుతున్న అక్రమాలను, అనాచారాలను అరికట్టలేని మనం 'ముద్దు'ను వద్దని ఎలా చెప్పగలం? ధనవంతుడు పెద్ద పెద్ద విలాస భవనాలకు వెళ్లి తను సంతృప్తిపొందుతున్నాడు. సామాన్యుడికి అందుబాటులో వుండేది సినిమా ఒక్కటే; అలాంటి వాళ్లకు అందాన్ని, ఆనందాన్ని అందించడంలో తప్పు లేదనుకుంటా!

అందరికీ మోజే...

శ్రీ వి. రామచంద్రరావు:

'ముద్దు' మనోహరమయినదే ముద్దు చలంగారి నవల లాంటిది ముద్దంటే అందరికీ మోజే అయినా ఎవరూ బయటపడి చెప్పరు.

హస్తిమశకాంతరం...

శ్రీ మల్లికార్జునరావు:



మనం భారతీయులం; మన వాతావరణం, సాంప్రదాయం వేరు; విదేశీ చిత్రాలలో సాంకేతికంగా చాలా ముందంజ వేస్తున్నారు మన తారలకు, హాలివుడ్ తారలకు హస్తిమశకాంతరం తేడావుంది. ఇప్పట్లో 'ముద్దు' మనకు 'వద్దు'.

సేకరణ : శ్రీనివాస్



'సిపాయి చిన్నయ్య' లో నాగేశ్వరరావు, కె. ఆర్. విజయ.

సినిమా

కె. ఆర్. విజయను, శోభన్‌బాబు మన సారా ప్రేమించాడు; ఆమెలేని జీవితం శూన్యం, నిరర్థకం అనుకున్నాడు; ఆమె తనకోసమే పుట్టిందనుకున్నాడు. నీరి అన్యోన్యానురాగాన్ని చూచి చాలా మంది వాపోయారు. అసూయపడ్డారు; చిలకా గోరింకలను వేరుపరచా లనుకున్నారు విజయకు, ప్రభాకరరెడ్డికి అక్రమ సంబంధాన్ని అంటకట్టారు. వీధి గోడలనిండా ప్రభాకరరెడ్డి విజయపేర్లను జతపరిచారు; ఈ వార్త శోభన్‌కు తెలిసింది. ఒళ్ళు భగ్గున మండింది; తన ప్రాణప్రదమయిన ప్రేయసిని శంకించాడు; అర్థం పర్థం లేని అపవాదుల్ని నమ్మాడు. ఎప్పటిలాగా విజయ శోభన్ యింటికొచ్చింది. ఆమెను మెడబెట్టి గెంటుతూ 'ఛీ నీవురాలా, యిలాంటి నీచప్రబతుకు బ్రతకడంకన్నా చావడం మేలు; కులటా వెళ్ళు యిక్కడ్నుంచి' అని తోసాడు; అన్యం పుణ్యం ఎరుగని విజయ కన్నీరుకారుస్తూ 'నిజం నిదురపోవచ్చు కానీ చచ్చిపోదు' అంటూ వెళ్ళిపోతుంది; ఆమె ఎక్కడికి వెళ్ళింది? ఏం చేసింది? శోభన్ నిజం తెలుసుకున్నాడా? అనేటి ప్రశ్నలను 'మా మంచి అక్కయ్య' సమాధానమిస్తుంది.

శ్రీ ఆనందమోహన్ నిర్మిస్తున్న ఈ చిత్రం సేతుమాధవన్ కథ ఆధారంగా తయారౌతూంది. వి రామచంద్రరావు దర్శకత్వాన్ని, వి. ఎస్. ఆర్ స్వామి ఛాయా గ్రహణాన్ని, కళను బి. ఎస్ కృష్ణ, సంగీతాన్ని కోదండపాణి నిర్వహిస్తున్న ఈ చిత్రంలో కృష్ణ, కాంతారావు, నాగభూషణం, పద్మనాభం, రాజబాబు, ప్రభాకరరెడ్డి, గీతాంజలి, హేమలత, సూర్యకాంతం, రమాప్రభ, బాలకృష్ణ ముఖ్య పాత్రధారులు. ఈ చిత్రం రాయల్ సినిమా ద్వారా విడుదలవుతుంది.

* * *

హాస్యబ్రహ్మ రేలంగి ముద్దుల రాజబాబు శ్రీమతి సావిత్రి కుమార్తె చంద్రకళను ప్రేమిస్తాడు, ఆమెను తన కుమారునకిచ్చి పెళ్ళిచెయ్యమని సావిత్రి గారింటికి సారె తీసికెడ్తారు శ్రీ రేలంగి; ఆమె ససేమిరా కాదనింది. రాజబాబు వాళ్ళ నాన్నతో పందెంకట్టి యిల్లు వదిలి పోతాడు ఒక హోటల్‌లో సప్లయర్‌గా చేస్తాడు; అక్కడికి సురేఖ అనే నర్తకి ఆమాత్రయి వచ్చింది; మొదటి చూపులోనే యిద్దరి మనస్సులు పలికాయి, కళ్ళు కలిసాయి. ఇద్దరూ అలా షికారుకెళ్ళారు. షికారులో హుషారయిన పాట పాడసాగారు.

రాజబాబు: నిన్ను చూసితే మనసు నిలువకున్నది, కన్నుమూసినా నిదురరాకయున్నది.

సురేఖ: అబ్బాయిలకు జోరు ఎలా గుంటది కొత్త పిల్లలను చూస్తే ఖుషీ పుడతది

చంద్రకళమీద మోహం పెంచుకున్న రాజబాబు, పున్నగళాన సురేఖను ఎలా ప్రేమించాడు? ఈమెనయినా అర్ధాంగిగా చేసుకున్నాడా? అనే సందేహానికి సమాధానం 'మాతృదేవత'

శ్రీ కొసరాజుచే వ్రాయబడ్డ పాటను పిఠాపురం, స్వర్ణలతలు పాడారు; శ్రీ మహదేవన్ ట్యూన్ చేశారు; 'మాతృదేవత' చిత్రానికి సత్యగాత్ర స్క్రీన్ ప్లేను, మూరి మాటలను, శేఖర్ సింగుకు ఛాయను, కృష్ణ కళను, మూర్తి



ధర్మపత్ని'లో దేవిక, జగ్గయ్య.

కూర్పును నిర్వహిస్తున్నారు. శ్రీ ఎన్. టి. రామారావు, శోభన్‌బాబు, నాగభూషణం, రేలంగి, రాజబాబు, ప్రభాకరరెడ్డి, సావిత్రి, చంద్రకళ, హేమలత, బేబిరాణి ముఖ్య భూమికలను ధరిస్తున్న 'మాతృ దేవత'ను శ్రీమతి సావిత్రి డైరెక్టు చేస్తున్నారు నవంబరు ఏడవతేదీన పూర్ణా పిక్చర్స్ విడుదలచేస్తారు.

* * *


జీవితాన్ని హ్యాపీగా, జల్సాగా గడపడమే లక్ష్యంగా పెట్టుకున్న శ్రీ ప్రభాకరరెడ్డి తన ఖజానాలోని డబ్బును గానా బజానా లకు వెచ్చిస్తుంటారు. 'మధువులోనే వుంది మజా' అని భావించేవాళ్లలో ఒకడు; అతన్ని వలపించి మైమరపించే వన్నెల విసనకర్రయే గీతాంజలి; కన్నుగీటులతో, వళుపుమేనులతో, ప్రియుడిమదిలో మరువలేని మరపురాని అనురాగాన్ని జొప్పిస్తుంది; తన ఆటలో, పాటలో అతన్ని వెర్రివాణ్ణి చేస్తుంది.

'నాపేరు మల్లెమొగ్గ
నాకున్నది రోజామొగ్గ
నారంగు పొంగుమాస్తే

చిరయ్యో యింత సిగ్గా—అంటూ గీతాంజలి ప్రభాకరరెడ్డిని మోహావేశంలో చుట్టుముట్టింది. ఆమె తాకిడితో రెడ్డిగారి ఒళ్లు పులకరించింది; ఆమెను తనలో ఐముద్దుక నెట్టు చేసింది; గీతాంజలి ఎవరు? వాళ్లిద్దరి సంబంధ మేమిటి? అనే ప్రశ్నలకు 'అఖండుడు,' సమాధాన మిస్తాడు.

ఈ పాటను ఎస్. జానకీ, శ్రీ చలపతి రావు మృదుమధురంగా పాడించారు; సి. నారాయణరెడ్డి వ్రాసిన పాటయొక్క ప్రతిమాటను జానకి స్పష్టంగా అలా పించడంవల్ల పాట చాలా బాగా వచ్చింది శ్రీ సి. ఎస్. రావు కథకు మహారధి మాట లను వ్రాశారు, వి. రామచంద్రరావు నిర్దేశ కత్వంలో నిర్మితమయ్యే యీ సాంఘిక చిత్రానికి స్వామి చాయను, కుమార్ కళను నిర్వహిస్తున్నారు. పూర్ణాపిక్చర్స్ విడుదల చేసే యీ చిత్రంలోని ముఖ్యపాత్రలను కృష్ణ, రాజబాబు, ముక్కామల, భారతి, రమాప్రభ పోషిస్తున్నారు. ఈ చిత్రానికి వి. ఎస్. ఆర్. ఆంజనేయులు కో— డైరెక్టరు.

*



'మళ్లీ పెళ్లి'లో కృష్ణ, విజయనిర్మల.

తెలుగువాడయిన శ్రీ ప్రత్యగాత్మకు వంతగా ప్రదర్శింప బడ్డాయి. ఇటీవల బొంబాయిలో మంచి డిమాండ్ వుంది; విడుదలయిన 'తమన్నా' కూడా బాగానే ఆయన నిర్దేశకత్వంలో విడుదలయిన పోతూంది; ఆయన్ను పదిమంది నిర్మాతలు 'ఛోటాభాయ్' 'రాజా ఔర్ రంక్' విజయ వంతమైన హిందీ చిత్రాలను డైరెక్టు చేసే



'కొండవీటి సింహం'లో ఎన్.టి.ఆర్.



'ధర్మపత్ని'లో దేవిక, పండరీబాయి, జగ్గయ్య

సినిమా

పెట్టమని కోరుతున్నారు. కానీ ఒకే సమయంలో ఎక్కువ చిత్రాలను అంగీకరిస్తే ఏ ఒక్కదానికి సంపూర్ణన్యాయం జరుగదేమోనని యెంచి కొన్ని చిత్రాలను మాత్రమే ఒప్పుకున్నారు. అవి ఏవిటో మీకు తెలియచేస్తాను.

సత్యజిత్ పాల్ 'మెహమాన్', 'పెళ్లిరోజు' హిందీ వెర్షన్; ఆత్మాయూనివర్సల్ నిర్మించే చిత్రం.

మొదటి రెండుచిత్రాల షూటింగు ప్రస్తుతం జరుగుతున్నాయి. ఆత్మాయూనివర్సల్‌యొక్క షూటింగు డిశెంబరులో ప్రారంభమవుతుంది; ఈచిత్రానికి శ్రీ ప్రత్యగాత్మ దర్శకుడేకాదు—నిర్మాత కూడా; వారి తమ్ముడు శ్రీ హేమాంబరధరరావు సహ నిర్మాత; చిత్రానికి ఆనంద్ బక్షీపాటలను, లక్ష్మీకాంత్ ప్యారేలాల్ సంగీతాన్ని నిర్వహిస్తారు. ముఖ్యపాత్రలను సంజీవకుమార్, సచ్చిన్, జూనియర్ మెహమూద్, సహీద్ పోషిస్తారు. ఈ చిత్రంలో నాయిక ప్రమేయంలేదు. షూటింగు బొంబాయి, మద్రాసు నగరాలలో జరుగుతుంది. పిల్లల మనస్తత్వం, వారి మనోభావం, దాని పరిణామం ఈ చిత్రంయొక్క కథాంశం అని తెలుస్తోంది.

* * *

సుభాషిణి ఆర్ట్సు పిక్చర్స్ నిర్మించిన మొదటి చిత్రం 'ఆడపడుచు'; ప్రతి ఆంధ్రునికి వచ్చిన కుటుంబగాథ గల చిత్రం; ఇప్పుడు యీ సంస్థ మరొక చక్కటి చిత్రాన్ని నిర్మించడానికి పూనుకుంది. తమిళ రచయిత బాలమురుగన్ కథలను తిరగేస్తూవుంది; ముఖ్యనటుడిగా శ్రీ ఎన్. టి. రామారావు నటించగలరని తెలుస్తోంది. ఈ చిత్రానికి నిర్మాత దర్శకుడు శ్రీ హేమాంబరధరరావు; షూటింగు జనవరిలో వుండొచ్చు.

* * *

శ్రీమతి దేవికకు భగవంతుడు అన్నీ యిచ్చాడు—అందంవుంది, చందం వుంది; సర్వలక్షణ సమన్వితుడయిన భర్త, ఆయన అనురాగం వుంది; సిరిసంపదలున్నాయి. ఇన్నివున్నా ఆమెకు మనశ్శాంతి లేకుండా పోయింది; ఆమెలో ఆవేదన, ఆరాటన బయల్దేరింది. కారణం ఆమెకు పెళ్లి అయి ఏడు సంవత్సరాలయినా మాతృమూర్తి గాకపోవడమే. సంతాన ప్రాప్తి కోసం ఆమె మ్రొక్కని దేవుడు లేడు; చెయ్యని పూజలేదు — కానీ ఆమె కోరికను భగవంతుడు మన్నించలేదు. ఆమె మనోవ్యథను భర్త శ్రీ జగ్గయ్య అర్థంచేసుకున్నాడు. ఆమెను ఓదార్చాడు. 'చూడు. పెద్ద డాక్టరుచేత పరీక్షచేయిద్దాం. అన్నిటికన్నా నువ్వు చెయ్యాల్సిం దొక్కటుంది. నువ్వు యెప్పుడూ నవ్వుతూ తుళ్లుతూ వుంటేనే ఆరోగ్యం బాగుంటుంది.' దేవిక ఆనందాతిశయంతో జగ్గయ్యగారి ఎదపై వాలిపోయింది. శ్రీ జగ్గయ్య తన భార్యను పెద్ద డాక్టరుదగ్గరకు తీసికెళ్లారా? డాక్టరు ఏం చెప్పాడు? ఆమెకు సంతాన ప్రాప్తి లభించిందా? అన్న ప్రశ్నలకి 'ధర్మపత్ని' సమాధానం యిస్తుంది.

ఈ చిత్రానికి నిర్మాత శ్రీ జయరామ రెడ్డి; దర్శకుడు శ్రీ బి. ఎ. సుబ్బారావు; మూలకథ శ్రీ ధర్మరాజు; మాటలు శ్రీ పినిశెట్టివి, సంగీతాన్ని శ్రీ రాజేశ్వరరావు వినిపించారు. కెమెరాను లక్ష్మణగోరే కదిలించగా, కళను సూరన్న, కూర్పును వెంకటేశ్వరరావు నిర్వహించారు. ఇతర ముఖ్యపాత్రలను హరనాథ్, మంజుల, నాగభూషణం, సూర్యకాంతం, రాజబాబు, రమాప్రభ, అల్లు రామలింగయ్య పోషించి

సినిమా డైరీ

● '[illegible]దేవత' షూటింగు అక్టోబరు 2 నుండి 5 వరకు కర్నూలులో జరిగింది. శ్రీమతి సావిత్రి దర్శకత్వంలో శ్రీ ఎన్. టి. రామారావు, సావిత్రి పాల్గొన్నారు. ఈ చిత్రం నవంబర్ 7న విడుదలవుతుంది.

● 'మా మంచి అక్కయ్య'కు సంబంధించిన మూడు పాటలను 20—30 తేదీల్లో శ్రీ కోదండపాణి వాహినిలో రికార్డు చేయించారు. ఈ చిత్రానికి శ్రీ వి. రామచంద్రరావు దర్శకుడు.

● పద్మశ్రీ ఫిలింస్ యొక్క షూటింగు సెప్టెంబరు 26 నుండి 29 వరకు శారదా స్టూడియోలో జరిగింది. విజయలలిత డాన్సును శ్రీ మల్లికార్జునరావు చిత్రీకరించారు.

● గోల్డెన్‌లో బి. ఎన్. మూర్తి "[illegible]" సెట్టింగులో (కామెడీ సన్నివేశం) [illegible] రాజబాబు, గీతాంజలి పాల్గొన్నారు. ఈ చిత్రానికి లక్ష్మీదీపక్ డైరెక్టరు.

● టైగర్ ప్రొడక్షన్స్ 'అఖండుడు' షూటింగు 29—30 తేదీల్లో సారథీ స్టూడియోలో జరిగింది. వి. రామచంద్రరావు దర్శకత్వంలో ప్రభాకరరెడ్డి, గీతాంజలి పాల్గొన్నారు.

బోయి; నల్ల రామమూర్తి, సి. హెచ్. రాజేంద్రప్రసాద్, వెంకటేశ్వరరావు పోషిస్తున్నారు 'ధర్మపత్ని'ని ప్రేక్షకులకి అక్టోబరు 17 నుండి పూర్ణా పిక్చర్స్ చూపించగలరని తెలుస్తోంది.

* * *

ఉత్తమచిత్ర నిర్మించనున్న సాంఘిక చిత్రంయొక్క షూటింగు జనవరి 16 నుండి సారథిలో శ్రీ ప్రత్యగాత్మ దర్శకత్వంలో ప్రారంభమవుతుంది. దర్శకులే స్క్రీన్‌ప్లేను వ్రాశారు; మాటలు ఆచార్య ఆత్రేయ వ్రాస్తున్నారు నాయకీ నాయకులుగా శ్రీమతి జమున, శ్రీ నాగేశ్వరరావు నటిస్తారు.

శ్రీ నాగేశ్వరరావు శ్రీమతి జమున కాంబినేషన్‌లో డైరెక్టు చెయ్యడం ఇప్పుడేనని ప్రత్యగాత్మగారు చెప్పారు 'పి.పి.పి.' 'భార్య భర్తలు'లో శ్రీమతి జమునను నాయికగా నటింపచెయ్యాలనుకున్నాము కానీ అప్పట్లో కుదరలేదు' అని వెల్లడించారు

* * *

'మాయింటి మహాలక్ష్మి' 'మూగ మనసులు', 'మూగ నోము', 'పెళ్ళిరోజు' చిత్రాల నాయిక, అయిన శ్రీమతి జమున మాతృమూర్తి అయింది హైదరాబాదులోని సీథోగర్ ఆస్పత్రిలో సెప్టెంబరు 20 న శ్రీమతి జమున మగశిశువును ప్రసవించింది; తల్లి బిడ్డ సౌఖ్యంగా వున్నారు. డిసెంబరునుంచి శ్రీమతి జమున షూటింగు కార్యక్రమాల్లో పాల్గొనగలరని తెలుస్తోంది.

* * *

శ్రీ నాగేశ్వరరావు, భారతి వరసకు బావా మరదళ్ళు; ఇద్దరూ 'ఇల్లాలు' 'గా' వుంటారు ఒకరినొకరు ప్రాణప్రదంగా ప్రేమించుకున్నారు, వాళ్ళిద్దరికీ పెండ్లి చెయ్యాలనుకుంది పండరీబాయి; ఇంతలో భారతి కాలేజి పిల్లలతో విహారయాత్రకు వెళ్ళింది; కొన్నాళ్ళ తర్వాత తిరిగివచ్చింది యధాప్రకారం తన బావతో ముచ్చట్లు ఆడడానికి ప్రయత్నించింది; కానీ శ్రీ అక్కినేనిలో యేదో మార్పును పసికట్టింది; గతంలోలాగా తనతో చనువుగా తిరగడంలేదు; మనసువిప్పి మాట్లాడడంలేదు! ఈ మార్పుకు కారణం తెలుసుకోవాలంటే 'సిపాయి చిన్నయ్య' చిత్రం చూడాల్సిందే



'మాతృదేవత'లో చంద్రకళ, దేవిక

'సిపాయి చిన్నయ్య' కథను తురయూర్ మూర్తి వ్రాయగా, భమిడిపాటి సంభాషణలను సమకూర్చారు. శ్రీ రామానాయుడు నిర్మిస్తున్న ఈ చిత్రం నవయుగా ద్వారా త్వరలో విడుదలవుతుంది. శ్రీ అక్కినేని ద్విపాత్రాభినయం ప్రత్యేక ఆకర్షణగా గల ఈ చిత్రంలోని ఇతర ప్రధాన పాత్రలను జగ్గయ్య, నాగభూషణం, సత్యనారాయణ, రాజబాబు, ప్రభాకరరెడ్డి, మిక్కిలినేని, కె. ఆర్. విజయ, పండరీబాయి ధరిస్తున్నారు. ఈ చిత్రానికి విశ్వనాధన్ సంగీతాన్ని కుమార్ ఆర్ట్సు, లాల్ భాస్కర్లు కెమరాశాఖలను నిర్వహించారు


* * *

రాజ్‌కమల్ పిక్చర్స్ నిర్మించనున్న సాంఘిక చిత్రాన్ని శ్రీ పేకేటి శివరాం డైరెక్టు చేస్తారు. స్క్రీన్‌ప్లేను శ్రీ సి. వెంగయ్య, మాటలను శ్రీ పాలగుమ్మి



'శ్రీదేవి'లో కె. ఆర్. విజయ, హరనాథ్

సినివహా



'భలేరాజా'లో రాజశ్రీ.

పద్మరాజు వ్రాస్తున్నారు. శ్రీ రామరాజు గారు నిర్మించే యీ చిత్రంలో శ్రీ ఎన్. టి. రామారావు నాయకుడిగా నటించడానికి అంగీకరించారు త్వరలో సెట్సుకు వెళ్ళనున్న చిత్రాలలో యిదొకటి.

* * *

భర్తచే కట్టబడే మాంగల్యానికి అనితర సాధ్యమయిన మహత్యంవుందని నిరూపించే అక్కయ్య, న్యాయానికి ఆశాపాశాలు అడ్డురావు అని వాదించే చెల్లెమ్మల జీవిత కథాంశమే జగపతి ఫిలింస్‌వారి 'అక్కా చెల్లెళ్లు' చిత్రం. ఈ చిత్రానికి శ్రీ వి. కృష్ణప్రసాద్ నిర్మాత; శ్రీ ఎ. సంజీవి దర్శకుడు; శ్రీ మహదేవన్ సంగీత సారథి; శ్రీ వెంకటరత్నం ఛాయాగ్రాహకుడు; శ్రీ జి. వి. సుబ్బారావు కళాదర్శకుడు. ఈ చిత్రంలోని ప్రధాన పాత్రలను నాగేశ్వరరావు, కృష్ణ, గుమ్మడి, పద్మనాభం, షావుకారు జానకి, విజయనిర్మల, విజయలలిత, రమాప్రభ, సూర్యకాంతం, శాంతకుమారి ధరిస్తున్నారు. ఈ చిత్రం అక్టోబర్లో ఫిలింస్‌ద్వారా విడుదలవుతుంది.

ప్రేక్షకుల మనోభావాన్ని గుర్తించి వారికి కావలసిన క్వాలిటీని వెరైటీతో చూపించడమే జగపతి సంస్థ ప్రత్యేకత; అందుకే వారి చిత్రాలన్నీ ప్రజాదరణ పొందాయి; అక్కా చెల్లెళ్ళ అనురాగ అనుబంధాలను చక్కగా చిత్రించిన యీ చిత్రం అందరికీ నచ్చే చిత్రంగా వుండగలదని ఆశించవచ్చు.

* * *

'మామకు తగ్గ కోడలు', 'అన్నదమ్ములు'. 'బుద్ధిమంతుడు' చిత్రాలలో వైవిధ్యమైన నటనా ప్రతిభతో ఆ పాత్రలకు వన్నెతెచ్చిన నటి శ్రీమతి విజయ నిర్మల నేటి తెలుగు చిత్రాల బిజీ నటి. చక్కటి పర్సనాలిటీ, పాత్రకు కావలసిన నటనాసంపద, పాత్రానుగుణ్యమయిన వాచిక ప్రతిభ యీ నటిని మేటి కథానాయికగా చేసింది; ప్రస్తుతం ఈమె ఇరవై చిత్రాల్లో కథానాయిక.

—శ్రీనివాస్

మీకు తెలుసా?

ప్రముఖ హాలీవుడ్ నట ఎలిజబెత్ టెయిలర్ నవంబరులో ఇండియా వస్తున్నారు.

ప్రముఖ దర్శకుడు శ్రీ ఆదుర్తి 'మన్‌కామీత్' చిత్రంలో అందర్ని కొత్త తారలను ప్రవేశపెట్టి హిందీ రంగంలో నూతన అధ్యాయాన్ని సృష్టించారు.

శ్రీమతి పుష్పవల్లి కుమార్తె కుమారి భానురేఖ ప్రస్తుతం ఆరు హిందీ చిత్రాల నాయిక.

నటి శ్రీమతి శారద 'తిరుపల' నాటకంలో అద్భుతంగా నటించడాన్ని గుర్తించిన శ్రీ శివాజీగణేశన్ ఆమెను 'కుంకుమం' తమిళ చిత్రంలో నాయికగా అవకాశం యిచ్చారు.

ఆ పి - యు పి...



శ్రీ రజ్మీ అహ్మద్

శ్రీ రజ్మీ అహ్మద్ ఎవరెస్ట్ అడ్వర్టయిజింగ్ ఉపాధికారి (వైస్ ఛైర్మన్)గా పదవి స్వీకారం చేశారు. శ్రీ రజ్మీ ఇంతవరకు లింటాస్ మేనేజరుగా వుండేవారు. వీరు 1957 నుంచి 'అడ్వర్టయిజింగ్ ఏజెన్సీస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా' కార్యనిర్వాహక వర్గంలో వుంటూ 1965, 66 సం లో ప్రెసిడెంటుగా వున్నారు. భారత ప్రభుత్వానికి సంబంధించిన అనేక సలహా సంఘాల్లో సభ్యులుగా వుంటూ శ్రీ రజ్మీ ప్రభుత్వానికి అనేక విధాలుగా సహాయ పడుతున్నారు.

కలకత్తా ఆంధ్రసమితి

కలకత్తా ఆంధ్ర సమితి వారు వినాయక చవితి సందర్భంగా కిడ్డర్ పూర్‌లో నాలుగు రోజుల పాటు సాంస్కృతిక కార్యక్రమాలని నిర్వహించారు.

జీవితభీమా సంస్థ

జీవిత భీమాసంస్థ ఫిర్యాదులను పరిష్కరించడానికి కొత్త పద్ధతిని అవలంబించింది. తక్షణ చర్యలు తీసుకుంటూ ఫిర్యాదికి పూర్తి సంతృప్తి నిచ్చేవరకూ ఉత్తర ప్రత్యుత్తరాలు జరపబడతాయని ఒక ప్రకటన తెలియజేస్తోంది.

కలకత్తా ఆంధ్ర సంఘం

కలకత్తా ఆంధ్ర సంఘం వారు తమ సంస్థ 16వ వార్షికోత్సవ సందర్భంగా వెలువరించిన వార్షిక సంచిక మా కార్యాలయం చేరింది. తెలుగు బెంగాలీ, హిందీ, ఇంగ్లీషు భాషలలో చక్కని రచనలు ఎన్నో వున్నాయి సంచికలో.

అన్నపూర్ణా ఆర్ట్ అసోసియేషన్

విజయవాడలోని అన్నపూర్ణా ఆర్ట్ అసోసి

టేషన్ వారు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఒక 'రజతోత్సవ సంచిక'ను ఆవిష్కరించారు.

సాహిత్య పరిషత్తు

భీమవరంలోని శ్రీ రామరాజభూషణ సాహిత్య పరిషత్తు చతుర్థ వార్షికోత్సవం విజయవంతంగా జరిగింది. శ్రీ గోకరాజు రంగరాజుగారి అధ్యక్షతన జరిగిన ఈ ఉత్సవంలో శ్రీయుతులు దిగుమర్తి సీతారామ స్వామిగారు, శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులుగారు మొదలైనవారు పాల్గొన్నారు.

డా. మహీధర నళినీమోహన్

డా. మహీధర నళినీ మోహన్‌గారు త్వరలో శాస్త్ర పరిశోధన నిమిత్తమయి స్వీడన్ వెడుతున్నారు. అక్కడ కొన్ని మాసాల పాటు ఉండవచ్చు.

వివాహం

ప్రముఖ పత్రికా రచయిత, ఫోటోగ్రాఫర్ శ్రీ ఎన్. రామకృష్ణ గారి కుమార్తె చి సౌ. రాజ్యలక్ష్మికి శ్రీ టి. ఎస్. లక్ష్మణస్వామిగారి కుమారుడు చి. జయరామన్‌కి సెప్టెంబరు 14వ తేదీ ఉదయం మయూరంలో వైభవంగా వివాహం జరిగింది.



యువరాణి మార్గరెట్, ఆమె భర్త లార్డ్ స్నోడన్ టోక్యోలో జరిగిన 'బ్రిటిష్ వీక్'ను ప్రారంభోత్సవం చేశారు. యువరాణి మార్గరెట్ చిత్రాన్ని ఆమె భర్త తీశారు. ఈ చిత్రం ఫోటోగ్రాఫర్‌లకి ఉపయోగదాయకంగా ఉంటుంది. (బి.ఐ.ఎస్.)

పుస్తకాలు

'మదరాసు తెలుగు'

తెలుగువారని ఆంధ్రదేశంలోనే ఒకో ప్రాంతంలో ఒకోరీతిగా మాట్లాడుతూ వుంటారు అయినప్పటికీ మద్రాసులో తెలుగు 'మద్రాసు తెలుగు'గా రూపు చేసుకోవడం అంటే ఆశ్చర్యం లేదు. మద్రాసు తెలుగు ఒక ప్రత్యేకమైన భాషగా కనిపిస్తుంది ఆంధ్రులకే! ఈ భాష వినడానికి ఎంత వినోదంగా వుంటుందో శ్రీ చల్లా రాధాకృష్ణశర్మ గారు రాసిన 'మదరాసు తెలుగు' పుస్తకం కూడా చదవడానికి అంత సరదాగానూ వుంటుంది. మద్రాసులో తెలుగుపైన తమిళభాషా ప్రభావం— ఆ భాష పుట్టుపూర్వోత్తరాలని ఇస్తూ ఉదాహరణంగా రూపించారు గ్రంధకర్త. అంతేకాదు క్షేత్రయ్య దగ్గరనుంచి స్వాతంత్ర్యానంతర బార ఓయ సాహిత్యం వరకు తరచి ఈ గ్రంథంలో పుటం కించారు. ప్రతిపుటలోను రచయిత పరిశీలనాదృష్టి ప్రతిఫలించినట్టూ వున్న ఈ పుస్తకం సాహితీ ప్రియులందరూ చదువదగినది. 'మదరాసు తెలుగు'అనే విషయంమీద ఒక గ్రంధాన్ని చక్కగా రూపొందించి నందుకు రచయిత ప్రశంసాపాత్రులు. 124 పేజీల పుస్తకం వెల రెండు రూపాయలు. లక్ష్మీనారాయణ గ్రంథమాల, 5 నాగార్జుననగర్, మదరాస్—24.

వాన కురిసింది

'వానకురిసింది' శ్రీ చల్లా రాధాకృష్ణశర్మగారి గేయసంపుటి. పిల్లల కోసం వ్రాసిన చిన్నచిన్న గేయాలు ఇందులో వున్నాయి. పిల్లలు తీరిగ్గా చదువుకొని పాడుకోడానికి బాగా వుపయోగించే ఈ గేయాలు పిల్లల ఉత్సాహశక్తిని రేకెత్తిస్తాయని వేరె చెప్పక్కర్లేదు. 32 పేజీల పుస్తకం వెల 75 పైసలు, ప్రకాశకులు లక్ష్మీనారాయణ గ్రంథమాల 5, నాగార్జుననగర్, మద్రాసు—24

—సికరాజు

రాగ సవంతి

రచన: పి. యస్. నారాయణ. నవజ్యోతి పబ్లికేషన్సు, 144 పేజీలు, వెల రూ. 3—00.

ఆరుకథలున్న యీ 'రాగస్రవంతి'లో— రాగ స్రవంతి కథలో సుశీల తనకు వచ్చిన వుద్యోగాన్ని వేరొక వ్యక్తికి ధారపోసి, అతని విషయాల్లో కుతూహలం చూపి, చరిత్రలోను ప్రేమకు చోటు వుంది. సత్యమూర్తి (అతను) ఆమె వుదార బుద్ధిని పదేపదే పొగడుతాడు. దాని అపిధంగా పొగడడం సుశీలకు సంతృప్తి యివ్వదు. ఒక ఆడపిల్ల ఇచ్చిన వుద్యోగం (దానం చేసిన) తలొంపులంగా చేసి, వ్యక్తిత్వాన్ని నిలుపుకోడంకోసం అతనా వుద్యోగం రాజీనామాచేసి, సొంతంగ మరో వుద్యోగం సంపాదిస్తాడు. చివరికి 'మిమ్మల్ని పెళ్ళి చేసుకుంటాను' అంటాడతను. ఆమె ఏలనిమీద వాలిపోతుంది ఆనక, 'మంచుకాలింది'లో తన తలిదండ్రులకోసం జీవిత సుఖాన్ని త్యాగంచేసి, వారిని పోషించడం కోసం వివాహాన్ని కూడా వదులుకుంటుంది శారద. వచ్చిన ఏ పెళ్ళి సంబంధం 'నా తలిదండ్రులకు నేను వుద్యోగం చేసి డబ్బిస్తానే వుంటా'నంటే ఒప్పుకోదు. తను పనిచేస్తున్న ఆఫీసు మేనేజరు తాను పెళ్ళాడుతానని అత్తమామలను కన్నతలిదండ్రులుగా చూసుకుంటాననీ హామీ యిస్తాడు. తలిదండ్రుల నడిగడానికి యిద్దరూ ఇంటికివచ్చేసరికి జరిగరాని ఘోరం జరుగుతుంది. ఆమె త్యాగానికి తట్టుకోలేక తలిదండ్రులు ఆత్మహత్య చేసుకుంటారు. ముశ్గరింటి కథ యీరెండుసార్లు చదివినా అర్ధంకాదు. పెళ్ళయిన మరదలు పక్కన బస్సులో ప్రయాణం చేయడం, ఒకే సీటులో కూర్చోడం ఇద్దరూ గతం గురించి గుర్తు చేసుకోడం వంటివున్నాయి. స్త్రీ పాత్ర కొంచెం అసహజంగా వుంది. అతని పక్కనే 'కూర్చుని ప్రయాణం చేసి, దిగే టప్పుడు 'బస్సు దిగాక అస్సలు వాతో పరిచయం వున్నట్టే ప్రవర్తించవద్దు. ఆయన అదోరకం అనుమానపు మనిషి' అంటుంది. ఇందిర బంగారు గొలుసు కథ ఒక దొంగలోని దొరతనం. సంహారవిప్లవం కలిసిన చిన్న కామెడీ. మనసు కలిసి చిన్న వాడు తను చూసిన శారద తన పెళ్ళిచూపులకు వచ్చిన పీతాంబరి విధిగా చూస్తాడు. తనకామెనిచ్చి స్నేహితుడు, అతని తలిదండ్రులు కట్నకోసం రావాలని భయపడ్డాడు. కాని శారద అతన్ని కలుసుకుని 'నామీద మీరెమైనా ఆశలున్నాయా కట్నమిందే ఆదిలోనే తుడిచివేసుకోండి' అంటుంది ఓరాపంతో పాటు మనం ఆశ్చర్యపోతాం.

ఎన్నుకున్న కథావస్తువులు కొన్ని చిన్న వ్యాసాలు వంటివి, కొన్ని కథల వంటివి అయినా అవి కథలుగా వెలువడ్డాయి.

— ఫాలాక్షుడు

జీవిత దృశ్యాలు

(శ్రీ మంజుశ్రీ కథల సంపుటి. ఎన్నాలుగు కథలు. నూట ఏభై తొమ్మిది పేజీలు. రెండు రూపాయలు. ఎమెస్కో ప్రచురణ. ప్రతులకు: ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్.)

శ్రీ మంజుశ్రీ మంచి కథా రచయిత!

కథ అన్నింటితో పల్లె జీవితం, పట్నం జీవితం, మధ్యతరగతి ప్రజల మనస్తత్వం చిత్రింపబడ్డాయి.

అమాయకుడు లేదా పిరికివాడు కదా మధ్యతరగతి హృదయుడు ప్రధాన పాత్రగా కథలన్నింటిలో కనిపిస్తాడు.

ఎన్నో మహోన్నతాలు నామాంతరాలు కథలలో ప్రధాన పాత్రలకు ఉన్నాయి.

కథావస్తువు రచనా విధానం మనస్సుకు హత్తుకుపోయేటట్లున్నాయి.

కథలలో స్త్రీపాత్రలు పురుషపాత్రలకు చైతన్య సంపాదకాలుగా ఉన్నాయి.

వాని అంటే రచయితకు ఎనలేని కుతూహల ఆసక్తి, ఘటుల ప్రేమ.


ప్రధాన పురుష పాత్రలు ప్రేమించిన స్త్రీతో భార్యతో ప్రేమ చెప్పుకోలేరు దాచుకోలేరు. వ్యధ చెందుతారు.

నాలుగైదు ఉత్తమ కథలు రెండుమూడు సంపుటాలలో ఉండదగినంతటి కథలు ఈ 'జీవిత దృశ్యాలు'లో ఉన్నాయి.

రచయిత యొక్క ప్రకృతి పరిశీలనా పాండిత్యం పాఠకులకు ఆనందం కలిగిస్తుంది.

శ్రద్ధ చూపి వ్రాస్తే మరింత ఉత్తమ కథలు ఆంధ్రసాహిత్యంలో చిరకాలం నిలిచే కథలు ఈ రచయితకు వ్రాయగల సామర్ధ్యం ఉందని పాఠకులు గ్రహిస్తారు.

—మనోరాణి.



సినిమా ఎం. బాయుడరిస్ ఉత్పత్తిదారులు ఎస్. ఎస్. ఎం. బ్రదర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌వారి ప్రింటింగ్, ప్రైవేటింగ్ విభాగానికి ప్రారంభోత్సవం చేస్తూ తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి కొత్త పరిశ్రమలు ప్రారంభిస్తూ 'ఎస్.ఎస్.ఎం' కుటుంబం చేస్తున్న సేవని కొనియాడారు. ఫోటోలో ఉన్నవారు ఎస్. ఎస్. ఎం. సోదరులు, శ్రీ కరుణానిధి మొదలగువారు.

రాజశేఖర చరిత్రము

కందుకూరి వీరేశలింగం పంతులుగారి నవల. ఎమెస్కో ప్రచురణ. 219 పేజీలు. వెల 2 రూ.

సాంఘిక దురాచార మహారణ్యాన్ని దహించి వేయడానికి దావానలం లాంటి సాహిత్యాన్ని చేపట్టిన వాళ్లల్లో వీరేశలింగం గారికి సాటి వచ్చే వాళ్లు ఒక్క తెలుగులోనే కాదు; మరియెక్కడా ఇంతవరకూ లేరంటే అతిశయోక్తి కాదు. వారి విమర్శకీ, వేళాకోళానికీ గురికాని మూఢాచారం లేదు. ఈ నవలా రచనలో ముఖ్యోద్దేశం కూడా దురాచార ఖండనమే.

ఈ రాజశేఖర చరిత్రం తెలుగు భాషలో మొట్టమొదటి నవల (నవలను ఆ కాలంలో వచన ప్రబంధం అనేవారు.) ఒక్క నవలే కాదు ప్రహసనం, చరిత్ర గ్రంథం, స్వీయచరిత్రం, నాటకానువాదం, ప్రకృతి శాస్త్రం మొదలైన ఎన్నిటికో తెలుగులో పంతులుగారే శ్రీకారం చుట్టేరు. నవల అనే సాహిత్య ప్రక్రియ మన భాషలో ఆంగ్ల ప్రభావం వల్ల బయలుదేరింది. వికార్ ఆఫ్ వేక్ ఫీల్డుకి ఇది స్వేచ్ఛానుసరణమని పంతులుగారే చెప్పుచున్నారు. నిజానికిది స్వతంత్ర రచనలాగే కనిపిస్తుంది. పీఠాధిపతులనీ, భూతవైద్యుల్నీ, బైరాగుల్నీ సువర్ణయోగులనీ, జ్యోతిషుల్నీ, అనేకమైన మూఢ విశ్వాసాలనీ తూర్పారపట్టడంలో హాస్యమూ, చమత్కారమూ ఈ నవలలో అడగడుగునా కనిపిస్తాయి.

అమాయకుడూ, సద్వర్తనుడూ అయిన రాజశేఖరుడు అనే సంపన్న గృహస్థు ముఖస్తుతులకు పొంగి తలకు మించిన దానాలు చేయడమూ, బంగారం చేస్తానని వచ్చిన బైరాగివల్ల సర్వమూ దోచుకోబడడమూ, ధవళేశ్వరం వదిలి కాశీ, యాత్రకై సకుటుంబంగా వెళ్లడమూ, దారిలో దొంగతనాలు, చావులు, ఖైదులు వంటి నానా కష్టాల్లో పడడమూ, చిట్టచివరకు దుష్టశిక్షణమూ శిష్టరక్షణమూ జరగడమూ, పోయిన డబ్బు అంతా పూచిక పుల్లతో సహా తిరిగి దొరకడమూ, చచ్చిపోయారనుకున్న వాళ్లతో సహా మంచివాళ్లు అంతా బ్రతికి వచ్చి ఒకచోట కలుసుకోవడమూ ఇతివృత్తం. (కొంతవరకూ నేటి సగటు సినిమా కథలా కనిపిస్తుంది.)

సున్నితమైన హాస్యం పంతులుగారి సొత్తు. దీనికి ఒకటీ రెండు ఉదాహరణలు. 6వ ప్రకరణంలో : రుక్మిణికి జబ్బు చేయగా ఒక ఆయుర్వేద వైద్యమ్మన్యుడు వచ్చి, మూడు పూటలలో వజ్ర శరీరం చేసేస్తానని చెప్పి, ఒతడి దగ్గర మాటలే కాని మందులు విస్తారంగా లేనందున 'లంఘనం పరమౌషధం' అనే సూత్రాన్నే గట్టిగా నమ్ముకుని, లంకణాలు కట్టసాగేడు. ఈనాటికీ ఆయుర్వేద వైద్యుల ప్రగల్భాలు ఇల్లాగే ఉంటున్నాయి.

9 వ ప్రకరణంలో : సముతుదారుగారి తల్లికి పురాణమంటే ఎంతో ఆపేక్ష. ఆమెకు నిద్ర రానప్పుడెల్లా పురాణం చదవమంటుంది. పురాణం ఆరంభించిన తరువాత మంచి కథ పట్టు రాగానే గోడనుజేరగిలబడి హాయిగా నిద్రపోతుంది.

మనస్సుకి గిలిగింతలు పెట్టే ఇటువంటి వ్యంగ్యమూ, హాస్యమూ నవల అంతటా కనిపిస్తాయి.

ఆనాటి ఆచారాన్ని బట్టి అరసున్నలతో సహా గ్రాంధికంలో రచన సాగుతుంది. ప్రబంధాల ఫక్కీలో కనిపించిన ప్రతివస్తువునీ నఖశిఖ పర్యంతమూ వర్ణించడం కనబడుతుంది. నేటి వార పత్రికల సాహిత్య స్థాయికి మాత్రమే అలవాటు పడ్డ పాఠకులకి దీనిని చదవడానికి ఆరంభంలో కాస్త శ్రమ అనిపిస్తుంది. ఆ కాలంలో ఈ నవల విశేష ప్రజాదరణాన్ని పొందింది. సంఘాన్ని ఝంఝూ మారుతంలా ఊపేసింది. పదిసార్లు పునఃపునర్ముద్రణమైంది. అనేక ఇతర భాషలలోకి అనువదింపబడింది. ఈ నాటి నవలా శిల్పం దృష్ట్యా చూస్తే మాత్రం ఈ రచనలో లోపాలు చాలానే కనిపిస్తాయి. కాని తెలుగులో ఇదే మొదటి నవల అనీ,, దీనిని వ్రాసి 90 ఏళ్లు దాటిందనీ, ఈ రచనలో పంతులుగారి ధ్యేయం సంఘ సంస్కరణమనీ గుర్తుంచుకుంటే ఇవి పెద్దలోపాలు కావు. ఆనాటి పరిస్థితులను కళ్లకు కట్టినట్లు చూపే ఈ నవల అందరూ మరోసారి చదువదగ్గది.

—కుమార ధూర్జటి.

శాంతిసిరి

నాగార్జున సాగర్ లేడీస్ క్లబ్, విజయపురి వారు ప్రచురించిన 'శాంతిశ్రీ' వార్షిక సంచిక మా కార్యాలయం చేరింది. దీనికి శ్రీమతి ఎ. లీలా రంగనాధస్వామి గౌరవ సంపాదకులు. సంస్థ కార్యకలాపాలకి సంబంధించిన వివరాలేకాక కథలు, గేయాలు వ్యాసాలు మొదలగునవి ఎన్నో ఉన్న ఈ వార్షిక సంచికని చక్కని ముఖచిత్రంతో ఆకర్షణీయంగా వెలువరించారు.

రంగులరాట్నం

(31వ పేజీ తరువాయి)

అని గ్రహించ గల్గుతాము. (వేరువేరు జాతులమధ్య సంపర్కము అసాధ్యము అని చెప్పవచ్చును). ఈ విధంగా ఏర్పడ్డ వేర్వేరు బీడులు మానవుడి అవసరానికి, ఉల్లాసానికి, కాలక్షేపానికి, రక్షణకు తోడ్పాటుకు అతని ప్రయత్నంవలన ఏర్పడినవే. మానవుడి కుతూహలం, రక్షణే లేని సందర్భంలో అవన్నీ తిరిగి మొదట ఉన్న ఒకేరకంగా మారిపోతాయి అని గ్రహించాలి.

—జమ్మి కోనేటిరావు.

ముగ్గురు మూర్ఖులు

(9-వ పేజీ తరువాయి)

మానం ఉన్నట్లయితే కౌల్ హానోయ్ వెళ్ల వలసిన అవసరం యేమిటో పరిశీలించాలి. మనదేశపు పనిమీద కౌల్ హానోయ్ వెళ్లవలసివస్తే, ముందుగానే హానోయ్ సమ్మతిని పొందాలి. తరువాత కౌల్ ప్రయాణాన్ని ప్రకటించాలి. అటువంటి కట్టుదిట్టమైన యేర్పాట్లు చేయకుండానే కౌల్ హానోయ్ ప్రయాణాన్ని ప్రకటించిన అధికారులపై తగిన చర్య తీసికోవాలి.'

'లేదా కౌల్ రాకకు ముందుగా హానోయ్ సమ్మతించి; తరువాత యేకారణం చెప్పకుండానే ప్రయాణాన్ని వాయిదా వేసికొనమని ఉత్తర వియత్నాం ప్రభుత్వం కోరినట్లయితే, భారత ప్రభుత్వం ఉత్తర వియత్నాం ప్రభుత్వంతో సంబంధాలను రద్దు చేసుకోవాలి లేకపోతే కనీసం ఉత్తర వియత్నాం ప్రభుత్వంనుంచి క్షమాపణైనా పొందాలి.

'లేదా ఉత్తర వియత్నాం ప్రభుత్వమే ముందుగా కౌల్‌ను ఆహ్వానించి, తరువాత యేకారణం చెప్పకుండానే ప్రయాణాన్ని వాయిదా వేసికోవచ్చని ఉత్తర వియత్నాం ప్రభుత్వమే కోరినట్లయితే భారత ప్రభుత్వం, హానోయ్‌తో సంబంధాలను రద్దుచేసికోవాలి. లేదా క్షమాపణనైనా హానోయ్‌వద్దనుంచి పొందాలి.

'భారత ప్రభుత్వం వీటిలో దేనినీ చేయకుండా, ఉత్తర వియత్నాం చర్య మనకు అవమానం కాదు' అని అంటున్నది. ఈ పరిస్థితిలో మన ప్రభుత్వపు విధానాలకు నువ్వు యిదివరకు చెప్పిన కథలోని గాడిదకు తేడా యేమిటి ఉంది?' అని చూడామణి ప్రశ్నించాడు.

'సరే. నేను యింకో గాడిద కథను చెబుతాను' అంటూ చిదంబరం చెప్పడం ప్రారంభించాడు.

(ఇంకా ఉంది)



Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press; 6 & 7, Thambu Chetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.

Regd. No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA

